జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 08, ఏప్రిల్ 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


## ఊపందుకోనున్న 'అమరావతి' పనులు

- కేంద్రం నుంచి రూ. రూ.4,200 కోట్లు విడుదల



**అమరావతి, మహానాడు:** రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం రూ. 4,200 కోట్లు విడుదల చేసింది. ఇటీవల ప్రపంచ బ్యాంకు నుంచి తొలి విడత రుణం కింద రూ. 3,535 కోట్లు వచ్చాయి. వీటికి కేంద్ర నిధులు కూడా తోడవ్వడంతో రాజధాని పనులు ఊపందుకోనున్నాయి. గత నెల దాదాపు 70 పనులకు సంబంధించి రూ. 40వేల కోట్ల విలువైన నిర్మాణ పనులకు సీఆర్డీఏ ఆమోదం తెలిపింది.

## అడవితల్లి బాటకు బాబు అండ

- అడిగిన వెంటనే ముఖ్యమంత్రి రూ. 49 కోట్లు ఇవ్వడం చాలా సంతోషం
- వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఏజెన్సీ అభివృద్ధి కోసం రూ. 92 కోట్లు ఖర్చు చేసింది
- కూటమి ప్రభుత్వం ఏడాదిలోపే రూ. 1,005 కోట్లు మంజూరు
- అడవితల్లి రుణం తీర్చుకోవడానికి ఏం చేయాలన్న ఆలోచనతోనే "అడవితల్లి బాట" కార్యక్రమం
- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



మిగతా 8లో..

## వాట్సాప్ గ్రూపుల్లోకి పోలీసులు?

- గ్రామాల నుంచి నగరాల్లోని వార్డుల దాకా..
- ప్రజలు ఏమనుకుంటున్నారో తెలియాలి
- ప్రభుత్వం ఆదేశం?
- రంగంలోకి ఇంటెలిజెన్స్?

(వాసు)

'మన ప్రభుత్వం గురించి.. పనితనం గురించి ప్రజలు ఏమనుకుంటున్నారు? మనకు వ్యతిరేకంగా ఎవరెవరు పోస్టులు పెడుతున్నారు? వాళ్లను కట్టడి చేయడం ఎలా? గ్రామాల్లో మన పార్టీ పరిస్థితి ఎలా ఉంది? తక్షణమే తెలుసుకోండి..' అని సీఎం రేవంత్‌రెడ్డి సహా ప్రభుత్వ పెద్దలు అలా ఆదేశించారో లేదో.. నిఘా వ్యవస్థ ఇలా రంగంలోకి దూకినట్టు తెలిసింది.



మిగతా 5లో..

## విద్యార్థులకు పవన్ "పరీక్ష" ?

- పవన్ కాన్వాయ్‌తో 30 మంది జేఈఈ మెయిన్స్ పరీక్ష మిస్
- గంటలపాటు ట్రాఫిక్ నిలిపివేశారంటున్న తలిదండ్రులు
- దానితో 30 మంది పరీక్ష మిస్సయ్యారంటూ తలిదండ్రుల వేదన
- సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్న తలిదండ్రుల వీడియోలు
- అదంతా ఉత్తిదేనంటున్న విశాఖ పోలీసులు
- పరీక్ష తర్వాతనే పవన్ కాన్వాయ్ బయలుదేరిందని వాదన



**విశాఖ:** ఎంకిపెళ్లి సుబ్బిచావుకొచ్చినట్లు.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన, పాపం మంది జేఈఈ విద్యార్థులు పరీక్ష మిస్సయ్యేందుకు కారణమయింది. పవన్ కాన్వాయ్ హడావిడి వల్ల ట్రాఫిక్‌ను గంటలపాటు నిలిపేశారని, అందువల్ల

మిగతా 2లో..

# వెంకన్న.. వ్యాపార వస్తువా?

- మార్కెటింగ్ మేనేజర్‌గా మారుతున్న దేవదేవుడు
- రియల్ ఎస్టేట్ వెంచర్లలో టీటీడీ దేవాలయమా? హవ్వ!
- వెంకటేశ్వరుడు రియల్ ఎస్టేట్ అంబాసిడరా?
- చెన్నైలో వెంకన్న ఆలయం కోసం చక్రం తిప్పుతున్న ఓ రియల్టర్
- ఆ కంపెనీకి తిరుమలలో ఇప్పటికే ఒక ప్రైవేట్ గెస్ట్‌హౌస్
- తమ వెంచర్ మధ్యలో టీటీడీ గుడి నిర్మించాలట
- ఆ కంపెనీని అనుమతిస్తే తామరతంపరగా మరిన్ని కంపెనీలు
- సర్కారుపై తీవ్రస్థాయిలో ఒత్తిళ్లు
- సీఎం చంద్రబాబును తప్పు దోవపట్టిస్తున్న అధికారులు
- వైఎస్ హయాంలో ముంబయిలో ఇలాగే డిఎఫ్ఎల్ ప్రతిపాదన
- రాబర్ట్‌వధేరా చెప్పినా తిప్పికొట్టిన నాటి టీటీడీ పాలకమండలి
- మహారాష్ట్ర సర్కారు ఇచ్చిన షిప్పింగ్ కార్పొరేషన్ భూమిలోనే దేవాలయ నిర్మాణం
- ఇప్పటికే చెన్నైలో టీటీడీకి జయలలిత ఇచ్చిన ఆరెకరాల భూమి
- టీ నగర్‌లో మరో రెండెకరాల్లో ఆలయం
- మళ్లీ అక్కడే ఇంకో ఆలయం అవసరమా?
- చాలా ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు జీ స్క్వేర్ ప్రతిపాదన
- విబేధిస్తున్న టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు?
- కూటమి సర్కారుకు అప్రతిష్ఠ ఖాయమంటున్న భక్తులు

(మార్తి సుబ్రహ్మణ్యం)

వ్యాపార ప్రచారానికి కాదేదీ అనర్హం. దేవుళ్లు సైతం అన్నది.. అప్పట్లో 'భగవంతుడికి భక్తుడి అనుసంధానమైనది అంబికా దర్బార్ అగరబత్తి' అన్న మీడియా ప్రమోషన్‌తోనే మొదలయింది. అది తర్వాత కొత్త పుంతలు తొక్కి, నేరుగా భగవంతుడినే బిజినెస్ అంబాసిడర్‌గా మార్చే









మాయదారి కాలం వచ్చేసింది. ఇందులో నిర్మాత రియల్టర్లయితే, దర్శక పాత్ర పాలకులది. నటుడు మాత్రం భగవంతుడే. టికెట్ కొనేది ఎప్పటికీ ప్రేక్షకుడే. ఇదీ ఇప్పటి నయా ఆధ్మాతిక దందా.

భారీ వెంచరు వేసే రియల్ ఎస్టేట్ కంపెనీలు, ఈమధ్య కాలంలో చావు తెలివి తేటలు ప్రదర్శిస్తున్నాయి. వందో, రెండు వందల ఎకరాలో కారుచౌకగా కొనడం.. దాని మధ్యలో వెంకటేశ్వరుడి ఆలయమో, షిర్డి సాయి దేవాలయమో కట్టడం ఒక టెక్నిక్కుగా మారింది. ఆ దేవాలయానికి సమపంలోనే ఒక వృద్ధాశ్రమం, మరో ప్రకృతి ఆశ్రమం నిర్మించడటం అదనపు ఆకర్షణ.

ఇక అక్కడి నుంచే అసలు దందా మొదలవుతుంది. ఆ వెంచర్‌లోనే భారీ విల్లాలు, హోటళ్లు, ఆయుర్వేద వైద్యశాలలు వంటివి వెలుస్తాయి. వీటన్నింటిని అందమైన బ్రోచర్లలో ఆకర్షణీయమైన రంగులతో మార్కెట్‌లోకి వదులుతారు. మామూలుగా అయితే.. పట్టణం, నగరానికి 10, 15 కిలోమీటర్లు దూరం ఉండే ఇలాంటి ప్రాంతానికి, అంత ఓపిక చేసుకుని ఎవరూ వెళ్లరు. అన్ని లక్షలు వెచ్చించి కొనుగోలు




చేయరు. కానీ అక్కడ అతి పెద్ద ఆలయం ఉండటం అనేది, కొనుగోలు దారులకు వల వేసే అతిపెద్ద మార్కెట్ జిమ్మిక్కు.

అక్కడ భూమి కొనుగోలు చేస్తే, తక్కువకాలంలోనే వాటి ధరలకు రెక్కలొస్తాయన్న ఆశ దానికి కారణం. ఎందుకంటే దేవాలయానికి వచ్చే వేలామిమంది భక్తులతో, అక్కడ వ్యాపార సంస్థలు వెలుస్తాయి. ఫలితంగా సహజంగానే ఆ ప్రాంతంలో భూమి విలువ పెరుగుతుంది. పక్కనే విల్లాలు, హోటళ్లు కూడా ఉండటం వల్ల.. సహజంగా భూమి విలువ తక్కువ కాలంలోనే పెరిగి, తమ పెట్టుబడి పదింతలవుతుంది. ఇదీ సగటు ప్రజల ఆలోచనా విధానం. అదే



రియల్టర్లకు పెట్టుబడి.

ఈ ఆశ, ఆలోచనే రియల్ ఎస్టేట్ కంపెనీల వ్యాపారానికి శ్రీరామరక్ష. అంటే వెంకటేశ్వరస్వామి, షిర్డిసాయి దేవాలయాలు నిర్మిస్తేనే వ్యాపారం ఇంత దివ్యంగా ఉంటే.. ఇక ఏకంగా టీటీడీనే అక్కడ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మిస్తే వ్యాపారం ఇంకెంత దివ్యంగా ఉంటుంది? ఇప్పుడు రాజకీయ పలుకుబడి ఉన్న రియల్ ఎస్టేట్ కంపెనీ యజమానులు ఈ మార్గాన్నే ఎంచుకుంటున్నారు. టీటీడీపై ఒత్తిడి చేసి తమ వెంచర్లలో వెంకన్న గుడి నిర్మించుకోవడటం, దానిని చూపించి భూమిని ఎక్కువ ధరకు అమ్ముకోవడం అనే మహాద్భుత ఆలోచన ఇప్పుడు దేవుడిని మార్కెటింగ్ మేనేజర్‌గా మార్చేసేందుకు కారణమవుతోంది.

అది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలం. ముంబయి శివారు ప్రాంతంలో డిఎల్ఎఫ్ అనే కంపెనీకి, వేల ఎకరాల భూములున్నాయి. దేశంలోని అతి పెద్ద రియల్ ఎస్టేట్ కంపెనీలలో ఒకటయిన ఈ మోతుబరి కంపెనీకి,.. అప్పటి యుపీఏ సర్కారు చైర్‌పర్సన్, కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ అల్లుడు రాబర్ట్ వధేరా సన్నిహితుడు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలన్నింటిలోనూ ఈ కంపెనీకి భూములుండటం విశేషం. తర్వాత దానిపై పెద్ద దుమారం కూడా రేగిన విషయం తెలిసిందే. అలాంటి డిఎల్ఎఫ్ కంపెనీకి, ముంబయిలో ఉన్న తమ రియల్ ఎస్టేట్ వెంచర్ మధ్యలో..

మిగతా.. 10లో

## 'మంగళగిరి'ని దేశంలోనే నెం.1గా తయారు చేస్తా!



- ఇచ్చిన ప్రతిమాట నిలబెట్టుకున్నాకే మళ్లీ ప్రజల ముందుకు
- అయిదేళ్లపాటు సేవలతో మంగళగిరి ప్రజల మనసు గెలిచా...
- రూపాయి అవినీతి లేకుండా పేదలకు వెయ్యికోట్ల ఆస్తి పంపిణీ
- 'మనఇల్లు - మన లోకేష్' కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్

**మంగళగిరి:** మంగళగిరి ప్రజలను నా గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటా, భారతదేశంలో నెం.1 నియోజకవర్గంగా మంగళగిరిని చేసే బాధ్యత నేను తీసుకుంటానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మనఇల్లు - మనలోకేష్ కార్యక్రమంలో భాగంగా మూడో రోజు యర్రబాలెం డాన్ బాస్కో స్కూలు ఆవరణలో తాడేపల్లి మండలం కొలనుకొండకు చెందిన 231మందికి, పద్మశాలి బజార్ కి చెందిన 127మంది పేదలకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ..

మిగతా.. 2లో



## సీఎంఓ సహా అధికారుల బదిలీలు?

- బదిలీలు భారీగానా? పరిమితమా?
- సీఎంఓ కీలక అధికారి పనితీరుపై సీఎం అసంతృప్తి?
- ఆయన పనితీరు వల్ల మైలేజీ రావడం లేదన్న భావన?
- ఉత్తరాంధ్రలో ఒకే కులానికి ప్రోత్సాహమంటూ ఇతర బీసీ కులాల అసంతృప్తి?
- తనకు పోటీ వచ్చే అధికారులపై నిఘా వేస్తున్నారంటూ చర్చ
- సీఎంఓలో వివాదాస్పద మరో అధికారికీ బదిలీ తప్పదా?
- సీఎంఓ కీలక అధికారిగా ముఖేష్‌కుమార్ మీనా?
- ప్రద్యుమ్న స్థానంలో యువరాజ్?
- శిశోడియా అగ్రికల్చర్, కృష్ణబాబును రెవిన్యూకు సిఫార్సు చేసిన సీఎంఓ కీలక అధికారి?
- ఢిల్లీ వైపు కార్తికేయ మిశ్రా, సురేష్‌కుమార్ చూపు?
- దాదాపు 25 మంది ఐఏఎస్‌లకు స్థాన చలనం?
- పల్నాడు, బాపట్ల, కడప, అనకాపల్లి, కాకినాడ, విజయనగరం,
- అనంతపురం, ఏలూరు, రాజమండ్రి కలెక్టర్లకూ స్థానచలనం?
- గుంటూరు కలెక్టర్‌గా చెరుకూరి శ్రీధర్?
- పదిమంది వరకూ ఐపిఎస్‌ల బదిలీలు?
- గుంటూరు రేంజ్ ఐజీగా రాజశేఖర్‌బాబు?
- విశాఖ ఐజీగా సర్వశ్రేష్ఠ త్రిపాఠీ?

3లో



## ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధిద్దాం..

- ఆహారపు అలవాట్లతో వ్యాధులు తగ్గించుకోవచ్చు
- ఉప్పు, వంటనూనె, చక్కెర వినియోగం తగ్గిస్తే ఆరోగ్యం పదిలం
- క్యాన్సర్ రోగుల్లో మహిళలే అధికం
- రైతులు పురుగుమందుల వినియోగం తగ్గించాలి...ప్రకృతి సాగు పెరగాలి
- ప్రతి నియోజకవర్గంలో 100 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి
- అమరావతిలో మెగా మెడిసిటీని నిర్మాణం...హెల్త్ టూరిజానికి ప్రోత్సాహం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**అమరావతి, మహానాడు:**

ఆహారపు అలవాట్లు, జీవన విధానం మార్పు ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని, ఇందుకోసం ప్రతి రోజూ వ్యాయామం, యోగా, ధ్యానం చేయడంతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రోజూ అరగంట వాకింగ్ చేయడం, అలాగే దైవ చింతనతో ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. మన దేశ వారసత్వ సంపద అయిన యోగాను ఇప్పుడు ప్రపంచమంతా అనుసరిస్తోందని తెలిపారు. పొగాకు, డ్రగ్స్, ఆల్కాహాల్‌ను దూరం పెడితే క్యాన్సర్, లివర్, కిడ్నీ సమస్యలు తగ్గుతాయన్నారు. ఏ జిల్లాలో ఏ రకమైన ఆరోగ్య సమస్యలు ఉన్నాయన్నదానిపై సోమవారం సీఎం పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేశారు.

జంక్ ఫుడ్, ఫాలిష్డ్ బియ్యం తినడం తగ్గించి మిల్లెట్స్, ముడిబియ్యం తీసుకోవడంతో పాటు ఆహారంలో పీచు పదార్థం, కూరగాయలు ఎక్కువగా తినాలని సూచించారు. జిల్లాల వారీగా హెల్త్ రిపోర్టులను సోమవారం సచివాలయంలో ప్రజంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి మీడియాకు వివరించారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని రూపొందించాలన్నది తమ ఆలోచన అన్న సీఎం... హెల్తీ, వెల్దీ, హ్యాపీ ఏపీ సాధనకు ప్రయత్నిస్తున్నామన్నారు.

### ఉప్పు, నూనె, చక్కెర తగ్గించాలి

నలుగురు ఉన్న కుటుంబంలో నెలకు 600 గ్రాముల ఉప్పు వాడితే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది. వంటనూనె నెలకు 2 లీటర్లు, చక్కెర మూడు కిలోల కన్నా ఎక్కువ వినియోగించకుండా చూసుకోవాలి. వీటిని అధిక మొత్తంలో తీసుకుంటే ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రతి ఒక్కరూ

మిగతా.. 2లో



## రొయ్యల చెరువులకు ఫ్రెష్ వాటర్

- అంగీకారం తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- అమెరికా సుంకాలతో ఆక్వా రంగ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

3లో




జనసేన ఎదిగింది.. ఎన్డీయే నిలబెట్టింది 3లో



ఒక భువనమ్మ.. ఇంకో విజయమ్మ! 4లో



నర్సింగ్ విద్యాసంస్థల ప్రక్షాళన అవసరం 6లో



ఒంటిమిట్ట కోదండరాముడి కల్యాణోత్సవానికి పక్కా ఏర్పాట్లు 3లో



సెక్రటేరియట్‌లో షాడో సీఎం.. కమాండ్ కంట్రోల్‌లో డమ్మీ సీఎం 7లో

శవాల 'సాక్షి 'గా..

## జగనూ.. ఇదేం జర్నలిజం?

- సాక్షిలో ఒకే హత్యపై రెండు కథనాలు
- తెలంగాణ ఎడిషన్‌లో భూతగాదాల్లో అల్లుడు హత్య చేశాడని వార్త
- ఏపీ ఎడిషన్‌లో పెన్షన్ కోసం వస్తే టీడీపీ చేతిలో హత్య అంటూ కథనం
- హత్యల్లో కూడా తేడాలుంటాయా జగనూ?
- ఇదేనా జగన్ ఫ్యామిలీ నడిపే సాక్షి జర్నలిజం?
- విరుచుకుపడతున్న జర్నలిస్టులు

చిన్నప్పుడు చూసిన బ్లాక్ వైట్ పౌరాణిక సినిమాల్లో.. ఆకాశం నుంచి రాక్షసులు కిందకు చూస్తూ, నరవాసన నరవాసన అంటూ.. గాలి లోపలికి పీలుస్తుంటారు. అంటే నరవాసన ఎక్కడున్నా వాలిపోతుంటారన్న మాట. సీన్ కట్ చేస్తే.. వైసీపీ నాయకులు.. ఆ పార్టీ




అధినేత జగన్‌కు.. శవాలు దొరికినా.. పిల్లలు దొరికినా పండగ అన్నది విపక్షాలు, , సోషల్‌మీడియా యాక్టివిస్టులు ఇప్పటికీ సంధించే వ్యంగ్యాస్త్రాలు.

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 08, ఏప్రిల్ 2025 ||

## ఆర్థిక వృద్ధిలో రాష్ట్రం రెండోస్థానంపై ముఖ్యమంత్రి సంతోషం

◆ అధికారులకు బహుమతిగా అరకు కాఫీ గిఫ్ట్ ప్యాక్‌లు

**అమరావతి, మహానాడు:**
ఆర్థిక వృద్ధి రేటులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో రెండోస్థానంలో నిలవడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను, అధికారులను అభినందించారు. అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిలో పడినందుకు ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు.

ఈ విషయమై ఆర్థిక-ప్రణాళిక శాఖల ఉన్నతాధికారులను సోమవారం సచివాలయంలో ప్రత్యేకంగా ప్రశంసించారు. జిల్లా పర్యటనలో ఉన్న ఆర్థిక శాఖా మంత్రి ముఖ్యమంత్రితో భేటీకి హాజరు కాలేకపోగా... తనను కలిసిన రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, పలువురు ఆర్థిక శాఖ, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులకు బహుమతిగా అరకు కాఫీ గిఫ్ట్ ప్యాక్‌లు అందించారు.




## 'మంగళగిరి'ని దేశంలోనే నెం.1గా తయారు చేస్తా!

**మొదటి పేజీ తరువాయి..**
2019 ఎన్నికల్లో తొలిసారి ఎన్నికల్లో మీ ముందు నిలబెడ్డా, నియోజకవర్గంపై పెద్దగా అవగాహన లేదు, మీ సమస్యలు తెలుసుకోలేకపోవడం, కేవలం ఎన్నికలకు 21 రోజుల ముందు రావడంతో 5300 ఓట్ల తేడాతో ఓడిపోయా. ఓడినరోజు కొంచెం బాధ పడ్డా. రెండోరోజు నుంచి నాలో కసి పెరిగింది, మంగళగిరి ప్రజలకు సేవ చేయాలని నిర్ణయించుకున్నాను. అయిదేళ్లపాటు సొంత నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహించా. సొంతగా 26సంక్షేమ కార్యక్రమాలను అమలుచేశా.

### సేవా కార్యక్రమాలతో మనసు గెలిచా...

ఎన్టీఆర్ సంజీవని పేరిట తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల మొబైల్ క్లినిక్ లు ఏర్పాటుచేశా. గ్రామాల్లో పేదల పెళ్లిళ్లకు గౌరవంగా బట్టలు పెట్టడం, ఉచితంగా ట్యాంకర్లతో మంచినీరు, పిల్లలు క్రికెట్ ఆడుకునేందుకు ప్లేగ్రౌండ్స్ ఏర్పాటుచేశాం, మంగళగిరి ప్రీమియర్ లీగ్ నిర్వహించాం. మహిళలు సొంతకాళ్లతో నిలబడాలని శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్లు అందజేశాం. 2024లో రెండోసారి మీ ముందుకు వచ్చా. గెలిస్తే ఎంత చేస్తానో ఆలోచించాలని, 53వేల ఓట్లతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరాను. ఎన్నికలకు ముందు సర్వేలో కుప్పం కంటే వెనుకబడి ఉన్నాం. ఆ తర్వాత ప్రజల్లో స్పందన చూశాక కుప్పం కంటే ఎక్కువ వస్తుందని చంద్రబాబుకి చెప్పాను. ఎవరూ ఊహించని విధంగా 91వేల మెజారిటీతో గెలిపించి శాసనసభకు పంపించారు. మంగళగిరిలో ఓడితే ఇబ్బంది అవుతుందని, 2స్థానాల్లో పోటీచేయమని కొందరు సన్నిహితులు చెప్పారు. 5సంవత్సరాలు కష్టపడి మంగళగిరి ప్రజల మనసులను గెలుచుకున్నా, మంగళగిరి ప్రజల మధ్యే ఉంటానని చెప్పాను.

### రచ్చబండలో ఇచ్చిన హామీ మేరకే పేదలకు పట్టాలు

ఎన్నికలకు ముందు రచ్చబండ కార్యక్రమానికి వచ్చినపుడు ఎక్కడ నివసించే వారికి అక్కడే రెగ్యులరైజ్ చేయమని స్థానికులు నాకు విజ్ఞప్తిచేశారు. వారికి ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు మూడు వేల మందికి పట్టాలు అందజేస్తున్నాం. రెండో విడతలో రైల్వే, ఎండోమెంట్ భూముల్లో నివసించేవారికి ఏడాది లోగా అందజేస్తాం. జటిలమైన అటవీ భూములు, ట్యాంక్‌బండ్‌లపై నివసించేవారికి మూడో విడతలో మూడేళ్లలో తప్పనిసరిగా శాశ్వత పట్టాలు అందజేస్తా. ఏపీ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా మంగళగిరి కోసం జీవో తెస్తే అది అందరికీ ఉపయోగపడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా రెగ్యులరైజేషన్ కోసం ఏడు వేల మంది దరఖాస్తుచేయగా, అందులో నాలుగు వేల మంది మంగళగిరి ప్రజలు ఉన్నారు. ఈరోజు మూడు వేల మందికి పట్టాలు ఇస్తున్నాం. పట్టాలు పొందిన లబ్ధిదారులు వాటిని రిజిస్టర్ చేసుకోవచ్చు, కుటుంబ అవసరాల కోసం పట్టాలు అమ్ముకునే హక్కు కూడా కల్పిస్తున్నాం. అయిదు రోజుల్లో వెయ్యికోట్ల విలువైన భూములను ఉచితంగా అందిన్నాం. పేదల పట్టాల అంశాన్ని రెండో కేబినెట్ లో అప్రూవల్ తెచ్చాను.

### పారదర్శకంగా రూ.వెయ్యికోట్ల ఆస్తి పంపిణీ

రచ్చబండలో ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నా. మంగళగిరి ప్రజల చిరకాల కోరిక అయిన వందపడకల ఆసుపత్రికి ఈనెల 13వతేదీన శంకుస్థాపన చేస్తాం. ఈ హాస్పటల్ నిర్మాణాన్ని ఏడాదిలోగా పూర్తిచేసే బాధ్యత ఏపీఎస్ఎంఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుది. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో పోలీస్ స్టేషన్లు, పార్కులు, చెరువులు, చేనేత కార్మికులకు క్లస్టర్, స్వర్ణకారుల కోసం జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నాం. వచ్చే ఎన్నికల్లో మళ్లీ మీ వద్దకు వచ్చేటప్పుడు ఇచ్చిన ప్రతిమాట నిలబెట్టుకున్న తర్వాతే మీ ముందుకు వస్తా, అదే నా లక్ష్యం.

నియోజకవర్గ ప్రజలంతా ఒక్కసారి ఆలోచించండి. మీ ఇల్లు కొలతలు తీసుకోవడానికి వచ్చినపుడు జనసేన, టీడీపీ, బీజేపీ, నాయకులు ఎవరివద్దా ఒక్క కప్పు కాఫీ తాగలేదు. స్వచ్ఛందంగా మీకు సేవచేయడానికి వచ్చారు. ఒక్కరూపాయి అవినీతిలేకుండా వెయ్యికోట్ల ఆస్తి పేదలకు అందించాం, అది ఎన్ డిఎ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని మంత్రి లోకేష్ చెప్పారు.

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధిద్దాం..

**మొదటి పేజీ తరువాయి..**
తక్కువ ఆహారం ఎక్కువ సార్లు తీసుకోవడానికి ప్రయత్నించాలి. ఉప్పు వినియోగం తగ్గిస్తే 40 శాతం మేర గుండెపోట్లు తగ్గుతాయి. కేరళ ప్రభుత్వం షుగర్ ఫ్రీ స్కూల్ మీల్స్ ప్రకటించింది. తమిళనాడులో రేషన్ షాపుల్లో గ్లూకోజ్ టెస్టులకు స్ట్రిప్స్ ఉచితంగా ఇస్తున్నారు. ఏపీలో క్లీన్ కుక్ స్టవ్ పంపిణీ కింద అంగన్వాడీలకు గ్యాస్ స్టవ్ ఇచ్చాం. డెంగ్యూ ప్రూఫ్ హౌసింగ్ మోడల్ కింద సింగపూర్‌లో అక్కడి ప్రభుత్వం ఇళ్లకు ప్రత్యేక పెయింట్ వేసి దోమల బెడద లేకుండా చేస్తోంది. దోమలను నివారిస్తే వ్యాధులను నియంత్రించవచ్చు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున న్యూట్రిఫుల్ యాప్ డెవలెప్ చేశాం. దీనికి స్కాచ్ అవార్డు కూడా వచ్చింది. ప్రస్తుతం 4 లక్షల మంది ఈ యాప్‌ను అనుసరిస్తున్నారు.

### పురుగు మందుల వినియోగం తగ్గాలి

రైతులు పంటలకు పురుగు మందుల వినియోగం తగ్గించాలి. వీటి వాడకం వల్ల పంజాబ్ రాష్ట్రం క్యాన్సర్ కేపిటల్ అయింది. దేశానికి అన్నం పెట్టిన రాష్ట్రం నేడు పురుగు మందుల వినియోగంతో అనారోగ్యం పాలైంది. అందుకే మన రాష్ట్రంలోని రైతుల్లో చైతన్యం తెచ్చి ప్రకృతి సేద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. పాఠశాల విద్య నుంచే ఆహారపు అలవాట్లపై చైతన్యం తెచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం.

### డీజీ లాకర్‌లో హెల్త్ రికార్డులు

ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ల జారీలో ఏపీ ముందుంజలో ఉంది. రాష్ట్ర జనాభాలో దాదాపు 88 శాతం మంది ప్రజలకు హెల్త్ అకౌంట్లు రూపొందించాం. కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా 'డిజిటల్ నెర్వ్ సెంటర్' ఏర్పాటు చేస్తున్నాం. ఫేజ్ 2 లో చిత్తూరు జిల్లా, ఫేజ్ 3లో రాష్ట్రం మొత్తం ఈ విధానాన్ని అమలు చేస్తాం. 26 నెలల్లో ఈ వర్చువల్ ఆసుపత్రులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. హెల్త్ రికార్డులు రూపొందించి డిజిటల్ లాకర్‌లో పెడతాం. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని చిన్నతనం నుంచే ట్రాకింగ్ చేస్తాం. కాలాన్ని బట్టి వ్యాధులు ఎప్పుడు వస్తాయో ప్రజలకు అలెర్ట్ సందేశాలు పంపేలా రూపకల్పన చేస్తాం. మొబైల్ వైద్య వాహనాల ద్వారా ఇంటివద్దే పరీక్షలు చేయిస్తాం. డాక్టర్లు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా సేవలందిస్తారు.

### టాటా, గేట్స్‌తో కలిసి...

టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో వైద్య రంగంలో ముందుకెళ్తాం. ప్రపంచస్థాయి టెక్నాలజీ, ప్రాక్టీసెస్‌ను ఇక్కడికి తీసుకొస్తాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 100 నుంచి 300 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మిస్తాం. 175 నియోజకవర్గాలకుగాను 70 నియోజకవర్గాల్లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు ఉన్నాయి. లేని 105 నియోజకవర్గాల్లో 100 నుంచి 300 పడకల ఆసుపత్రులను పీపీపీ విధానంలో నిర్మిస్తాం. ఆరోగ్య సేవలను ప్రజలకు దగ్గర చేయడానికి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను నియోజకవర్గాల్లో నిర్మిస్తాం.

పీపీపీ విధానంలో నిర్మించి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ అందిస్తాం. ఆసుపత్రుల నిర్మాణానికి స్థలంతో పాటు, కొంత రాయితీ ఇస్తాం. మధ్యప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, రాష్ట్రాల్లో దీనిపై అధ్యయనం చేసి ఉత్తమ విధానాన్ని తీసుకొస్తాం. దీంతో ప్రతి నియోజకవర్గంలో హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్టర్ ఏర్పాటవుతుంది. వ్యాధులకు సంబంధించి దేశ, విదేశాల్లో ఉండే నిపుణులను ప్రభుత్వ సలహాదారుగా పెట్టుకుంటాం. రాష్ట్రంలోని ఉత్తమ డాక్టర్లను వారికి అనుసంధానం చేసి ప్రతి మూడు నెలలు, ఆరు నెలలు, ఏడాదికి ఏం చేశామన్నది సమీక్ష చేస్తాం.

### అమరావతిలో మెగా మెడిసిటీ

రాజధాని అమరావతిలో పీపీపీ విధానంలో మెగా గ్లోబల్ మెడిసిటీని ఏర్పాటు చేస్తాం. కేంద్రం దేశంలో 25 మెడిసిటీలను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉంది. అమరావతిలో మెడిసిటీ నిర్మాణంపై కేంద్రంతో సంప్రదిస్తున్నాం. దీనికి 200 ఎకరాలను కేటాయించి అందులో 100 ఎకరాలు హెల్త్ కేర్, సేవలకు 40 ఎకరాలు, రెసిడెన్షియల్‌కు 40 ఎకరాలు, కమర్షియల్‌కు 20 ఎకరాలు ఇచ్చే విధంగా విధానాలు రూపొందించారు. మెడిసిటీ ఏర్పాటుపై ఆరోగ్య శాఖ, సీఆర్డీఏ కలిసి పని చేస్తాయి. హెల్త్ టూరిజానికి కూడా ఈ మెగా మెడిసిటీ ఉపయోగపడుతుంది.

### జిల్లాల వారీగా హెల్త్ రిపోర్టులపై సీఎం ఇచ్చిన ప్రజంటేషన్ వివరాలు

### మహిళల్లోనే హైపర్ టెన్షన్ ఎక్కువ

'హైపర్ టెన్షన్, హార్ట్ స్ట్రోక్‌లు, గుండె వ్యాధుల విషయంలో... తూర్పుగోదావరి, విశాఖపట్నం, గుంటూరు జిల్లాల్లో అత్యంత ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. జీవన విధానం వల్ల వ్యాప్తి చెందే వ్యాధులు ఎక్కువగా కృష్ణా, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో నమోదవుతున్నాయి. వాయు కాలుష్యం, స్మోకింగ్ వంటి కారణాల వల్ల ఆస్తమా, నియోనియో, సీఓపీడీ కేసులు ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో అధికంగా ఉన్నాయి. టీబీ, డెంగ్యూ, మలేరియా, డయేరియా వంటి వ్యాధులు శ్రీకాకుళం, విజయనగరం, కడప జిల్లాల్లో ఎక్కువగా నమోదవుతున్నట్టు గుర్తించారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్, తాగునీటిలో టాక్సిన్స్‌తో అనారోగ్యం బారిన పడ్డ వాళ్లు ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలో ఎక్కువగా ఉన్నారు.

పొగాకు ఇతర అలవాట్ల కారణంగా సర్వైకల్, బ్రెస్ట్, ఓరల్ క్యాన్సర్ రోగులు గుంటూరు, కృష్ణా, విశాఖపట్నం జిల్లాల్లో ఎక్కువ ఉన్నారు. అనీమియా, ప్రీ టర్మ్ బర్త్, మాల్‌న్యూట్రిషియన్ సమస్యలతో బాధపడేవారు విజయనగరం, శ్రీకాకుళం, అనంతపురం జిల్లాల్లో ఎక్కువ. ఆల్కహాల్ తీసుకోవడం వల్ల వచ్చే వ్యాధులు, డిప్రెషన్, యాంగ్జయిటీ కేసులు విశాఖపట్నం, విజయవాడ, కడప జిల్లాల్లో ఎక్కువ. వర్షాకాలంలో ఎక్కువగా వచ్చే చికున్ గున్యా, డెంగ్యూ, మలేరియా కేసులు అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల్లో ఎక్కువ.

అలాగే రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు ఎక్కువగా కృష్ణా, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో చోటు చేసుకుంటున్నాయి. ఈ సమాచారం అయిదేళ్ళగా ఆసుపత్రులకు వచ్చిన సమాచారాన్నంతా తీసుకుని రూపొందించాం. దీనిపై మాకు రికార్డులు ఉన్నాయి. వెనకబడిన జిల్లాల్లో ఆహారపు అలవాట్లలో తేడాల వల్ల డయాబెటిస్ తక్కువగా ఉంది.

### హైపర్ టెన్షన్

రాష్ట్రంలోని 18 ఏళ్ల వయసు కన్నా ఎక్కువ ఉన్న 2.15 కోట్లు (మొత్తం జనాభాలో 52.43%) మందికి స్క్రీనింగ్ చేస్తే అందులో 19.78 లక్షల మందికి (9.2 శాతం) హైపర్ టెన్షన్ నిర్ధారణ అయ్యింది. వీరిలో మగవారి కన్నా మహిళలే ఎక్కువగా హైపర్ టెన్షన్ ఎదుర్కొంటున్నారు.

- 11,40,772 మంది మహిళలకు హైపర్ టెన్షన్ ఉంది.
- 8,37,927 మంది మగవాళ్లకు హైపర్ టెన్షన్ ఉంది.
- మరో 14.29 లక్షల మంది (71.92%) అండర్ ఫాలో అప్ కేటగిరీలో ఉన్నారు.
- జిల్లాల వారీగా చూస్తే... కోనసీమ, కాకినాడ, ఎన్టీఆర్ జిల్లాల ప్రజలకు హైపర్ టెన్షన్ ఎక్కువగా ఉంది.
- శ్రీ సత్యసాయి, మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో అత్యల్పంగా కేసులు నమోదయ్యాయి.

### డయాబెటిస్

- రాష్ట్రంలోని 18 ఏళ్ల వయసు కన్నా ఎక్కువ ఉన్న 2.15 కోట్ల (52.43%) మందిని పరీక్షించగా వారిలో 11.13 లక్షల మందికి అంటే జనాభాలో 5.1 శాతం మందికి డయాబెటిస్ ఉన్నట్టు తేలింది.
- డయాబెటిస్ మాత్రం మహిళలు కన్నా, మగవాళ్లకే ఎక్కువ.
- 5,61,196 మంది మగవాళ్లకు డయాబెటిస్ ఉంది.
- 5,52,767 మంది మహిళలకు డయాబెటిస్ ఉంది.
- మరో 8.76 లక్షల మంది (78.73%) అండర్ ఫాలో అప్ కేటగిరీలో ఉన్నారు. అంటే వీరంతా డయాబెటిస్ రిస్క్‌లో ఉన్నారు.
- జిల్లాల వారీగా చూస్తే... గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ప్రజలకు డయాబెటిస్ ఎక్కువగా ఉంది.
- అల్లూరి సీతారామరాజు, మన్యం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో అత్యల్పంగా కేసులు నమోదయ్యాయి.

### డయాబెటిస్, హైపర్ టెన్షన్

- హైపర్ టెన్షన్, డయాబెటిస్ రెండూ ఉన్న వారి సంఖ్య 20.78 లక్షల మంది (9.6%).
- వీరిలో మగవారి కన్నా మహిళలే ఎక్కువగా హైపర్ టెన్షన్, డయాబెటిస్ ఎదుర్కొంటున్నారు.
- 11,22,800 మంది మహిళలకు హైపర్ టెన్షన్, డయాబెటిస్ ఉంది.
- మగవారికి వచ్చేసరికి 9,54,707 మందికి డయాబెటిస్ ఉంది.
- అండర్ ఫాలో అప్ కేటగిరీలో మరో 12.80 లక్షల మంది (61.64%) ఉన్నారు.
- హైపర్ టెన్షన్, డయాబెటిస్ రెండూ ఉన్నవాళ్లు ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో ఎక్కువ.
- అల్లూరి సీతారామరాజు, మన్యం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో అత్యల్పంగా కేసులు.

### గుండె సంబంధిత వ్యాధులు

- 2,61,100 మంది గుండె సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరిలో మగవాళ్లు 1,61,734 మంది కాగా, మహిళలు 99,366 మంది ఉన్నారు.
- ఎన్టీఆర్, నంద్యాల,గుంటూరు జిల్లాలో గుండె వ్యాధిగ్రస్తులు అధికం.
- అల్లూరి సీతారామరాజు, మన్యం, అనకాపల్లి జిల్లాల్లో అత్యల్పం.

### క్యాన్సర్ రోగులు

- 1,19,397 మంది క్యాన్సర్ రోగులు.
- వీరిలో మగవాళ్లు 46,872 మంది కాగా, మహిళలు 72,525 మంది ఉన్నారు.
- కాకినాడ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో అత్యధికం
- అల్లూరి సీతారామరాజు, మన్యం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో అత్యల్పం.

### కాలేయ వ్యాధిగ్రస్తులు

- 30,646 మంది క్యాన్సర్ రోగులు. వీరిలో మగవాళ్లు 21,740 మంది, మహిళలు 8,906 మంది.
- నెల్లూరు, కర్నూలు, తిరుపతి జిల్లాల్లో అత్యధికం
- అల్లూరి సీతారామరాజు, శ్రీ సత్యసాయి, మన్యం జిల్లాల్లో అత్యల్పం.

### శ్వాస సంబంధిత రోగులు

- 54,362 మంది శ్వాస సంబంధిత అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు.
- వీరిలో మగవాళ్లు 35,088 మంది కాగా, మహిళలు 19,274 మంది ఉన్నారు.
- నెల్లూరు, విజయనగరం, తిరుపతి జిల్లాల్లో అత్యధికం.
- అల్లూరి సీతారామరాజు, పశ్చిమ గోదావరి, బాపట్ల జిల్లాల్లో అత్యల్పంగా ఉన్నాయి.

### నరాల సంబంధిత అనారోగ్యం

- 1,07,433 మంది నరాల సంబంధిత అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు.
- వీరిలో మగవాళ్లు 63,698 మంది కాగా, మహిళలు 43,735 మంది ఉన్నారు.
- విజయనగరం, నంద్యాల, కర్నూలు జిల్లాల్లో అత్యధికం.
- అల్లూరి సీతారామరాజు, శ్రీ సత్యసాయి, మన్యం జిల్లాల్లో అత్యల్పం

### కిడ్నీ వ్యాధిగ్రస్తులు

- రాష్ట్రంలో మొత్తం 1,73,479 మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉన్నారు.
- వీరిలో మగవాళ్లు 1,22,672 మంది కాగా, మహిళలు 50,807 మంది ఉన్నారు.
- నీళ్లు, లిక్కర్, పొగాకు కారణంగా ఉన్నాయి.
- శ్రీకాకుళం, పల్నాడు, గుంటూరు జిల్లాల్లో అత్యధిక కేసులు.
- అల్లూరి సీతారామరాజు, మన్యం, అనకాపల్లి జిల్లాల్లో అత్యల్పం

### జూన్ నాటికి స్క్రీనింగ్ పూర్తి

ఈ ఏడాది జూన్ కల్లా రాష్ట్రంలో అందరికీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి పూర్తి సమాచారాన్ని సేకరించడంతో పాటు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఆహారపు అలవాట్లు, జీవన విధానం మార్చుకోవడం ద్వారా రోగాల బారిన పడే అవకాశాన్ని చాలావరకు తగ్గించుకోవచ్చు అని చెప్పడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం. దీనిపై మరింత అధ్యయనం, పరిశీలన, పరిశోధన జరగాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రజల్లో కూడా అవగాహన తీసుకురావాలని సీఎం చంద్రబాబు వివరించారు.

## విద్యార్థులకు పవన్ "పరీక్ష"?

**మొదటి పేజీ తరువాయి..**
తమ పిల్లలు పరీక్షకు లేటుగా హాజరయ్యారని, చివరకు పరీక్ష రాసేందుకు అధికారులు నిరాకరించారంటూ.. 30 మంది విద్యార్థుల తలిదండ్రులు నెత్తీనోరూ బాదుకుంటున్నారు.

ఇప్పుడు ఆ వీడియోలో సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే అదంతా అబద్ధమని, పరీక్షలు ప్రారంభమైన తర్వాతనే, పవన్ కాన్వాయ్ బయలుదేరిందన్నది విశాఖ పోలీసుల వాదన. ఎవరి వాదన ఎలా ఉన్నా.. నష్టపోయిన ఆ విద్యార్థుల పరిస్థితి ఏమిటన్నదే ప్రశ్న.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన భాగంగా విశాఖపట్నం నుండి అరకు వెళ్తున్న సీఎం కాన్వాయ్ వెళ్తున్న భాగం గా చాలా పెద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడడం జరిగింది . దీంతో చిన్న ముసిరివాడ లో అయాన్ డిజిటల్ సెంటర్ వెళ్ళవలసిన విద్యార్థులకు ఆలస్యం అయ్యింది. జీ మెయిన్స్ పరీక్ష ఎంట్రీ సమయం ముగియగా అధికారులు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించలేదు, పవన్ కళ్యాణ్ రాక సందర్భంగా ట్రాఫిక్ కారణంగా పరీక్ష మిస్ అయ్యామని విద్యార్థులు 30 మంది పేరెంట్స్ కంట తడి పెట్టుకున్నారు.

### అదంతా అబద్ధమంటున్న పోలీసులు

పెందుర్తిలోని చిన ముషిడివాడలోని ఐయాన్ డిజిటల్ జోన్ భవనంలో ఉన్న రెండు పరీక్షా కేంద్రాలకు 1వ షిఫ్ట్ (రోజువారీ పరీక్షలు 2 షిఫ్ట్‌లలో జరుగుతాయి) కోసం కొంతమంది మెయిన్స్ (మెయిన్స్) పరీక్ష అభ్యర్థులు ఆలస్యంగా రావడానికి డిప్యూటీ సీఎం పర్యటన సంబంధించి విశాఖ నగర పోలీసులు చేసిన రూట్ బందోబస్తుపై నిందలు వేయబడుతూ సందేశాలు మరియు వీడియోలు ప్రచారం చేయబడుతున్నాయని గమనించబడింది, సదరు ప్రచారం పూర్తిగా అవాస్తవం ఎందుకంటే:

1. పైన పేర్కొన్న పరీక్షల అడ్మిట్ కార్డ్ ప్రకారం, ప్రతీ అభ్యర్థి ఉదయం 07:00 గంటలకు రిపోర్ట్ చేయాలి మరియు పరీక్షా కేంద్రం యొక్క గేట్ ఉదయం 8:30 గంటలకు మూసివేయబడుతుంది. అయితే గౌరవ డిప్యూటీ సీఎం కాన్వాయ్ ఉదయం 8:41 గంటలకు సదరు జంక్షన్ గుండా వెళ్ళింది.

కాబట్టి, ఉదయం 8:41 గంటలకు ఆ ప్రాంతం గుండా గౌరవనీయ డిప్యూటీ సీఎం కదలికకూ, ఉదయం 7:00 గంటలకు రిపోర్ట్ చేయాల్సిన విద్యార్థులు ఆలస్యంగా రావడానికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టంగా తెలుస్తుంది.

2. అంతేకాకుండా, ఏప్రిల్ 02న ఈ పరీక్షలు ప్రారంభమైనప్పటి నుండి ప్రతి పరీక్ష రోజున మొదటి షిఫ్ట్ పరిశీలిస్తే కేంద్రంలో 81, 65, 76 మరియు 61 మంది గైర్హాజరైన అభ్యర్థుల సంఖ్య (ఆలస్యంగా వచ్చిన వారితో సహా) ఉంది, అంటే గైర్హాజరైన విద్యార్థుల సంఖ్య (ఆలస్యంగా వచ్చిన వారితో సహా) ఈ రోజు తక్కువగా ఉంది.

3. పరీక్షార్థులు సర్వీస్ రోడ్డు పక్కన ఉన్న పైన పేర్కొన్న పరీక్షా కేంద్రానికి స్వేచ్ఛగా వెళ్లేలా చూసేందుకు ఉదయం 08:30 గంటల వరకూ బిఆర్‌టిఎస్ రోడ్డు మరియు గోపాలపట్నం - పెందుర్తి సర్వీస్ రోడ్లలో ట్రాఫిక్‌ను నిలిపివేయలేదు.

## జగనూ.. ఇదేం జర్నలిజం?

**మొదటి పేజీ తరువాయి..**
**శవం దొరికితే వెంటనే అక్కడికి వాలిపోవడం, ఓదార్పుతో దానిని శవరాజకీయం చేయడం వైకాపేయులకు 'పుట్టుక'తో వచ్చిన విద్య అని.. అసలు పెద్దాయన చావుతో పుట్టి, చిన్నాయన హత్యతో అధికారంలోకి వచ్చిన పార్టీ అన్నది, దానిపై ఉన్న 'చెరగని' ముద్ర.**

**అదే సమయంలో ఎవరైనా చిన్నారులు దొరికితే, జగనన్న కాన్వాయ్ ఆపి ముద్దులు పెట్టడం, ఆ బాలనటులేమో.. జగనన్న లేని రాజ్యంలో ఉండలేక పోతున్నామంటూ కళ్లు నులుముకుంటూ ఏడుపులు, పెడబొబ్బలు పెట్టడం ఫ్యాషయినపోయింది. అందుకే జగనన్న పర్యటనల్లో ఈమధ్య, బాలనటులకు గిరాకీ పెరిగిందన్నది ఒక టాక్. ఇక శవాలు దొరికితే వెయ్యేనుగల బలం వచ్చే వైసీపీ.. అలవాటు ప్రకారం చేసిన పొరపాటు ఒకటి బూమెరాంగయిన ముచ్చట ఇది.**

**(మార్తి సుబ్రహ్మణ్యం)**

ఉమ్మడి రాష్ట్రంలో సాక్షి వెలుగుచూడనంతవరకూ పాత్రికేయం మరీ నిటారుగా కాకున్నా సక్రమంగానే సాగింది. అఫ్‌కోర్స్.. ఈనాడు, ఆంధ్ర జ్యోతి, టీవీ9, టీవీ 5 వంటి మీడియా సంస్థలకు సొంత అభిప్రాయం, ప్రత్యేక కోణం, రాజకీయ పక్షపాతం ఉన్నప్పటికీ అవి ఎప్పుడూ లక్ష్మణరేఖ దాటలేదు. తాము కొమ్ముకాసే పార్టీలను భుజాన మోయడమో, అందుకు తమకు గిట్టని వారిని లక్ష్యంగా చేసుకుని వార్తలు రాయడమో చేసేవి తప్ప.. మరీ నైతికంగా పతనమైన సందర్భాలు లేవు. నిజానికి వాటిలో చాలావరకూ అబద్ధాలు ఉండేవి కావు. తాము అభిమానించే పార్టీ పల్లకీ మోయడం తప్ప!

కానీ వైఎస్ తనయుడు జగన్ ఏ ముహూర్తాన 'సాక్షి'కి ఊపిరిపోశారో, అప్పటినుంచి జర్నలిజం పతనం ప్రారంభమయింది. ఫలానా మీడియా మా పార్టీ ఆఫీసుకు రావద్దని చెప్పడం మొదలయింది. ఫలానా వారు మాత్రమే అర్హులన్న సూత్రం ప్రారంభిస్తే, టీడీపీ, టీఆర్ఎస్ వాటిని అనుసరించడం మొదలెట్టాయి. ఫలితంగా.. ఆయా పార్టీలు నిర్వహించే ప్రెస్‌కాన్ఫరెన్సుల్లో ప్రశ్నించే వారు మాయమయ్యారు. ఒకవేళ ఎవరైనా ఎదురు ప్రశ్నలు వేస్తే, మరుసటి రోజు నుంచి వారికీ బహిష్కరణ శిరచ్ఛేదనమే. అలాంటి దరిద్ర పరిస్థితి ఇప్పటికీ కొనసాగుతుండటమే విషాదం.

అంతకుముందు ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సీఎం, విపక్ష నేతగా ఉన్నప్పుడు వార్త, ఆంధ్రభూమి, డెక్కన్ క్రానికల్ పత్రికలు టీడీపీ-చంద్రబాబుకి వ్యతిరేకంగా రాసేవి. కానీ ఏ సందర్భంలో కూడా చంద్రబాబు వారిని కనీసం హెచ్చరించిన సందర్భాలు లేవు. వారిని పార్టీ ఆఫీసుకు రావద్దని హెచ్చరికలు జారీ చేసిన సందర్భాలు కూడా లేవు. తమకు వ్యతిరేకంగా రాసినప్పటికీ, ఆ పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులు రాసిన పుస్తకాలు ఆవిష్కరించిన రోజులూ.. ఆ ఎడి టర్లను ఇంటికి పిలిచి గౌరవించిన సందర్భాలూ లేకపోలేదు.

పైగా అసెంబ్లీ ప్రాంగణంలోని సీఎల్పీ ఆఫీసులో ప్రెస్‌మీట్లు జరిగిన సందర్భాల్లో పక్కనే ఉన్న టీడీఎల్పీకి వచ్చి కాంగ్రెస్ వార్తలు కవర్ చేసిన చాలామంది విలేకరులు, ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు భోజనం చేసిన సందర్భాలు కోకొల్లలు. ఇవన్నీ గతం. ప్రస్తుతం ఆ విలువలూ లేవు. ఆ నాయకులున్నా పాత పద్ధతులు పాటించే రోజులూ లేవు. ఎందుకంటే.. ఇప్పుడెవరూ స్వతంత్రులు కాదు కాబట్టి! ఇప్పుడు పార్టీలు-నేతలూ సిలబస్ మార్చేశారు!

కానీ.. ఒకటి మాత్రం నిజం. సాక్షి వచ్చిన తర్వాత మీడియాలో గుత్తాధిపత్యం పోయింది. అంతకుముందు కొన్ని మీడియా సంస్థలు చెప్పిందే నిజమని నమ్మే పరిస్థితి. వాటి మెదళ్లతోనే ఆలోచించే పరిస్థితి. సాక్షి వచ్చిన తర్వాత జనాలకు రెండోవైపు వాదన కూడా వినడం అలవాటయింది. ఫలితంగా.. ఏ పత్రిక-ఏ చానెల్ ఏ పార్టీ కొమ్ముకాస్తున్నాయన్నది జనాలకు తెలిసిపోయింది. సాక్షి రాకతో జరిగిన మేలు అదొక్కటే. విలేకరి కనిపిస్తే మీది ఏ పార్టీ అని అడుగుతున్న దౌర్భాగ్యం!

ఏమాటకామాట. సాక్షి వచ్చిన తర్వాతనే, జర్నలిస్టుల వేతనాలు ఇబ్బడిముబ్బడిగా పెరిగిన మాట నిజం. అంతకుముందు వారి జీతాలు దారుణాతి దారుణంగా ఉండేవి. దానితో మోతుబరి మీడియా సంస్థలు కూడా, జర్నలిస్టులకు జీతాలు పెంచడం అనివార్యమయింది. ఈ ఒక్క విషయంలో మాత్రం జర్నలిస్టులు సాక్షికి రుణపడి ఉండాలి. సాక్షి వచ్చి ఉండకపోతే జర్నలిస్టులు, ఇంకా జానాబెత్తెడు జీతాలతో జీలతాలు లాగించేవారు. అది వేరే విషయం.

వైఎస్ వివేకానందరెడ్డి సొంత కుటుంబసభ్యుల చేతులో హత్యకు గురైతే.. దానిని 'నారాసుర రక్త చరిత్ర' అని రాసిన సాక్షి బరితెగింపు చూసి జర్నలిజం ఉలిక్కిపడింది. నిజానికి అంత దారుణమైన రాతలు గతంలో ఎవరూ చూసి ఉండరు. చివరకు వివేకా హత్యలో ఎవరి హస్తాలున్నాయన్నది.. ఆయన కూరుతు డాక్టర్ సునీత, అన్న బిడ్డ షర్మిల




బహిరంగంగానే వెల్లడించారు. అది వేరే విషయం. చివరాఖరకు అందులో పనిచేసే పాత్రికేయులను సైతం, పార్టీ కార్యకర్తల్లాగా మలిచిన వైనం మరీ దారుణం. తర్వాత అదే పనిని సాక్షి ప్రత్యర్థి మీడియా కూడా ప్రారంభించింది. ఇవన్నీ ఎవరూ చెప్పనవసరం లేని కఠోర వాస్తవాలు.

అధికారంలోకి వచ్చిన తర్వాత సాక్షిలో పనిచేసే జర్నలిస్టులకు, వైసీపీకి కొమ్ముకాసిన జర్నలిస్టులకు సర్కారీ పదవులిచ్చి, జనం డబ్బును పప్పు బెల్లాల్లా దోచిపెట్టిన వైనం దాచినా దాగని నిజం. అలాంటి ధైర్యం చేసేందుకు టీడీపీకి కొన్ని వందల ఏళ్లు పట్టవచ్చు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఓ పత్రికకు సమాచారశాఖ నిధులు అప్పనంగా దోచిపెట్టినట్లే.. తాను కూడా అదే పద్ధతిలో సాక్షికి దోచిపెట్టానని, ఇటీవల సమాచారశాఖ మాజీ బాసు విజయకుమార్‌రెడ్డి నిర్భయంగా సీఐడీకి చెప్పారట. దీన్నిబట్టి మీడియా సంస్థలు సమాచారశాఖ నిధులను ఎంత నిర్లజ్జగా భోంచేస్తున్నారో సుస్పష్టం.

ఇప్పుడు అధికారం పోయిన వైసీపీ. సాక్షి ద్వారా కూటమి సర్కారును అప్రతిష్ఠపాలు చేస్తూనే ఉంది. అది సహజం. ఎందుకంటే అది దాని బాధ్యత కాబట్టి! కానీ జరగని విషయాలను కూడా జరిగిందన్న అభూత కల్పనలు అల్లుతున్న వైనమే, విమర్శలకు-ఛీత్కారాలకు గురవుతోంది. తాజాగా నల్లగొండ జిల్లాలో జరిగిన ఒక హత్యోదంతమే దీనికి నిదర్శనం. ఒక హత్యను రెండు రకాలుగా రాసిన సాక్షి పత్రిక.. దాని యజమాని జగన్ ఇంకా విలువలు, విశ్వసనీయత, వంకాయలంటూ నీతిసూత్రాలు వల్లించడమే అనైతికం.

'సాగర్‌లో కిడ్నాపయిన వ్యక్తి హత్య' అని తెలంగాణ నల్లగొండ జిల్లా ఎడిషన్‌లో ఒక వార్త సాక్షిలో దర్శనమిచ్చింది. ఆ వార్త సారాంశం ఏమిటంటే... పల్నాడు జిల్లా మాచర్ల మండలం పశువేముల గ్రామానికి చెందిన పండ్ల హరిశ్చంద్ర అనే వ్యక్తిని, పాత కక్షల కారణంగా సొంత అల్లుడు బెజవాడ బ్రహ్మం, నాగార్జున సాగర్ హిల్‌కాలనీలో కిడ్నాప్ చేసి.. మామ హరిశ్చంద్ర సొంత గ్రామమైన పశువేములలోని ఆయన సొంత పొలంలోనే హత్య చేశాడు. తర్వాత తానే తన మామ హరిశ్చంద్రను హత్య చేశానని అల్లుడు బ్రహ్మం పోలీసు విచారణలో అంగీకరించాడు. ఇదీ క్లుప్తంగా ఆ వార్త సారాంశం. ఇదంతా సాక్షి తెలంగాణ ఎడిషన్‌లో అచ్చేసిన వార్తనే.

సీన్ కట్ చేస్తే.. అదే వార్తను.. అదే సాక్షి ఏపీ ఎడిషన్‌లో 'పింఛన్ కోసం వస్తే పాశవికంగా హత్య' పేరుతో, తెలంగాణ ఎడిషన్‌కు భిన్నంగా రాసింది. ఆ వార్త సారాంశం ఏమిటంటే.. హరిశ్చంద్ర అనే వ్యక్తి పశువేములలో వైసీపీ నాయకుడట. కూటమి అధికారంలోకి రాగానే టీడీపీ నేతల వేధింపులకు తాళలేక, నల్లగొండ జిల్లాలో తలదాచుకుని, నెలనెలా పెన్షన్ కోసం మాత్రం వచ్చేవాడట. ఇటీవల పెన్షన్ కోసం వచ్చిన హరిశ్చంద్రను టీడీపీ నేతలు కిడ్నాప్ చేసి, పాశవికంగా హత్య చేశారని ఇదే సాక్షి తన కథనంలో రాసింది. ఈ హత్య వార్త తెలిసిన మాచర్ల వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హుటాహుటిన హరిశ్చంద్ర కుటుంబాన్ని పరామర్శించారు. రాష్ట్రంలో వైసీపీ కార్యకర్తలకు ప్రాణరక్షణ లేకుండా పోయిందని టన్నుల కొద్దీ కన్నీరు కార్చారు. ఇదీ.. సాక్షిలో ఒక హత్యపై రాసిన రెండు భిన్న కథనాలు!

మరి ఇందులో తెలంగాణ సాక్షి రాసింది నిజమా? ఆంధ్రా సాక్షి రాసింది నిజమా? అంటే రాష్ట్రాల వారీగా కథనాలు మారుతుంటాయా? అన్నదే ప్రశ్న. పాఠకుల అదృష్టవశాత్తూ హతుడి పేరు మార్చలేదు. సంతోషం. ఒకవేళ ఎవరైనా తిక్కశంకరయ్య.. తాను రెండు రాష్ట్రాల్లో ఈ హత్యకు సంబంధించి వచ్చిన కథనాన్ని చదివి గందరగోళానికి గురయ్యానని, తాను మానసిక వేదన కమ్ మోసానికి గురయ్యాను కాబట్టి.. తనను మోసం చేసిన సాక్షి పై చర్యలు తీసుకోవాలని కోర్టుకెక్కినా వింతేమీ ఉండదు.

నిజానికి రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత గత కొద్ది నెలల నుంచి సాక్షి వైపు చూసే పాఠకుల సంఖ్య పెరిగింది. సబ్‌స్క్రైబర్లను పక్కనపెడతే..పాన్‌డబ్బాల్లో లూజ్ సేల్స్ బాగా పెరిగినమాట నిజం. టీడీపీ అగ్రనేతలు సహా, మంత్రుల చాంబర్లలో కూడా సాక్షి దర్శనమిస్తోంది. సాక్షిని చదవద్దని పైకి చెబుతున్న టీడీపీ నేతలే ఆ పత్రికను ఆసాంతం చదువుతున్న వాస్తవం. చాలామంది ఎమ్మెల్యేలు, మంత్రులు సాక్షి రిపోర్టర్లతో సత్సంబంధాలు నెరుపుతున్నారు. ఈ పరిస్థితిలో ఇలాంటి విలువ-విశ్వసనీయత లేని వార్తలు వండివారిస్తే, ఇక సాక్షిని నమ్మేదెవరు?

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 08, ఏప్రిల్ 2025



# సీఎంఓ సహా అధికారుల బదిలీలు?

- బదిలీలు భారీగానా? పరిమితమా?
- సీఎంఓ కీలక అధికారి పనితీరుపై సీఎం అసంతృప్తి?
- ఆయన పనితీరు వల్ల మైలేజీ రావడం లేదన్న భావన?
- ఉత్తరాంధ్రలో ఒకే కులానికి ప్రోత్సాహమంటూ ఇతర బీసీ కులాల అసంతృప్తి?
- తనకు పోటీ వచ్చే అధికారులపై నిఘా వేస్తున్నారంటూ చర్చ
- సీఎంఓలో వివాదాస్పద మరో అధికారికీ బదిలీ తప్పదా?
- సీఎంఓ కీలక అధికారిగా ముఖేష్‌కుమార్ మీనా?
- ప్రద్యుమ్న స్థానంలో యువరాజ్?
- శిశోడియా అగ్రికల్చర్, కృష్ణబాబును రెవిన్యూకు సిఫార్సు చేసిన సీఎంఓ కీలక అధికారి?
- ఢిల్లీ వైపు కార్తికేయ మిశ్రా, సురేష్‌కుమార్ చూపు?
- దాదాపు 25 మంది ఐఏఎస్‌లకు స్థాన చలనం?
- పల్నాడు, బాపట్ల, కడప, అనకాపల్లి, కాకినాడ, విజయనగరం,
- అనంతపురం, ఏలూరు, రాజమండ్రి కలెక్టర్లకూ స్థానచలనం?
- గుంటూరు కలెక్టర్‌గా చెరుకూరి శ్రీధర్?
- పదిమంది వరకూ ఐపిఎస్‌ల బదిలీలు?
- గుంటూరు రేంజ్ ఐజీగా రాజశేఖర్‌బాబు?
- విశాఖ ఐజీగా సర్వశ్రేష్ఠ త్రిపాఠీ?






(మార్తి సుబ్రహ్మణ్యం)

సీఎంఓ సహా భారీ స్థాయిలో ఐఏఎస్, ఐపిఎస్‌ల బదిలీలకు రంగం సిద్ధమవుతోంది. సీఎంఓ కీలక అధికారి, మరో ఐఏఎస్ బదిలీ ఖాయమన్న ప్రచారం జరుగుతోంది. అదేవిధంగా 10 నుంచి 15 మంది జిల్లా కలెక్టర్లు, 6 నుంచి 10 మంది ఐపిఎస్ అధికారుల బదిలీ కూడా ఉంటుందని తెలుస్తోంది. ఈ వారం చివరలో దీనికి సంబంధించి ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉందన్నది సచివాలయ వర్గాల సమాచారం.

అయితే ఈ విషయంలో భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ అధికారులను తానే నియమించినందున, వారికి ఒక ఏడాది సమయం ఇవ్వకుండా మార్చడమంటే తన నిర్ణయాన్ని తప్పు పట్టే అవకాశం ఉందని సీఎం భావిస్తున్నట్లు ఒక వర్గం కథనం. అందువల్ల సీఎంఓతోపాటు, కొద్దిమందిని పరిమితంగా బదిలీ చేయచ్చన్నది మరో వర్గం కథనం. దీనిపై ఇంకా స్పష్టత రాలేదు.

సీఎంఓలోని ఒక కీలక అధికారి, వివాదాస్పదంగా మారిన మరో ఐఏఎస్ అధికారిని అక్కడి నుంచి తప్పిస్తారన్న ప్రచారం జరుగుతోంది. ఆ కీలక అధికారి పనితీరు వ ల్ల ప్రభుత్వం ఆశించినంత స్థాయిలో మైలేజీ రాకపోగా, ఆయన సూచిస్తున్న అధికారుల జాబితాపై స్వయంగా సీఎం కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారంటున్నారు. గతంలో సతీష్‌చంద్ర తరహా చొరవ, పార్టీని సొంతం చేసుకునే చిత్తశుద్ధి, సమస్యలను పరిష్కరించే నేర్పు, మంత్రులు-అధికారుల సమన్వయంలో చొరవ ఈ అధికారిలో లేవన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

అదీకాక, తనకు పోటీ వచ్చే అధికారులపై నిఘా ఉంచుతున్నారన్న కొత్త చర్చకు తెరలేచింది. ప్రధానంగా ఉత్తరాంధ్రలో తూర్పు కాపు, కళింగ, యాదవ, గవర, మత్స్యకారుల వంటి బీసీలు ఆ అధికారి పని తీరుపై ఫిర్యాదులు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఉత్తరాంధ్రలోని తన కులానికి చెందిన వారినే ప్రోత్సహిస్తున్నారన్నది వారి ప్రధాన ఫిర్యాదు. దాని వల్ల టీడీపీకి మిగిలిన బీసీ కులాలు దూరమవుతాయన్నది వారి ఆందోళన. ముఖ్యంగా తనకు అనుకూలంగా ఉండే వారందరినీ విశాఖకు బదిలీ చేస్తున్నారని, ఓ మంత్రి బంధువుకు ఇటీవల విజిలెన్స్ ఓఎస్డీగా పోస్టింగ్ ఇచ్చారని గుర్తు చేస్తున్నారు. సదరు అధికారిపై ఎన్ని అవినీతి ఆరోపణలున్నా వాటిని పట్టించుకోలేదని చెబుతున్నారు.

ఇక సీఎంఓలోని మరో అధికారిపైనా చాలారోజుల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. జగన్ జమానాలో మంచి పోస్టింగులు అనుభవించిన ఈ అధికారిని, తిరిగి సీఎంఓలోకి తీసుకోవడంపై అప్పట్లోనే విమర్శలు వెల్లువెత్తాయి. తర్వాత వైసీపీకి చెందిన నాయకులకు టిటిడి సిఫార్సు లేఖలు ఇవ్వడం, సోషల్‌మీడియాలో పెద్ద దుమారమే రేగిన విషయం తెలిసిందే. ఆయనను కూడా తప్పిస్తారన్న ప్రచారం జరుగుతోంది.

కాగా జగన్ సీఎంగా ఉన్నప్పుడు జీఏడీ, సీఎంఓలో జమిలి బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ ప్రకాష్ తరహాలోనే.. వివాదరహితుడు, సాత్వికుడయిన అధికారిగా పేరున్న ముఖేష్‌కుమార్ మీనాను, ముద్దాడ రవిచంద్ర స్థానంలో తీసుకుంటారన్న ప్రచారం జరుగుతోంది. అప్పుడు ముద్దాడను ఆయన అమితంగా ఇష్టపడే వైద్య,ఆరోగ్యశాఖకు బదిలీ చేయవచ్చం టున్నారు. ప్రద్యుమ్న స్థానంలో యువరాజ్‌ను తీసుకుంటారని చెబుతున్నారు. నిజానికి యువరాజ్ సీఎంఓలోకి రావాలని చాలాకాలం నుంచి ప్రయత్నిస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.

ఇదిలాఉండగా ప్రస్తుతం సీఎంఓలో ఉన్న యువనేత లోకేష్‌కు అత్యంత సన్నిహితుడైన కార్తికేయ మిశ్రాను, ఢి ల్లీ ఏపీభవన్ ఇన్చార్జిగా నియమిస్తారన్న ప్రచారం జరుగుతోంది. ఒకవేళ అది కుదరకపోతే, ఆయనను ఐటి కార్యదర్శిగా నియమించే అవకాశాలు కూడా లేకపోలేదం టున్నారు. అటు ఎంఏయుడి కార్యదర్శి సురేష‌కుమార్ చాలాకాలం నుంచి, ఢిల్లీకి వెళ్లేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కార్తికేయ మిశ్రాను ఢిల్లీకి పంపించకపోతే, ఆ స్థానంగా సురేష్‌కుమార్‌ను పంపించడం ఖాయమంటున్నారు.

కాగా సీనియర్ ఐఏఎస్ శిశోడియాను వ్యవసాయ శాఖకు, కృష్ణబాబును రెవిన్యూకు పంపించాలని సీఎంఓలోని కీలక అధికారి సిఫార్సు చేసినట్లు అధికార వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే కృష్ణబాబు ఎంఏయుడికి వెళ్లేందుకు ఇష్టపడుతున్నట్లు చెబుతున్నారు. ప్రస్తుతం వైద్యశాఖలో కృష్ణబాబు-మంత్రికి మధ్య సమన్వయం లేదన్న ప్రచారం జరుగుతోంది.ఇదిలాఉండగా దాదాపు 10 మంది ఐపిఎస్‌లను బదిలీ చేయవచ్చన్న ప్రచారం జరుగుతోంది. అందులో భాగంగా విజయవాడ కమిషనర్‌గా ఉన్న రాజశేఖర్‌బాబును గుంటూరు రేంజ్ ఐజీగా.. అక్కడ ఉన్న సర్వశ్రేష్ఠ త్రిపాఠీని విశాఖకు బదిలీ చేయవచ్చంటున్నారు.

అదే సమయంలో కొంతమంది జిల్లా కలెక్టర్లకూ స్థానచలనం ఉండవచ్చంటున్నారు. అందులో భాగంగా పల్నాడు, బాపట్ల, కడప, అనకాపల్లి, కాకినాడ, విజయనగరం, అనంతపురం, ఏలూరు, రాజమండ్రి కలెక్టర్లకూ బదిలీలు ఉండవచ్చంటున్నారు. కొంతమంది మహిళా కలెక్టర్లు ఆశించినంత వేగంగా పనిచేయడం లేదన్న ఫిర్యాదులు వచ్చినట్లు చెబుతున్నారు.

వీరిలో బాపట్ల కలెక్టర్ పనితీరుపై టీడీపీ ఎమ్మెల్యేలే ఫిర్యాదు చేస్తుండటం ప్రస్తావనార్హం. ఇక విజయనగరం జిల్లా కలెక్టర్ పనితీరుపై జిల్లా మంత్రి, అసంతృప్తితో ఉన్నారంటున్నారు. అదీకాక సీఎంఓలోని ఓ కీలక అధికారి కూడా ఆయనపై గుర్రుగా ఉన్నారన్న ప్రచారం అధికారవర్గాల్లో జరుగుతోంది. పల్నాడు జిల్లా కలెక్టర్ పనితీరుపై కూడా, టీడీపీ ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది. కడప కలెక్టర్‌గా ఉన్న చెరుకూరి శ్రీధర్, గుంటూరు జిల్లాకు బదిలీ అవకాశం ఉందంటున్నారు.

ఇక సమాచారశాఖ కమిషన్‌ను కూడా మార్చవచ్చంటున్నారు. ఆయన ఆ పదవి తీసుకున్న తర్వాత, కార్యాలయానికి వచ్చిన సందర్భాలు బహు తక్కువంటున్నారు. కాగా ఎన్టీఆర్, కృష్ణాజిల్లా కలెక్టర్లుగా వచ్చేందుకు ఇద్దరు ఐఏఎస్‌లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.



# రొయ్యల చెరువులకు ఫ్రెష్ వాటర్

- అంగీకారం తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- అమెరికా సుంకాలతో ఆక్వా రంగ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- సమస్యకు పరిష్కారం చూపేందుకు భాగస్వాములతో కమిటీ ఏర్పాటు
- ప్రస్తుత సమస్య పరిష్కారం చూపడం, భవిష్యత్ ప్రణాళిక అందించడం కోసం కమిటీ
- 100 కౌంట్ రొయ్యలకు రూ. 220 కన్నా తగ్గించొద్దని కొనుగోలుదారులకు నిర్దేశం
- సచివాలయంలో ఆక్వా రంగ భాగస్వాములతో రెండున్నర గంటల పాటు చర్చలు

**అమరావతి:** అమెరికా సుంకాల కారణంగా నష్టపోతున్న ఆక్వా రంగాన్ని ఆదుకునే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం సచివాలయంలో సమీక్ష చేశారు. రాష్ట్ర జీడీపీలో మత్స్య రంగం కీలకమైన భూమిక పోషిస్తుందని... సుంకాల కారణంగా సంక్షోభం ముంగిట ఉన్న ఆక్వా రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి అన్నారు.

సమస్యకు పరిష్కారం చూపేందుకు భాగస్వాములతో కమిటీ ఏర్పాటు చేద్దామని సీఎం ప్రతిపాదించారు. ప్రస్తుత సమస్యకు పరిష్కారం, భవిష్యత్ కు అవసరమైన ప్రణాళిక రూపొందించేందుకు కమిటీ సూచనలు చేయాలని సిఎం అన్నారు. ఆక్వా రైతులు, ఆక్వా రంగ నిపుణులు, ప్రభుత్వ అధికారులు, భాగస్వాములు, ఎంపెడా ప్రతినిధులు, ఎగుమతి దారులతో కమిటీ ఏర్పాటు చేసి మరింత లోతుగా సమస్యపై చర్చించి పరిష్కారం చూపేందుకు అవసరమైన సూచనలు ఈ కమిటీ చేయనుంది.

ఈ కమిటీ సూచనల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది. అమెరికా ప్రభుత్వ కొత్త సుంకాల కారణంగా ఎపిలో ఆక్వా రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఆక్వా రైతులు, ఆక్వా రంగ భాగస్వాములు, ఎగుమతి దారులు, ప్రభుత్వ అధికారులతో చంద్రబాబు చర్చించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి అభిప్రాయలను తెలుసుకున్నారు. సమస్యను పరిష్కరించడానికి ఉన్న అవకాశాలపై వారితో మాట్లాడారు. ఆక్వా సాగులో 3 లక్షల మంది రైతులు ఉన్నారని... అలాగే, ఈ రంగం పై ప్రత్యక్షంగా, పరోక్షంగా మరో 50 లక్షల మంది ఆధారపడి ఉన్నారని వివరించారు.

ఇప్పటికే అనేక సమస్యలతో కుదేలవుతున్న ఆక్వా రంగానికి కొత్త సుంకాలు మరింత నష్టం చేస్తాయని రైతులు, ఎగుమతి దారులు తెలిపారు. ఈక్విడార్ వంటి దేశాలు అనుసరిస్తున్న విధానాలపై చర్చించారు. అమెరికాతో కేంద్ర ప్రభుత్వం సత్వర సంప్రదింపులు జరిపేలా కేంద్రంతో మాట్లాడనున్నారు.

## అనూహ్య సమస్య... మద్దతుగా ఉంటాం


ఆక్వా రంగానికి ఇప్పుడు వచ్చింది ఊహించని, అనూహ్య సమస్య అని...దీనికి భయపడిపోకుండా...అంతా కలిసి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేద్దామని ముఖ్యమంత్రి అన్నారు. సమన్వయంతో ఉంటేనే ఆక్వా రంగం ముందుకు సాగుతుందని సిఎం అన్నారు. రైతులకు నమ్మకాన్ని కల్గించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. ఆక్వాకు ఫ్రెష్ వాటర్ ఇవ్వడం వల్ల వైరస్‌లు, వ్యాధులు తగ్గి...పంట నాణ్యత మెరుగుపడుతుందని రైతులు చెప్పగా....దీనికి సిఎం అంగీకారం తెలిపారు. గిట్టుబాటు ధర తగ్గకుండా చూడాలని కోరగా....100 కౌంట్ రొయ్యలకు రూ.220 ధరకు కొనుగోలు చేయాలని వ్యాపారులకు నిర్దేశించారు. దీనికి వ్యాపారులు కూడా సహకరించాలని అన్నారు. సౌత్ కొరియా, యూరోపియన్ యూనియన్ వంటి దేశాలతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకోవడం వల్ల ఫలితాలు ఉంటాయని ఎగుమతి దారులు చెప్పగా... ఈ విషయంపై కేంద్రంతో మాట్లాడతామని సిఎం అన్నారు.

ఇప్పటికే లేఖ ద్వారా కేంద్రం దృష్టికి తెచ్చామని... కేంద్రంతో సంప్రదింపులు జరుపుతామని అన్నారు. ఆక్వాలో భాగస్వాములుగా ఉన్న అన్ని వర్గాలు కలిసి సమిష్టిగా అడుగువేస్తేనే... ఈ రంగం నిలబడుతుందని సిఎం అన్నారు.

# సుపరిపాలన కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సలహా మండలి

- సభ్యులుగా గేట్స్ ఫౌండేషన్, ఐఐటీ సహా వివిధ రంగాల నిపుణులు
- జూన్ 12 కల్లా వాట్సాప్ గవర్నెన్స్ పరిధిలోకి అన్ని సేవలు
- ఆర్టీజీఎస్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు





**అమరావతి:** రాష్ట్రంలో మరింతగా సుపరిపాలన అందించేందుకు ప్రత్యేక సలహా మండలిని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ సలహా మండలిలో గేట్స్ ఫౌండేషన్ నుంచి, అలాగే మద్రాసు ఐఐటీ, ఇతర ప్రతిష్టాత్మక సంస్థలకు చెందిన 10 మంది నిపుణలను సభ్యులుగా నియమించాలన్నారు. ప్రజలకు మరింత మేలు చేసేలా, సుపరిపాలన అందించేందుకు ఇంకా ఏమేమి చేయొచ్చనే దానిపై ఈ సలహా మండలి అధ్యయనం చేసి సూచనలు చేసేలా ఉండాలన్నారు. సోమవారం సచివాలయంలో ఆర్టీజీఎస్‌పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

## వెయ్యికి పైగా సేవలకు అవకాశం

ప్రజలకు ఎలాంటి ప్రభుత్వ సేవలు కావాలన్నా ఆన్‌లైన్, డిజిటల్, వాట్సాప్ గవర్నెన్స్ తదితర సాంకేతిక మార్గాల ద్వారా అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొబైల్ ఫోను ద్వారా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ వినియోగించుకుని ప్రజలు సేవలు పొందేలా అవగాహన కల్పించడంతో పాటు వాట్సప్ గవర్నెన్స్‌ను మరింత విస్తృత పరిచేలా చూడాలన్నారు.

జూన్ 12 కల్లా ప్రభుత్వం డిజిటల్ రూపంలో అందించగలిగే సేవలన్నిటినీ వాట్సాప్ గవర్నెన్స్ పరిధిలోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా ఆర్టీజీఎస్‌లో డేటా అనుసంధాన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మొత్తం 500 సేవలు వరకు వాట్సప్ ద్వారా అందించేందుకు వీలుందని, అయితే ప్రస్తుతం 254 సేవలు వాట్సప్ గవర్నెన్స్ పరిధిలోకి తీసుకువచ్చామని... 1000కి పైగా సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని ఐటీ, ఆర్టీజీఎస్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ ముఖ్యమంత్రికి వివరించారు.

## పర్యాటక ప్రాంతంగా ఓర్వకల్లు డ్రోన్ సిటీ

ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటుకు సంబంధించి మాస్టర్ ప్లాన్ రూపొందించే పనులు జరుగుతున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఓర్వకల్లు దగ్గర ఏర్పాటు చేసే డ్రోన్ సిటీ రాష్ట్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. కేవలం డ్రోన్ సిటీనే కాకుండా ఓర్వకల్లు పరిసర ప్రాంతాల్లో అతిపెద్ద సోలార్ ప్రాజెక్టు వంటి మరిన్ని పర్యాటక ప్రాంతాలు ఉన్నాయన్న ముఖ్యమంత్రి... ఇక్కడ ఆతిథ్య రంగాన్ని అభివృద్ధి చెందేలా పర్యాటకాభివృద్ధి సంస్థ సహకారంతో ఆధునికంగా హోటల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

# జనసేన ఎదిగింది.. ఎన్డీయే నిలబెట్టింది

"ఎక్కడ నెగ్గాలో కాదు – ఎక్కడ తగ్గాలో తెలిసినవాడు గొప్పోడు" అనే విషయం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విషయంలో నిజమైతే.. "ఎక్కడ ఏం మాట్లాడకూడదో అదే మాట్లాడే అతడు నాగబాబు" అనేది ఇటీవల పిఠాపురం నియోజకవర్గం చిత్రాడలో జరిగిన జనసేన 12వ ఆవిర్భావ జయకేతన సభ మరోసారి నిరూపించింది.

ఓటములను చవిచూసినా ప్రజల అభిమానాన్ని చూరగొని ఇచ్చిపుచ్చుకునే స్థాయికి ఎదిగామని, మనం నిలబడ్డాం, నాలుగు





దశాబ్దాల తెలుగుదేశం పార్టీని నిలబెట్టామని సగర్వంగా ప్రకటించారు. నిజానికి ఇందులో అతిశయోక్తి ఉన్నా కొంత నిజం లేక పోలేదు, బీజేపీ–టీడీపీ పార్టీల మధ్య సయోధ్య కుదర్చడంలో కీలక పాత్ర వహించింది, కొన్ని సీట్లు త్యాగం చేసింది పవన్ కళ్యాణ్ అయితే.. ఎన్డీయే కూటమి అద్భుత విజయంలో ప్రధాన పాత్ర తెలుగుదేశం పార్టీదే అనేది కాదనలేని సత్యం.

కూటమి పార్టీల పరస్పర సహకారంతో సాధించిన ఘన విజయాన్ని ఏ ఒక్క పార్టీకో, నాయకునికో ఆపాదించు కోవడం సబబు కూడా కాదు. ఒకపక్క బాధ్యతగా మెలగాలని పవన్ కళ్యాణ్ నిర్దేశించిన అదే సభలో.. 'కడివెడు పాలలో విషం చుక్కలా' అనవసరమైన వివాదాస్పద వ్యాఖ్యలు చేసి, సభాస్ఫూర్తిని పక్కదారి పట్టించి, అత్యంత బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తించారు నాగబాబు.

గతంలో ఎన్డీయే కూటమి విచ్ఛిన్నంలో ప్రధాన పాత్రధారులైన వైకాపా ముసుగు వీరులు, జనసేన, టీడీపి పార్టీలలో ఉన్న ఆవేశ పరులు, శరభలు, అత్యుత్సాహపరులు తిరిగి తమ లాఘవం చూపించడం ప్రారంభించారు. ఫలితంగా పిఠాపురంలో ఇటీవలి నాగబాబు పర్యటనలో జనసేన, టిడిపి శ్రేణుల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రి పదవి ఆశించేవారు, ప్రవర్తించాల్సిన తీరు ఇలా ఉండకూడదని విశ్లేషకుల అభిప్రాయం.

జనసేన పార్టీ అధ్యక్షునిగా పవన్ కళ్యాణ్ గత పదకొండేళ్ళుగా వైరి పక్షాల నుండి అనేక అవమానాలు, వ్యక్తిగత దూషణలు, వ్యక్తిత్వ హననాన్ని అనుభవించారు. 2019లో కమ్యూనిస్టులు, బీఎస్పీ పొత్తులో 137 సీట్లలో పోటీచేసి, 121 సీట్లలో ధరావత్తు కోల్పోయి, కేవలం ఒక్క ఎమ్మెల్యే సీటు మాత్రమే గెలుచుకుని ఘోర పరాజయం పాలైనా, గెలిచిన ఒకే ఒక జనసేన శాసన సభ్యుడు పార్టీ ఫిరాయించి వైకాపాలో చేరినా, కర్మ సిద్ధాంతిలా ఓటమిని జీర్ణించుకుని మొక్కవోని పట్టుదలతో, పార్టీ శ్రేణులలో ఉత్సాహాన్ని నింపి తిరిగి ప్రజాసమస్యలపై పోరాడే విధంగా వారిని కర్తవ్యోన్ముఖులుగా చేయడంలో పవన్ కృతకృత్యులయ్యారు.

ఆవేశం స్థానంలో ఆలోచన పెరిగింది.. పరిణితి వచ్చింది.. వ్యూహరచన పదునెక్కింది. 2019 ఎన్నికలలో ఎన్డీయే పక్షాల మిత్రబేధం వలన జగన్మోహన రెడ్డి అధికారాన్ని చేజిక్కించుకోగలిగారని, తద్వారా రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, ప్రజాస్వామ్య విలువలు, పౌర హక్కులు కాలరాయ బడ్డాయని తెలుసుకున్నారు. తన పార్టీలో కోవర్టు లెవరో గ్రహించి 2022 మార్చి 14న ఇప్పటం గ్రామంలో జరిగిన 9వ జనసేన పార్టీ ఆవిర్భావ సభలో వారిని తీవ్రంగా హెచ్చరించి, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వనని సభాముఖంగా స్పష్టం చేశారు.

తదనంతరం జరిగిన రాజకీయ పరిణామాలలో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించింది. నిజానికి పొత్తు తెలుగుదేశం పార్టీకి ఎంత అవసరమో.. అంతకన్నా ఎక్కువ అవసరం జనసేనకు ఉంది. తన నలభై మూడేళ్ళ రాజకీయ ప్రస్థానంలో తెలుగుదేశం పార్టీ అనేక ఆటుపోట్లను, సంక్షోభాలను, నిర్బంధాలను చవిచూసింది. వైఎస్సార్ హయాంలో జరిగిన హత్యాకాండకు వందలాది మంది నాయకులు బలైనా, కార్యకర్తల బలంతో తిరిగి నిలబడగలిగింది.

ఇక జనసేన విషయానికి వస్తే.. 2024 ఎన్నికలలో పరాజయం పాలైతే , పార్టీ మనుగడే ప్రశ్నార్థకం అయ్యేది. అటువంటి స్థితి నుండి భవిష్యత్ ప్రణాళికలు రచించి, దిశా నిర్దేశం చేసే సమయం వచ్చిందని పవన్ కళ్యాణ్ ప్రకటించే స్థాయికి పార్టీ ఎదిగిందంటే అది కూటమి ప్రభావమే.

2023 జనవరి 27 నుండి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రను ప్రారంభించడం, రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను అధిగమించి.. అదే సంవత్సరం మార్చి నెలలో, తొమ్మిది ఉమ్మడి జిల్లాల పరిధిలో జరిగిన మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టీడీపీ విజయం సాధించడంతో ప్రమాదాన్ని పసికట్టిన నాటి ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి, అణచివేత ధోరణి అవలంభించడం ప్రారంభించారు. నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుతో సహా, టిడిపి ముఖ్య నాయకులను అరెస్టు చేయడం, పవన్ కళ్యాణ్ పర్యటనను అడ్డుకోవడం ద్వారా ప్రతిపక్షాలను నియంత్రిం చాలని భావించారు.





అటువంటి క్లిష్ట సమయంలో తెలుగుదేశం పార్టీతో పొత్తు ఉంటుందని ఏకపక్షంగా పవన్ కళ్యాణ్ చేసిన వ్యూహాత్మక ప్రకటన, తెలుగుదేశం పార్టీ శ్రేణులకు నైతిక స్థైర్యం కలిగించడమే కాకుండా, జనసేన శ్రేణులకు భవిష్యత్తుపై ఆశను పెంచింది. నిజానికి కొన్ని నియోజకవర్గాల ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తే.. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, వైకాపా నాయకులు ఐదేళ్లపాటు చేసిన అరాచకం, అక్రమ అరెస్టులు, కుల దూషణలు, అహంకార ధోరణి పట్ల ప్రజలలో పెల్లుబికిన నిరసన ఓట్ల రూపంలో ఎన్డీయే కూటమిని గెలిపించింది తప్ప.. మేనిఫెస్టోలు కాదని విశదం అవుతోంది.

ఈ పరిస్థితి తదుపరి సార్వత్రిక ఎన్నికల నాటికి ఉండదు. కూటమి పార్టీల ఐక్యత, పాలనా విధానం, అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలను ప్రభావితం చేస్తాయి. ఆవిర్భావ సభకు అశేష సంఖ్యలో హాజరైన జన సైనికులు, వీర మహిళలు, ప్రజలకు కేవలం నాయకుల ఉపన్యాసాలు వినిపించారు తప్ప.. ఏ విధమైన రాజకీయ చర్చలు, తీర్మానాలు చేయక పోవడం ఒక లోపం. పార్టీ సంస్థాగతంగా బలపడే విధంగా చర్యలు తీసుకోవాలి.

పవన్ కళ్యాణ్ కులం, మతం, ప్రాంతం చూడకుండా.. మూడు వేల మంది ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు, తన స్వంత నిధులు రూ.30 కోట్లు సహాయం చేసినా ఆయనను ఒక సామాజిక వర్గానికే పరిమితం చేసే ప్రయత్నం జరిగింది. దీనికి అడ్డుకట్ట వేయాలంటే పార్టీ పదవులు, ప్రభుత్వ పదవుల పంపకంలో పవన్ కళ్యాణ్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. జనసేన శాసన సభ్యులు 21 మందిలో 10 మంది కాపు, ముగ్గురు బిసి, ముగ్గురు ఎస్సీ, ఇద్దరు ఎస్టీ, కమ్మ, క్షత్రియ, బ్రాహ్మణ సామాజిక వర్గాలకు చెందినవారు ఒక్కొక్కరు ఉన్నారు.

కానీ మంత్రి వర్గంలో వెనుకబడిన, దళిత వర్గాలకు జనసేన చోటు కల్పించకపోవడం పెద్దలోటు. ఏపార్టీ అయినా పార్టీ, ప్రభుత్వ కూర్పులో సామాజిక సమతుల్యత పాటించడం ప్రాథమిక రాజకీయ బాధ్యత. నూటికి నూరు శాతం స్ట్రైక్ రేటు సాధించామని జనసేన చెప్పుకున్నా.. కూటమి పార్టీల మధ్య నూరు శాతం ఓట్ల బదిలీ జరగడం వల్ల మాత్రమే అది సాధ్యం అయ్యిందనేది సత్యం. ఎదగాల్సిన వారు ఎప్పుడు వాపును చూసి బలం అనుకోరాదు.

పదకొండు సీట్లు మాత్రమే గెలుచుకున్న వైకాపా.. గత ఎన్నికలలో 39.38 శాతం ఓట్లు సాధించిందనేది గుర్తుంచుకోవాలి. గెలుపు అంతా మన ప్రతిభే అనుకొని ఎలా పడితే అలా ప్రవర్తిస్తే ప్రజలు క్షణం కూడా ఆలోచించకుండా, వాళ్ళ అభిప్రాయాలు మార్చుకుంటారనేది ఇటీవల జరిగిన ఎన్నికలు నిరూపించాయనేది గమనించుకోవాలి.

అహంభావాన్ని, అరాచకాన్ని ప్రజలు సహించరని తెలుసుకుని ప్రజల మనసులు గెలుచుకునే విధంగా నాయకులను, కార్యకర్తలను సంసిద్ధం చేయాలి. ఎన్డీయే కూటమి పార్టీల కార్యకర్తల మధ్య సయోధ్య, సుహృద్భావ వాతావరణం ఉంటేనే విజయం సాధించగలమని గుర్తెరిగి వాచాలత్వం ఉన్న వారిని కట్టడి చేయడం అత్యంత ఆవశ్యకం.

- లింగమనేని శివరామ ప్రసాద్
(రాజకీయ, సామాజిక విశ్లేషకులు)
7981320543



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 08, ఏప్రిల్ 2025 ||





గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో ప్రకాశరావు పాలెం గ్రామంలో పలు అభివృద్ధి పనులు మరియు శంఖుస్థాపనలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి.



కర్మక్రతువుల భవనానికి శంకుస్థాపన చేసిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి





## కలెక్టరేట్‌లోని అకౌంటెంట్ అరాచకం!

- ఇంట్లోని బాత్ రూమ్ లు కడగాలని ఆదేశం.. కాదంటే బూతులు తిడుతున్నాడు
- పెద్దిరెడ్డి బావమర్దులు భూ కబ్జా చేస్తే తనపై అక్రమ కేసు
- అర్జీలు స్వీకరించిన మంత్రి కొల్లు రవీంద్ర, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి

మంగళగిరి, మహానాడు:
అన్నమయ్య కలెక్టర్ ఆఫీసులో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న సురేష్ కుమార్ అనే వ్యక్తి హౌస్ కీపింగ్ మహిళలను తన ఇంటి బాత్ రూమ్ లను కడగటానికి రమ్మని.. రాని వారిని పనిలో నుండి తీయిస్తానని ఇష్టానుసారంగా బూతులు తిడుతున్నారని.. రాయచోటికి చెందిన రామచంద్ర అనే వ్యక్తి గ్రీవెన్స్‌లో నేతలు మంత్రి కొల్లు రవీంద్ర, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవిలకు అర్జీ ఇచ్చి అతనిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాడు.

- అంధుడినైన తనకు ఎస్బీఐ బ్యాంకులో కారుణ్య నియామక ఉద్యోగం ఇప్పిస్తానని పెట్ల శ్రీను అనే వ్యక్తి తన వద్ద రూ. 7,60,000 డబ్బులు తీసుకొని మోసం చేశాడని.. అతని వద్ద నుండి తనకు డబ్బులు ఇప్పించి సాయం చేయాలని పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం పడమటి పాలెం గ్రామానికి చెందిన పులపర్తి ఏడుకొండలు విన్నవించుకొన్నాడు.
- ప్రకాశం జిల్లా చంద్రశేఖరపురం మండలం పెద్ద గోగులపల్లి గ్రామానికి చెందిన ఏలూరి చిన్న రాజేంద్ర ప్రసాద్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ ఊరిలో ఉన్న మాజీ వీర్వో, వారి కుమారుడు పునుగుబాటి రవిలు గత ప్రభుత్వంలో ఇనాం భూములు, ప్రభుత్వ భూములు 111 ఎకరాలను ఆక్రమించుకొని అక్రమ పట్టాలు సృష్టించుకున్నారని.. వాటిని రద్దు చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఫిర్యాదు చేశాడు.
- తన ఆస్తిని తన సోదరుడు కూతరు లీజ్ అగ్రిమెంట్ పేరుతో సంతకాలు పెట్టించుకొని దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకుని తనను మోసం చేసిందని.. దయచేసి మోసపూరితంగా జరిగిన రిజిస్ట్రేషన్ ను రద్దు చేసి తన ఆస్తి తనకు దక్కేలా చూడాలని గుంటూరుకు చెందిన అంకా నిర్మల విజ్ఞప్తి చేసింది.
- పెద్దిరెడ్డి బావమర్దులు తమ భూములను ఆక్రమించుకుంటే.. ఎమ్మార్వో ఆఫీసులో అర్జీ పెట్టుకోగా.. అధికారులు వచ్చి కొలిచి హద్దులు చూపగా.. వైసీపీ నేతలు, సాక్షి విలేకరి రమణ వచ్చి తమపై దాడి చేశారని.. దీనిపై పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టేందుకు వెళితే వారు పట్టించుకోకపోగా.. తిరిగి తమపైనే తప్పుడు కేసులు పెట్టి బెదిరిస్తున్నారని.. అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలానికి చెందిన కాల్వపల్లి నారా వెంకట రమణ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- ఏరువ దేవేంద్రరెడ్డి అనే వ్యక్తి తన పంటను ఉద్దేశపూర్వకంగా నాశనం చేస్తూ తనకు నష్టం కలిగిస్తున్నాడని.. అంతే కాకుండా అక్రమంగా ఎస్సీ, ఎస్టీ వ్యక్తులతో తనపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నాడని దీనిపై పోలీసులకు చెప్పినా పట్టించుకోవడంలేదని.. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన పల్లా శ్రీనివాసరావు అనే వ్యక్తి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశాడు.
- తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంబాడి ఇందిరానగర్ బీసీ కాలనీకి చెందిన వ్యక్తులు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ కాలనీలోని ఇళ్లు నేషనల్ హైవే 716 విస్తరణలో పోతుంటే గతంలో



శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే అనుచరుడు రమేష్, రెవెన్యూ అధికారులు వచ్చి తమకు ఇచ్చే పరిహారంలో వారికి 50 శాతం పర్సంటేజ్ ఇస్తే తమకు వచ్చే కాంపెన్సేషన్ పెంచి ఇప్పిస్తానన్నారని... దానికి తాము ఒప్పుకోకపోయేసరికి రికార్డులు తారుమారు చేసి తమకు రావాల్సిన పరిహారం అందకుండా చేశారని.. దయ చేసి తమకు న్యాయం చేయాలని వారు అభ్యర్థించారు.

- వైసీపీ వ్యక్తి చింతల శ్రీనివాసరావు తన భూమిని కబ్జా చేసి ఇతరులకు విక్రయించారని.. వారు తన స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని.. దయ చేసి దీనిపై విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలని పల్నాడు జిల్లా కారెంపూడి మండలానికి చెందిన మంద రాణి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేసింది.
- ఎన్టీఆర్ జిల్లా, నిడమానూరుకు చెందిన వల్లభనేని నందిని గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేస్తూ.. తన కూతరుకు విదేశాల్లో చదువుకునేందుకు సాయం చేస్తానని నమ్మించి అక్కడ కాలేజీ ఫీజుల పేరుతో తమ వద్ద రూ. 13 లక్షలు డబ్బులు తీసుకొని కె. భవాని, శ్రీధర్ లు తమను మోసం చేశారని వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.






## లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు!

**-వసంత, రహీం, తాడేపల్లి.**

తాడేపల్లి పోలీస్ స్టేషన్ వెనుక 2008నుంచి ఇల్లుకట్టుకుని ఉంటున్నాం. 16 ఏళ్ళుగా ఎందరో నాయకులను పట్టాల గురించి అడిగినా పట్టించుకోలేదు. ఎన్నికల ముందుకు ఇచ్చిన హామీ ప్రకారం లోకేష్ పట్టా ఇచ్చా మాటనెరవేర్చుకున్నారు. పార్టీ భేదాలు లేకుండా అర్హులైన వారందరికీ పట్టాలు అందజేస్తున్నారు. యువకుడైన లోకేష్ లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న తపన, పట్టుదల కన్పిస్తోంది. లోకేష్ లాంటి నాయకుడు మంగళగిరి ఎమ్మెల్యే కావడం ఆనందంగా ఉంది. లోకేష్ మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతారు, మాకు ఎటువంటి సందేహం లేదు.

=======

## లోకేష్ మా ఇంటిబిడ్డలా భావిస్తున్నాం!

**-ఎస్ కె సైదులు, సర్దార్ బీ, పద్మశాలి బజార్, తాడేపల్లి**

లోకేష్ మాపై చూపుతున్న శ్రద్ధ చూస్తే కళ్లవెంట నీళ్లు తిరుగుతున్నాయి. 37 ఏళ్ళుగా పట్టాల కోసం ఎదురుచూస్తున్నాం. పదినెలల్లోనే ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. లోకేష్ ను మా ఇంటి బిడ్డలా భావిస్తున్నాం. మాకు ఇద్దరు బిడ్డలు. ఇప్పటివరకు పట్టా లేకపోవడంతో ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయలేకపోతున్నాం. ఇప్పుడు పట్టా ఇవ్వడంతో మాకు ధైర్యం వచ్చింది. గతంలో మాటలు చెప్పినవారే కానీ పట్టించుకున్న వారు లేరు. మహిళల స్వయం ఉపాధిపై శ్రద్ధ వహిస్తున్నారు. ఆడపిల్లలకు కుట్టుశిక్షణ ఇచ్చి, మిషన్లు అందజేస్తున్నారు. లోకేష్ లాంటి వ్యక్తి మా ఎమ్మెల్యేగా రావడం అదృష్టంగా భావిస్తున్నాం.

========

## లోకేష్ చేసిన సాయం మాటల్లో చెప్పలేం

**-జంజనం పార్వతి, లక్ష్మణరావు, పద్మశాలి బజార్, తాడేపల్లి.**

తాడేపల్లి పద్మశాలి బజార్‌లో 35ఏళ్లుగా నివాసం ఉంటున్నాం. ఇప్పటివరకు మేం ఉంటున్న ఇంటికి సంబంధించి మావద్ద ఎటువంటి కాగితం లేదు. లోకేష్ చేసిన చేసిన సాయాన్ని మాటల్లో చెప్పలేకపోతున్నాం. గతంలో ఎంతమంది చుట్టూ తిరిగినా పట్టించుకున్న నాథుడు లేడు. చాలా సంతోషంగా ఉంది. లోకేష్ మంగళగిరి ఎమ్మెల్యేగా వచ్చాక ఎంతో మార్పు కన్పిస్తోంది. పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. కొండ ప్రాంతంలో ఉండటంతో మాకు తాగునీటి సమస్య ఉంది, కుళాయిలు కావాలని అడిగాం. ఆ సమస్యను కూడా త్వరలో పరిష్కరిస్తానని లోకేష్ హామీ ఇచ్చారు. మళ్లీ ఆయనే ఎమ్మెల్యే కావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాం.

==============

## లోకేష్ వచ్చాక సమస్యలన్నీ పరిష్కరిస్తున్నారు

**-చొక్కా ఆరోగ్యమేరి, కొలనుకొండ.**

నారా లోకేష్ మంగళగిరి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాక దీర్ఘకాలిక సమస్యలన్నీ పరిష్కరిస్తున్నారు. గత 19ఏళ్లుగా మేం ఎదురు చూస్తున్న పట్టాల సమస్య పరిష్కరించారు. దీర్ఘకాలంగా తమ ప్రాంతవాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను 10నెలల్లోనే పరిష్కరించారు. పారిశుద్ధ్యం ఎంతో మెరుగుపడింది. మా గ్రామంలో సైడ్ కాల్వలు నిర్మించాల్సి ఉంది. అవి కూడా త్వరలోనే నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గతంలో నాయకులు మాటలు చెప్పి తర్వాత పట్టించుకునే వారు కాదు. లోకేష్ ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తున్నారు. ఆయన నేతృత్వంలో మంగళగిరి నియోజకవర్గం దేశంలో నెం.1గా నిలుస్తుందని నమ్ముతున్నాం.

## కుటుంబసభ్యుడిలా మాపై శ్రద్ధ వహిస్తున్నారు

**-జాలాది వాసంతి, కొలనుకొండ**

నారా లోకేష్ మంగళగిరి శాసనసభ్యుడిగా వచ్చిన తర్వాత దీర్ఘకాలిక సమస్యలన్నీ పరిష్కరిస్తున్నారు. 16ఏళ్లుగా మేం పట్టాలకోసం ఎదురుచూస్తున్నాం. కుటుంబసభ్యుడిలా ప్రత్యేక శ్రద్ధ వహించి మా సమస్యను పరిష్కరించారు. పార్టీలతో సంబంధం లేకుండా మా ప్రాంతంలో ఉంటున్న వారందరికీ పట్టాలు ఇచ్చారు. గతంలో పనిచేసిన వాళ్లెవరూ ఈవిధంగా చేయలేదు. ఎన్నికలకు ముందు, తర్వాత కూడా మావద్దకు వచ్చి సమస్యలు తెలుసుకుంటున్నారు. మళ్లీ లోకేషే మా శాసన సభ్యుడిగా రావాలని కోరుకుంటున్నాం.




## 40 ఏళ్ల కల నెరవేర్చారు!

**- రామినేని సంధ్య, కనకాల భవానీ, ఉండవల్లి**



ఉండవల్లి కొంతప్రాంతంలో నివసిస్తున్న మా కుటుంబాలు 40 ఏళ్లుగా పట్టాల కోసం ఎదురుచూస్తున్నాయి. మేం నివసించే ప్రాంతంలో పట్టాలు కావాలన్నది చిన్నప్పటి నుంచి మా పెద్దల కల. లోకేష్ బాబు మా చిరకాల కోరిక నెరవేర్చారు. 40ఏళ్ల కలను లోకేష్ 10 నెలల్లో నెరవేర్చారు. మాకు నోట మాటరావడం లేదు. గతంలో ప్రజాప్రతినిధులను పట్టాలు అడిగితే కొంత ప్రాంతంలో సాధ్యం కాదని చెప్పారు. లోకేష్ అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించారు. మాకు స్వయం ఉపాధి కోసం స్త్రీశక్తి పథకం ద్వారా కుట్టు శిక్షణ ఇచ్చి మిషన్లు కూడా అందజేశారు. అన్నివిధాలా లోకేషన్న మాకు అండగా నిలుస్తున్నారు. లోకేష్ లాంటి వ్యక్తి మా ఎమ్మెల్యే కావడం గర్వంగా ఉంది.

### గతంలో పొక్లయినర్లు పంపారు... లోకేష్ బాబు ధైర్యాన్నిచ్చారు

**-దాసరి వెంకాయమ్మ, లచ్చి అనూష, నాగమల్లేశ్వరి, ఇప్పటం.**

గతంలో మా ఊరిలో రోడ్డు విస్తరణ పేరుతో పొక్లయినర్లు తెచ్చి కొందరి ఇళ్లు కూల్చేశారు. ఎప్పుడు ఎవరి ఇళ్లపైకి పొక్లయినర్లు వస్తాయోనని భయంగా జీవించేవాళ్లం. ఎన్నికలకు ముందు రచ్చబండలో ఇచ్చిన వాగ్దానం మేరకు లోకేష్ బాబు మా ఇళ్లకు పట్టాలు ఇచ్చారు. ఇప్పుడు మాకు ఎటువంటి భయం లేదు. లోకేష్ బాబు ఉన్నారన్న ధైర్యం వచ్చింది. ఇప్పుడు మాకు ఎంతో ఆనందంగా ఉంది. పట్టాల కోసం 30 ఏళ్లుగా ఎన్నో కష్టాలు పడ్డాం. ఎంతోమంది నాయకుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగినా ప్రయోజనం లేకపోయింది. లోకేష్ బాబు మాట ఇవ్వడమేగాక బట్టలుపెట్టి మరీ మాకు పట్టాలిచ్చారు. నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న లోకేష్ మళ్లీమళ్లీ మా ఎమ్మెల్యేగా ఉండాలని కోరుకుంటున్నాం. మా చిరకాల కోరిక నెరవేర్చి మాకు అండగా నిలిచిన లోకేష్ బాబుకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం.

## నర్సీపట్నంలో మట్టిరోడ్లకు గుడ్‌బై!

- 12 కొత్త రోడ్ల పనులకు శంకుస్థాపన
- స్పీకర్ సతీమణి పద్మావతి వెల్లడి

నర్సీపట్నం, మహానాడు:
మున్సిపాలిటీ పరిధిలోని గచ్చపు వీధి 26వ వార్డు, పీనారిపాలెం 1వ వార్డు, బీసీ కాలనీ 2వ వార్డు, 28వ వార్డులలో మొత్తం 12 అభివృద్ధి పనులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడారు. గత పాలకులు పట్టించుకోని వార్డులను అభివృద్ధి చేస్తున్నాం.. గతంలో పాలకులు మట్టి రోడ్లే మిగిల్చారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల వ్యవధిలోనే 28వ వార్డుకి 1.8 కోటి రూపాయలు, ఒకటి, రెండు వార్డులకు రూ.1.50 కోట్లతో ఎనిమిది పనులు కేటాయించింది. మట్టిరోడ్లకు బదులుగా అన్ని సీసీ రోడ్లు, డ్రైన్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.

పద్మావతి మాట్లాడుతూ 26వ వార్డు కౌన్సిలర్‌గా గత నాలుగేళ్లలో వీధి లైట్ వేసే స్థితి లేకపోయింది. సొంత నిధులతో కొంత అభివృద్ధి చేశాం. చివరకు స్పీకర్ సహకారంతో రూ.40 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. మిగిలిన అన్ని పనులు మూడు నెలల్లో పూర్తవుతాయని చెప్పారు.

ఈ కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సిలర్ డబ్బీరు శ్రీకాంత్, ఒకటో వార్డు కౌన్సిలర్ లాలం వరహాలమ్మ, రెండో వార్డు టీడీపీ ఇన్‌ఛార్జి లాలం మురళీకృష్ణ, టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## చెరువు వాగు పోరంబోకు వైసీపీ నేతల ఆక్రమణ!

గుంటూరు, మహానాడు:
కార్పొరేషన్ 27వ డివిజన్ నల్లపాడు గ్రామ ప్రజలు కలెక్టర్‌ని కలిసి చెరువు వాగు పోరంబోకు ఆక్రమణపై ఫిర్యాదు చేశారు.



నల్లపాడు చెరువు వాగును శాలిని డెవలపర్స్ వాళ్ళు అప్రూవల్ గా 2.67 ఎకరాలు.. మిగతా వాగు దాదాపు 5.0 ఎకరాలు ఆక్రమించిన వైసీపీ నేతలు అధికారులతో కుమ్మక్కై వెంచర్లు వేసి ప్లాట్లు అమ్ముతున్నారని వారు ఆరోపించారు.

## ఒక భువనమ్మ.. ఇంకో విజయమ్మ!

- ఇద్దరూ సీఎంల భార్యలే
- కానీ ఇద్దరమ్మల స్వభావాలే వేరు
- పేదల సేవలో భువనమ్మ
- ఎన్టీఆర్ ట్రస్టుతో జనం గుండెలో భువనమ్మ
- ఎవరికీ సాయం చేయని విజయమ్మ

(బాబు)




నేను 15-18ఏళ్లుగా రాజకీయాలు ఫాలో అవుతున్నాను.. ఈ 18ఏళ్లలో ఎన్నోసార్లు విజయమ్మ గారి గురించి వార్తల్లో విన్నాను.. అన్ని వార్తల్లో పులివెందులలో నాకు ఓటు వెయ్యండి, ముఖ్యమంత్రిగా నా కొడుక్కి ఓటు వెయ్యండి, తెలంగాణలో నా కూతురిని సీఎం చెయ్యండి అని ప్రజలను అడుక్కోడమే కానీ.. ఈవిడ ప్రజలకు సాయం చేసిన వార్త నేను ఇప్పటి వరకు నా కళ్ళతో చూడలేదు, చెవులతో వినలేదు. అంటే ప్రజలకు ఈవిడ చేసింది ఏమీ లేదు.. అయినా కూడా సీఎంలు అవ్వడం నా కుటుంబ హక్కు కాబట్టి.. మీరంతా నాకు, నా పిల్లలకు ఓట్లు వేసి గెలిపించండి అని సెంటిమెంట్‌తో ఓట్లు అడిగింది. ఇంకోపక్క భువనేశ్వరి.. ఆమె గురించి ఈ 18ఏళ్లలో వార్తల్లో చూసింది చాలా చాలా తక్కువ. చంద్రబాబు గారు సీఎంగా ఉన్నప్పుడు సతీ సమేతంగా గుడులలో పట్టు వస్త్రాలు సమర్పించాలి కాబట్టి, ఆ సమయంలో చూడటం తప్ప, రాజకీయాల్లో ఆమెను ఎప్పుడూ చూడలేదు.

ఇక ప్రజలకు తను చేసిన సేవా కార్యక్రమాలు అన్నీ ఇన్నీ కావు. 26ఏళ్ల క్రితం.. అంటే తన తండ్రి మరణించిన తర్వాత, తండ్రి పేరుతో NTR మెమోరియల్ ట్రస్ట్" ను స్థాపించారు.. ఆ ట్రస్ట్ ద్వారా ఎంతోమంది పేదలకు సాయం అందించారు..

1. కృష్ణాజిల్లా చల్లపల్లిలో NTR మోడల్ స్కూల్‌ను స్థాపించి అందులో వేలమంది అనాథ పిల్లలను ఉచితంగా చదిస్తున్నారు.
2. ప్రతిభ కలిగిన విద్యార్థులకు ట్రస్ట్ ద్వారా స్కాలర్ షిప్స్ అందిస్తూ 4,193 మంది పేద విద్యార్థులకు 3.44కోట్ల ఆర్థిక సాయం అందించారు.
3. బాలికల విద్యను ప్రోత్సహించాలని ప్రతి ఏటా 50మంది ప్రతిభ కలిగిన విద్యార్థులను ఎంపిక చేసి ఇప్పటివరకు 1.93కోట్లు స్కాలర్ షిప్ రూపంలో అందించారు.
4. NTR మెమోరియల్ ట్రస్ట్ ద్వారా 1,617మంది విద్యార్థులను కాలేజీలలో చదివిస్తున్నారు.
5. రెండు తెలుగు రాష్ట్రాల్లో 3 స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ స్థాపించి 7,345 యువతీ యువకులకు శిక్షణ ఇప్పించి వారిలో 2,500 మందికి ఉద్యోగాలు ఇప్పించారు.
6. జాబ్ మేళాలు నిర్వహించి మరో 4,000 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించారు.
7. గత 26సంవత్సరాలలో 11,372 ఆరోగ్య శిబిరాలు నిర్వహించి 19,07,443 మంది ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు.
8. రక్త నిధి కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 83,582 యూనిట్ల రక్తాన్ని




సేకరించి.. అందులో 20,045 యూనిట్ల రక్తాన్ని తలసేమియా వ్యాధి బాధితులకు, 55,048 యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు అత్యవసర సేవల నిమిత్తం అందించారు.
9. ప్రజలకు సురక్షిత మంచినీరు అందించాలని రెండు తెలుగు రాష్ట్రాల్లో.. 3 క్లస్టర్ మోడల్ ఆర్వో ప్లాంట్లను, 42ఇండివిడ్యువల్ ప్లాంట్లను నెలకొల్పి తాగు నీరు అందిస్తున్నారు.
10. NTR మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ప్రకృత్తి విపత్తులు సంభవించిన సమయాల్లో ఇప్పటివరకు 20లక్షల మందికి సాయం అందించారు.
11. 2013లో ఉత్తరాఖండ్‌లో వరదలు వచ్చినప్పుడు 500మంది తెలుగు వారిని ప్రత్యేక విమానాల ద్వారా రాష్ట్రానికి చేర్చారు.
12. 2014లో హుదూద్ తుఫాన్ వచ్చినప్పుడు 50,000మంది బాధితులకుమందులు, ఆహారం, మజ్జిగ, పాలు, త్రాగునీరు అందించారు.
13. 2016లో హైదరాబాద్‌లో వరదలు వచ్చినప్పుడు 10బస్తీలలోని 5,000మంది పేదలకు సాయం అందించారు.
14. 2009లో కర్నూల్, మహబూబ్ నగర్‌లో వరదలు వచ్చినప్పుడు 54వైద్య బృందాల ద్వారా శిబిరాలు నిర్వహించి, 15కోట్ల విలువైన మందులు, వస్త్రాలు, దుప్పట్లను వరద బాధితులకు పంపిణీ చేశారు.
15. 2021లో చిత్తూరు, నెల్లూరు లో భారీ వరదలు వచ్చి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినప్పుడు 50వేల మందికి పైగా వరద బాధితులకు ఆహారం, పాలు, త్రాగు నీరు, దుప్పట్లు, నిత్యావసర సరకులు అందిం చారు. అంతేకాకుండా వరదల్లో మరణించిన 48మంది కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున 48లక్షలు సాయం చేశారు.
16. కరోనా సమయంలో 1,500 మంది కరోనా రోగులకు ఉచితంగా వైద్యం అందించారు.. 2 లక్షల మాస్కులు అందించారు. 29 లక్షల విలువైన మందులు పంపిణీ చేశారు. 1.35కోట్లతో ఏపీ, తెలంగాణలో 3 ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్లను ఏర్పాటు చేశారు.
17. ప్రజారోగ్య సంరక్షణలో భాగంగా అధిక బరువు, కొలెస్ట్రాల్, డయాబెటీస్, రక్తపోటు నియంత్రణకై న్యూట్రిఫుల్ యాప్ ద్వారా న్యూట్రిషనిస్టుల ద్వారా డైట్ ప్లాన్లను, ఆరోగ్య సలహాలను ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది.
18. పేద మధ్య తరగతి ప్రజలకు ఉచిత వైద్యం అందించాలని NTR ట్రస్ట్ సంజీవని పేరుతో, ఏపీలోని అనేక ప్రాంతాల్లో ఉచిత ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చెయ్యడం జరుగుతుంది.

మరి తండ్రి పేరుతో స్థాపించిన ట్రస్ట్ ద్వారా ఇన్ని లక్షల మందికి సేవ చేస్తూ కూడా.. ఒక రాజకీయ నాయకుడి భార్య అయ్యుండీ, ఒక రాజకీయ నాయకుడికి తల్లి అయ్యుండి కూడా.. తన ఒక్కగానొక్క కొడుకు మొదటిసారి ఎన్నికల్లో పోటీ చేసినా కూడా, నా కొడుక్కి ఓటు వెయ్యండి అని అడగలేదు. 40ఏళ్లుగా భర్త రాజకీయాల్లో ఉన్నా కూడా నా భర్తకి ఓటు వెయ్యండి అని ఎప్పుడూ అడగలేదు.

కానీ ఏ తప్పూ చెయ్యని తన భర్తను అకారణంగా, అన్యాయంగా జైల్లో పెడితే తప్పనిసరి పరిస్థితుల్లో నిజం గెలవాలి అని ప్రజల ముందుకు రావలసి వచ్చింది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
5
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 08, ఏప్రిల్ 2025

## 'మనఇల్లు-మన లోకేష్'లో 3వ రోజు 624న మందికి పట్టాలు!

● ప్రాంగణంలో భావోద్వేగంతో పెనుమాక లబ్ధిదారులు

**మంగళగిరి, మహానాడు:** మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా యర్రబాలెం డాన్ బాస్కో స్కూలు ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. 3వరోజున (సోమవారం) మొత్తం 624మందికి మంత్రి లోకేష్ చేతులమీదుగా పట్టాలు అందజేశారు. తాడేపల్లి మండలం కొలనుకొండకు చెందిన 231 మంది, తాడేపల్లి పద్మశాలి బజార్‌కు చెందిన 127మంది, పెనుమాకకు చెందిన 179మంది, ఉండవల్లికి చెందిన 77మంది, ఇప్పటం గ్రామానికి చెందిన 10మందికి లోకేష్ శాశ్వత పట్టాలను అందజేశారు.

తాడేపల్లి మండలం పెనుమాక వాసులకు పట్టాలు అందజేస్తున్న



సమయంలో ఆ ప్రాంతవాసులు భావోద్వేగానికి గురయ్యారు. జై లోకేష్... లాంగ్ లివ్ లోకేష్ అంటూ పెద్దఎత్తున ప్రాంగణంలో నినాదాలు చేశారు. దశాబ్దాలుగా తాము ఎదురుచూస్తున్న పట్టాలను అందించడంతో వారంతా ఆనందంతో పొంగిపోయారు.

## స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి మృతి విచారకరం

● మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి

**సంబేపల్లి, మహానాడు:** అన్నమయ్య జిల్లా సంబేపల్లిలోని యర్రగుంట్ల వద్ద రెండు కార్లు ఢీకొన్న ఘటనలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి మృతి చెందడం బాధాకరం. సమాచారం తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని మంత్రి లోకేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారి ఆత్మకి శాంతి కలగాలని ప్రార్థిస్తూ, కన్నీటి నివాళి అర్పిస్తున్నాను. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని సంబంధిత యంత్రాంగాన్ని కోరుతున్నాను. వారంతా కోలుకుని క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నాన్నట్టు ఆయన పేర్కొన్నారు.

## 13న మంగళగిరిలో వంద పడకల ఆస్పత్రికి శంకుస్థాపన

**మంగళగిరి, మహానాడు:** మంగళగిరి సమీపంలో చిన కాకానిలోని యార్లగడ్డ వెంకన్న చౌదరి ఆంకాలజీ లివింగ్ అండ్ రీసెర్చ్ సెంటర్ ప్రాంగణంలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి ఈ నెల 13న శంకుస్థాపన చేయనున్నారు. స్థానిక శాసన సభ్యుడు, మంత్రి నారా లోకేష్ ఎన్నికల హామీ మేరకు ఈ ఆస్పత్రి నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఈ ఆస్పత్రి నిర్మాణానికి నిర్ణయం తీసుకున్న తర్వాత ప్రతి నియోజకవర్గంలో ఆధునిక వసతులతో వంద పడలక ఆస్పత్రి నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు.

మంగళగిరి ప్రాంతంలో పేద మధ్యతరగతి ప్రజలకు ఈ వంద పడకల ఆస్పత్రి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. 13వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు మంత్రి నారా లోకేష్ ఇక్కడ భూమి పూజ నిర్వహిస్తారని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ అభివృద్ధి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు తెలిపారు. యార్లగడ్డ వెంకన్న చౌదరి ఆంకాలజీ లివింగ్ అండ్ రీసెర్చ్ సెంటర్( అప్పుడు క్యాన్సర్ ఆస్పత్రి)కి ఆనాడు టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా శంకుస్థాపన చేశారు. ఇప్పుడు ఆయన మనవడు నారా లోకేష్ మంత్రిగా శంకుస్థాపన చేయనుండడం విశేషం.

## స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మృతిపై ముఖ్యమంత్రి సంతాపం

**అమరావతి, మహానాడు:**
రోడ్డు ప్రమాదంలో అన్నమయ్య జిల్లా హంద్రీనీవా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుగాలి రమ మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో భాగంగా పీలేరు నుంచి రాయచోటి కలెక్టర్ గ్రీవెన్స్ సెల్‌కు హాజరయ్యేందుకు వెళ్తుండగా సంబేపల్లె మండలం యర్రగుంట్ల దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో రమ తీవ్రంగా గాయపడ్డారు. రాయచోటి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. రమ మృతి దురదృష్టకరమని కుటుంబసభ్యులకు ముఖ్యమంత్రి సానుభూతి తెలిపి, ధైర్యంగా ఉండాలన్నారు. ప్రమాదంలో గాయపడిన మరో నలుగురికి అత్యవసర వైద్య చికిత్సలు అందించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## విశాఖ విమానాశ్రయంలో పవన్‌కు ఘన స్వాగతం

**విశాఖపట్నం, మహానాడు:**
అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విశాఖ విమానాశ్రాయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా డుంబ్రిగూడ మండలం, పోతంగి పంచాయతీ పెదపాడు గ్రామానికి బయలుదేరారు. గిరిజన గ్రామాల అభివృద్ధి నిమిత్తం చేస్తూనే "అడవి తల్లి బాట" కార్యక్రమానికి పెదపాడు గ్రామంలో పవన్ శ్రీకారం చుడతారు. అంతకు ముందు విమానాశ్ర యంలో విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంద్ర ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు, యలమంచిలి శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్, పార్టీ పీఏసీ సభ్యుడు కోన తాతారావు, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారా యణ, పార్టీ నేతలు డాక్టర్ సందీప్ పంచకర్ల, పసుపులేటి ఉషాకిరణ్, బోడపాటి శివదత్, భీశెట్టి వసంత లక్ష్మి, తదితరులు ఘన స్వాగతం పలికారు.





సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్‌లో విజయలక్ష్మి వియాన్ భవన పనులకు సోమవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శంకుస్థాపన చేశారు.



అమరావతిలోని శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్‌లో సోమవారం జరిగిన అదనపు గదుల ప్రారంభోత్సవంలో రాజ్యసభ మాజీ సభ్యుడు కనకమేడల రవీంద్ర, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు.

## రూ. 1534 కోట్ల అంచనాలతో వార్షిక బడ్జెట్ కౌన్సిల్ ఆమోదం

**గుంటూరు, మహానాడు:** నగర పాలక సంస్థ 2025-26 వార్షిక బడ్జెట్ సమావేశం నగర పాలక సంస్థ ఇన్‌ఛార్జి మేయర్ షేక్ సజీలా అధ్యక్షతన సోమవారం జరిగింది. తొలుత ఆదివారం ఇద్వానగర్ లో వీధికుక్క దాడికి గురై మృతి చెందిన బాలుని(ఐజాక్) మృతికి శ్రద్ధాంజలి ఘటిం



చారు. రూ. 1534 కోట్ల అంచనాలతో 2025-26 ఆర్థిక సంవత్సర వార్షిక బడ్జెట్ కౌన్సిల్ ఆమోదించింది. ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో విపులంగా చర్చించి మెజారిటీ సభ్యుల అభిప్రాయంతో బడ్జెట్‌ను ఆమోదించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ, నగరంలో వీధి కుక్కలా నియంత్రణకు పటిష్ట ప్రణాళిక సిద్ధం చేసి, చర్యలు తీసుకుంటామన్నారు.

జంతు ప్రేమికులతో కూడా సమావేశమై వారి సూచనలు కూడా పరిగణలోకి తీసుకొని భవిష్యత్ లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఐజాక్ మృతికి సంతాపం ప్రకటిస్తూ, వారి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలబడాలన్న ఆదేశాల మేరకు రూ. 5 లక్షల చెక్కును అందించామన్నారు. కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ నగర పాలక సంస్థపరిధిలో గుర్తించిన 31,400 వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ, యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ కు స్నేహ వెల్ఫేర్ సొసైటీకి సెంట్రల్ యానిమల్ వెల్ఫేర్ బోర్డు కేటాయించిందన్నారు. అందులో భాగంగా 4 వేలకు పైగా కుక్కలకు సదరు సర్జరీలు చెయదమైనదన్నారు. కాని కొందరు జంతు ప్రేమికుల పేరుతో సర్జరీలు జరగకుండా అడ్డుకుంటున్నారన్నారు. మంగళవారం నుండి నగరంలో తిరిగి ఎ.బి.సి, ర్యాబీస్ వ్యాక్సినేషన్ ప్రారంభిస్తామని, అందుకు ప్రభుత్వం నుండి పశుసంవర్ధక శాఖ వైద్యులను కూడా కేటాయించారన్నారు. సమావేశం అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యుటీ మేయర్ వనమా బాల వజ్ర బాబు, టి.డి.పి ఫ్లోర్ లీడర్ కోవెలమూడి రవీంద్ర, యస్.ఈ నాగమల్లేస్వర రావు, సిటీ ప్లానర్ రాంబాబు, సి.యం.ఓ.హెచ్ డాక్టర్ అమృతం, ఎక్జామినర్ ఆఫ్ అకౌంట్స్ నాగ శ్రీనివాస్, డిప్యుటీ కమిషనర్లు, అధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## మెరుగుపడ్డ ప్రభుత్వాస్పత్రుల పనితీరు!

● ఐ.వి.ఆర్.యస్ సర్వే ఫలితాలను సమీక్షించిన సీఎం చంద్రబాబు

**అమరావతి, మహానాడు:**
గత మూడు నెలల్లో ప్రభుత్వాస్పత్రుల పట్ల పలు అంశాల్లో ప్రజల్లో సానుకూలత మరింతగా బలపడినట్లు తాజా ఐ.వి.ఆర్.యస్ సర్వే వెల్లడించింది. ఈ విషయంలో ఈ ఏడాది



జనవరి 27, ఫిబ్రవరి 7, మార్చ్ 5, తాజాగా ఏప్రిల్ 7న ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రభుత్వాస్పత్రుల పట్ల ప్రజాభిప్రాయంపై ఐ.వి.ఆర్.యస్ సర్వేఫలితాలను సోమవారం సమీక్షించారు.

డి.యమ్.ఇ పర్యవేక్షణలో ఉన్న 32, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ పరిధిలో ఉన్న 242 ప్రభుత్వాస్పత్రులకు సంబంధించి జనవరి నుంచి ఐ.వి.ఆర్.యస్ ద్వారా నాలుగు సార్లు ప్రజాభిప్రాయసేకరణ జరిగింది.

డి.యమ్.ఇ ఆస్పత్రులలో జనవరి సర్వేలో 66 శాతం ప్రజలు డాక్టర్, సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలపగా తాజా సర్వే నాటికి ఈ విషయంలో ప్రజాభిప్రాయం 12.33 శాతం అదనంగా బలపడి సానుకూలత 74.14 శాతానికి పెరిగింది. డాక్టర్ రాసిన మందులు ఇచ్చే అంశంపై సానుకూలత 57 శాతం నుండి 18.65 శాతం పెరిగి తాజాగా 67.63 శాతంగా నమోదు అయింది. జనవరి సర్వేలో ఆస్పత్రుల్లో అవినీతి ఉందన్న ప్రజలు 63 శాతం నుండి 34 శాతానికి పైగా తగ్గగా తాజా సర్వేలో 41.17 శాతం మాత్రమే అవినీతిని గమనించామని వెల్లడించారు.

సెకండరీ ఆసుపత్రులకు సంబంధించి కూడా పై విషయాల్లో సానుకూలత పెరిగింది. డాక్టర్, సిబ్బంది అందుబాటుపై జనవరి సర్వేలో 58 శాతం మాత్రమే సానుకూలంగా స్పందించగా తాజా సర్వే నాటికి అది 27 శాతం పెరిగి 74 శాతం ప్రజలు సానుకూలంగా స్పందించారు. అవినీతిని గమనించమన్నవారి సంఖ్య 61 శాతంనుండి 41 శాతానికి పడిపోయింది. డాక్టర్ రాసిన మందులు ఇస్తున్నరన్నా వారి సంఖ్య 59 శాతం నుండి తాజాగా 79 శాతానికి పెరిగింది.

అయితే డి.యమ్.ఇ, సెకండరీ ఆసుపత్రులలో పారిశుధ్యంపై ప్రజలు పెదవి విరిచారు. డి.యమ్.ఇ ఆసుపత్రులలో పరిశుభ్రత బాగానే ఉందన్నవారు జనవరి సర్వేలో 60 శాతం ఉండగా తాజాగా అది 49 శాతానికి పడిపోయింది. సెకండరీ ఆసుపత్రులకు సంబంధించి ఇది 67 శాతం నుండి 50 శాతానికి పడిపోయింది.

## మే 4 నుంచి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలు

● ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి ఆనం

**బద్వేల్, మహానాడు:**
ఆదిత్య శ్రీవారి ఆశీస్సులతో బ్రహ్మంగారి మఠం పరిధిలో మే 4 నుండి మే 8, 2025 వరకు జరగనున్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన గురుపూజోత్సవ మహోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా బ్రహ్మంగారి మఠంలోని పురోహితులు మంత్రి ఆనం ను ఘనంగా సన్మానించి, శ్రీ బ్రహ్మం చిత్రపటాన్ని అందజేసి ఆశీర్వచనం అందించారు. ఈ మహోత్సవాలను పురస్కరించుకొని వివిధ ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు దాదాపు అయిదు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. అలాగే భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యి అవకాశం ఉండటంతో అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆనం సూచించారు. అదేవిధంగా, బ్రహ్మంగారి మఠ అభివృద్ధి నిమిత్తం రూ. 2.5 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టి, వాటి ప్రారంభోత్సవానికి మంత్రి ఆనంను ఆహ్వానించారు. మఠం అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వం తరఫున ఎల్లవేళలా మద్దతుగా ఉంటుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న బద్వేల్ నియోజకవర్గ సమన్వయ కర్త ఇన్‌ఛార్జి రితేష్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర




యాదవ్, రీజనల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్, కర్నూల్ డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్ , కడప ఏసీ మల్లికార్జున ప్రసాద్, బ్రహ్మంగారి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, తదితర అధికారులకు, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలకు మూలం, గత ప్రభుత్వ అవినీతే!

● మాజీ మంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మహానాడు:**
గత ప్రభుత్వంలో చిలకలూరిపేట నియోజకవర్గంలో జరిగిన అవినీతి, అరాచకాలు, దుర్మార్గాలు, భూ కబ్జాల నుంచే



ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయని, మాజీమంత్రి, శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన నియోజక వర్గస్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయనతోపాటు ఎంపీ లావు కృష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జేసీ సూరజ్ ధనుంజయ్, ఆర్.డి.వో మధులత, డి.ఆర్.వో మురళి మరియు జిల్లా ప్రధాన అధికార యంత్రాంగం హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాశ్వతంగా తామే అధికారంలో ఉంటామన్న అహంకారంతో వైసీపీనేతలు అనేక దారుణాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఎంపీ లావు కృష్ణ దేవరాయలు మాట్లాడుతూ నియోజక వర్గాల వారీగా ప్రజావేదిక నిర్వహించి, ప్రజలకు ఇబ్బం దులు లేకుండా చూడాలని, ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చే సమస్యల్ని అధికారులు వేగంగా పరిష్కరించి వారికి న్యాయం చేయాలనిసూచించారు.

ఇప్పటివరకుజిల్లావ్యాప్తంగా 14,598 ఫిర్యాదుల ప్రజల నుంచి వచ్చాయని, వాటిలో ఎక్కువగా రెవెన్యూ సమస్యలే ఉన్నాయని ఎంపీ తెలిపారు. కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గవ్యాప్తంగా నిర్వ హించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో 300ల అర్జీలు వస్తే, వాటిలో 150కు పైగా రెవెన్యూ (భూసమస్యలు) ఫిర్యా దులే ఉన్నాయని తెలిపారు.



నరసరావుపేట మున్సిపల్ గెస్ట్ హౌస్‌లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం పారిశుద్ధ్య కార్మికులకు ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు దుప్పట్లు పంపిణీ చేశారు.

## కుక్క బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం

● వీధి కుక్కల సంతతి పెరగకుండా పకడ్బందీగా స్టెరిలైజేషన్
● ముందు జాగ్రత్త చర్యలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

**అమరావతి, మహానాడు:** గుంటూరు నగరంలో వీధి కుక్క దాడిలో మృతి చెందిన నాలుగేళ్ల బాలుడు కె ఐజక్ కుటుంబానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.5 లక్షల పరిహారం ప్రకటించారు. సీఎం



ఆదేశాలతో బాలుడి కుటుంబానికి సోమవారం పరిహారం అందించారు. బాలుడి కుటుంబానికి ముఖ్యమంత్రి సానుభూతి తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న వీధి కుక్కల సంతాన నియంత్రణ కోసం నాలుగు నెలల్లో స్టెరిలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 3.43 లక్షల వీధి కుక్కలు ఉండగా, అందులో 2.03 లక్షల కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తయిందని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ముఖ్యమంత్రికి వివరించారు.

వీధి కుక్కల సంఖ్య పెరగకుండా అదుపు చేసేందుకు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల ఖాళీల భర్తీని తక్షణం చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. గుంటూరు తరహా ఘటనలు మళ్లీ తలెత్తకుండా మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

## వాట్సాప్ గ్రూపుల్లోకి పోలీసులు?

మొదటి పేజీ తరువాయి..

'బుజ్జగిస్తారో.. భయపెడతారో.. ఎలా దారిలోకి తెచ్చుకుంటారో తెలియదు. గ్రామాల నుంచి, మండలం, జిల్లా స్థాయి వరకు వాట్సాప్ గ్రూపుల్లో మన సిబ్బంది ఉండాలె. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతున్నదో ఎప్పటికప్పుడు సమాచారం అందించాలె. మీ కష్టానికి తగిన ప్రతిఫలం ఉంటుంది' అంటూ కిందిస్థాయి హోంగార్డు, కానిస్టేబుళ్ల వరకూ ఉన్నతాధికారుల నుంచి స్పష్టమై న ఆదేశాలు వచ్చినట్టు తెలిసింది. ఇప్పటికే స్టేషన్ల పరిధిలోని గ్రామాలపై కానిస్టేబుళ్లు, హోంగార్డులు వాట్సాప్ గ్రూపుల వేటలో నిమగ్నమైనట్టు తెలిసింది.

### 'అన్నా.. మీ గ్రూప్‌లలో యాడ్ చేయండి..'

గ్రామాల నుంచి ఎవరైనా పోలీస్‌స్టేషన్‌కు వస్తే.. 'మీ గ్రామంలో ఎన్ని వాట్సాప్ గ్రూపులు ఉండొచ్చు. పార్టీల గ్రూపులు, ఊరి అభివృద్ధి గ్రూపులు, కులాల వారీగా, మతాల వారీగా, యూత్ గ్రూప్‌లు, ఇంటి పేర్లతో ఉన్న గ్రూపులు, దావత్‌ల గ్రూపులు ఎన్ని ఉన్నాయి? వాటి అడ్మిన్‌లు ఎవరు? కొంచెం వివరాలు చెప్పండన్నా.. వాటిల్లో మమ్మల్ని కూడా యాడ్ చేయండి' అంటూ పోలీసులు బతిమాలుకుంటున్నట్టు తెలిసింది. గ్రామాలు, పట్టణ స్థాయి, రాష్ట్రస్థాయి గ్రూపు ల్లో ఏమేం జరుగుతున్నదో తెలుసుకునే బాధ్యతను ఆయా స్టేషన్ల పరిధిలోని కానిస్టేబుళ్లు, ఇంటెలిజెన్స్ సిబ్బంది, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది భుజాన వేసుకున్నారు. వాట్సాప్ గ్రూపుల్లో త్వరగా చేరడానికి మండలస్థాయి, గ్రామస్థాయిలోని కాంగ్రెస్ నాయకుల సహకారం తీసుకోవాలని పరోక్షంగా ఆదేశాలు ఇచ్చినట్టు తెలిసింది.

### టార్గెట్ 3 లక్షల గ్రూపులు?

తెలంగాణలో 12,848 గ్రామాలు ఉండగా.. వాటికి ఆవాస గ్రామాలు కలిపి 13వేల పైచిలుకు ఉన్నాయి. వీటిల్లో ఒక్కో గ్రామంలో కనీసం విలేజ్ గ్రూపు-1, కులాల వారీగా-8, పార్టీల గ్రూపులు -4, మతాల వారీగా - 2, ఇంటిపేరిట- 5-10, దావత్‌లు, ఎంటర్‌టైన్‌మెంట్-2-5 వరకు మొత్తంగా 20 వాట్సాప్ గ్రూప్‌లున్నాయి.

ఇక నగరాలు, మండలాలు, జిల్లా కేంద్రాల్లోని వార్డుల వారీగా గ్రూపులు, నిరుద్యోగుల గ్రూపులు, విద్యా సమాచారం గ్రూపులు, జర్నలిస్టుల గ్రూపులు, దినపత్రికల గ్రూపులు, ఆఖరికి డ్రంక్ అండ్ డ్రైవ్ గ్రూపులు మొత్తం కలిపితే.. సుమారు 5.50 లక్షల పైగానే ఉంటాయని పోలీసుశాఖ అంచనాకు వచ్చినట్టు సమాచారం.

వీటిల్లో కనీసం 3 లక్షల గ్రూపుల్లోని సమాచారం హెడ్ ఆఫీసుకు వచ్చేలా ఏర్పాట్లు చేయాలని, అవసరమైతే ఇందుకు ప్రత్యేకంగా ఒక నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వ పెద్దలు నిర్దేశించినట్టు తెలిసింది



కడపకి విచ్చేసిన రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ని కడప విమానాశ్రయం నందు మర్యాదపూర్వకంగా కలిసిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

06
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 08, ఏప్రిల్ 2025

# మేం వైసిపికి చెందిన వాళ్లం... అయినా లోకేష్ పట్టా ఇచ్చారు!

**-నల్లపు వెంకటనరసయ్య, పార్వతి, కొలనుకొండ.**

మేం గత 20ఏళ్లుగా కొలనుకొండలో నివాసం ఉంటున్నాం. గతంలో ఎందరో పట్టాలు ఇస్తామని చెప్పారుగానీ పట్టించుకోలేదు. వాస్తవానికి మేం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్లం. మేం అడగకుండానే లోకేష్ మాకు పట్టా ఇచ్చారు. గతంలో పనిచేసిన వాళ్లకు భిన్నంగా మంగళగిరి అభివృద్ధికి లోకేష్ కృషిచేస్తున్నారు. దీర్ఘకాలిక సమస్యను లోకేష్ 10నెలల్లోనే పరిష్కరించడం అభినందనీయం. గత పాలకులకు భిన్నంగా లోకేష్ పనిచేస్తున్నారు. పట్టా అందజేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం.



# నర్సింగ్ విద్యాసంస్థల ప్రక్షాళన అవసరం

- **నూతన హెచ్.పి.సి చైర్మన్‌కు మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచన**

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో నర్సింగ్ విద్యాసంస్థల ఏర్పాటు, వాటి నిర్వహణను నియమాలకనుగుణంగా పూర్తిగా ప్రక్షాళన చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు.. ఈ విషయాలను పర్యవేక్షించే హైపవర్ కమిటీ కొత్త చైర్మన్, మాజీ హైకోర్టు జడ్జి జస్టిస్ యు.దుర్గా ప్రసాదరావుకు మంత్రి ఈ మేరకు సూచించారు. నూతన చైర్మన్ గా ఆదివారం బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ దుర్గాప్రసాదరావు సోమవారం మంత్రితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు పలు విషయాలను చర్చించారు.

నర్సింగ్ విద్యాసంస్థల పర్యవేక్షణ విషయాల్లో పలు లోపాలు తమ దృష్టికి వచ్చాయని మంత్రి వివరించారు. పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగినట్టు ఆరోపణలు వచ్చాయని, వాటికి అడ్డుకట్ట వేయాలని మంత్రి కోరారు. రాష్ట్రంలో దాదాపు 560 విద్యా సంస్థల్లో

ఏడాదికి 30,000 మంది నర్సులు ఉత్తీర్ణులవుతున్నారని, వీరిలో 133 సంస్థలు అనగా మొత్తంలో దాదాపు 25 శాతం 2019-2024 కాలంలో ఏర్పాటయ్యాయని మంత్రి వెల్లడించారు. ఈ సమయంలో భారతీయ నర్సింగ్ కౌన్సిల్ నిబంధనలను ఉల్లంఘించి పేరెంట్ హాస్పిటల్ లేకుండానే 28 సంస్థల స్థాపనకు అనుమతించారని, దీని పరిణామాల పట్ల మంత్రి ఆందోళన వ్యక్తంచేశారు.

గత పది నెలల కాలంలో కూటమి ప్రభుత్వం కేవలం 15 నర్సింగ్ విద్యాసంస్థల ఏర్పాటుకు మాత్రమే లోతైన పరిశీలన అనంతరం అనుమతించదని తెలిపారు. పేరెంట్ హాస్పిటల్ లేకుండా కొత్త సంస్థల ఏర్పాటు కోసం తనపై ఒత్తిడి వచ్చినా అనుమతించడానికి తిరస్కరించినట్టు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

చిరునవ్వుతో రోగులకు సేవలందించాల్సిన నర్సుల పాత్ర ఎంతో



ప్రాముఖ్యత కలిగినదని, అటువంటి నర్సులను తయారు చేసే విద్యా సంస్థల ఏర్పాటు, వాటి నిర్వహణలో అవినీతి, అక్రమాలు చోటుచేసుకుంటే అవాంఛనీయ పరిణామాలు ఎదురవుతాయని, అందువల్ల వాటిని అడ్డుకోవాలని మంత్రి హెచ్.పి.సి. చైర్మన్‌ను కోరారు. ఈ విషయంలో హెచ్.పి.సికి కూటమి ప్రభుత్వం పూర్తి సహకారాన్నందిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.

నర్సింగ్ విద్యాసంస్థలలో నాణ్యమైన విద్యను అందించే దిశగా సరైన పర్యవేక్షణ లోపిస్తోందని, ఈ దిశగా పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. నర్సింగ్ విద్యాసంస్థల ఏర్పాటు వాటి నిర్వహణకు సంబంధించి హెచ్.పి.సి రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్, డీఎంఈల మధ్య సరైన సమన్వయంతో మంచి ఫలితాలు సాధించేలా తగు చర్యలు చేపట్టాలని హెచ్.పి.సి. నూతన చైర్మన్ కు మంత్రి సూచించారు.





# మంగళగిరిలో హ్యాండ్లూమ్స్ షోరూమ్ ప్రారంభం

- **షాప్ ప్రారంభించి, చేనేత చీరను కొనుగోలు చేసిన మంత్రి లోకేష్**

**మంగళగిరి, మహానాడు:** ఆంధ్రప్రదేశ్ పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య ఆధ్వర్యంలో మంగళగిరి తెనాలి రోడ్డు, బాప్టిస్ట్ చర్చి వద్ద జొన్నాదుల శ్రీనివాసరావు, జొన్నాదుల సాయికుమార్ నూతనంగా ఏర్పాటుచేసిన సాయిప్రియ హ్యాండ్లూమ్స్ షోరూమ్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా షోరూమ్ వద్దకు చేరుకున్న మంత్రి లోకేష్‌కు కూటమి నేతలు ఘనస్వాగతం పలికారు.

అనంతరం వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య రిబ్బన్ కట్ చేసి షోరూమ్ ను



లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలో పాల్గొన్నారు. అనంతరం నందం అబద్దయ్య మనవడు జొన్నాదుల సాయికుమార్ దంపతులను ఆశీర్వదించారు.

షోరూమ్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని తొలిగా మంగళగిరి చేనేత చీరను కొనుగోలు చేసి చేనేతల పట్ల తన అభిమానాన్ని మరోసారి చాటుకున్నారు. షోరూమ్ మొత్తం కలియతిరిగి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానికీదేవి, తదితరులు పాల్గొన్నారు.





# దూరదర్శన్ ప్రాంతీయ వార్తా విభాగం అధిపతిగా షఫి మహమ్మద్

**విజయవాడ, మహానాడు:** విజయవాడ దూరదర్శన్ కేంద్రం ప్రాంతీయ వార్తా విభాగం అధిపతిగా షఫి మహమ్మద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. షఫి మహమ్మద్ 2009 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ అధికారి. ఆయన 2024 నవంబర్ నుంచి ప్రాంతీయ వార్తా విభాగంలో సహాయ సంచాలకుడిగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గతంలో ఒడిశా, తెలంగాణ, ఆంధ్ర, అండమాన్ నికోబర్ పోర్టుబ్లయిర్లో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన పలు విభాగాల్లో పనిచేశారు. ఆయన క్షేత్ర ప్రచార విభాగం, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, ఆకాశవాణిలతో పలు పదవుల్లో పనిచేశారు.

ఇదే కాకుండా కేంద్ర ప్రభుత్వంచే వెలువడుతున్న యోజన అభివృద్ధి మాసపత్రికకు సంపద



కుడిగా, డీవోపీటీ ప్రాంతీయ సంక్షేమ అధికారిగా పలు విధులు నిర్వహించారు. దూరదర్శన్ వార్తా విభాగాన్ని మరింతగా మెరుగ్గా తీర్చిదిద్దుతామని, ప్రభుత్వ పథకాలను దూరదర్శన్ ద్వారా ప్రజల్లో తీసుకొని వెళ్లడానికి కృషి చేస్తానని షఫి మహమ్మద్ తెలిపారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత సాధ్యం

- **కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**

**కాజులూరు, మహానాడు:** దైనందిన జీవితం ఆధ్యాత్మిక జీవితంతో ముడిపడి ఉందని, తద్వారా మానసిక ప్రశాంతతను పొందవచ్చని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజవర్గం కాజులూరులో నూతనంగా నిర్మించనున్న శ్రీ కృష్ణాలయంకు మంత్రి సోమవారం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శంకుస్థాపన చేశారు. కాజులూరులో ఇటీవల రోడ్డు విస్తరణ కార్యక్రమంలో ప్రస్తుతం ఉన్న కృష్ణాలయంను తొలగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నూతన ఆలయాన్ని నిర్మించేందుకు స్థానిక కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తుల సమక్షంలో శంకుస్థాపన దిగ్విజయంగా జరిగింది. అతి త్వరలోనే నూతన ఆలయ నిర్మాణం పూర్తవ్వాలని, ఇందుకు దాతలు, భక్తులు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం



అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన అవసరమన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక జీవితం పొందేందుకు సంసిద్ధంగా ఉండాలని కోరారు. శ్రీకృష్ణుని ఆశీస్సులతో రామచంద్రపురం నియోజవర్గం ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రి సుభాష్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి పార్టీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట కోదండరాముడి కల్యాణోత్సవానికి పక్కా ఏర్పాట్లు

**ఈ నెల 11న ఉత్సవం**

**టీటీడీ, జిల్లా అధికారుల సమావేశంలో ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి సవిత**

**ఒంటిమిట్ట, మహానాడు:** అత్యంత ప్రాచీన విశిష్టత ఉన్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో ఈ నెల 11న శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా ఇంచార్జీ మంత్రి ఎస్.సవిత లు సంయుక్తంగా పేర్కొన్నారు.

సోమవారం ఒంటిమిట్ట టీటీడీ కల్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవన సమావేశ మందిరంలో... కలెక్టర్ శ్రీధర్ చెరుకురి, ఎస్పీ అశోక్ కుమార్, టీటీడీ జెఈఓ వీరబ్రహ్మం, టీటీడీ విజిలెన్స్ ఎస్పీ విష్ణువర్ధన్ రాజు, జేసీ అదితి, ఆర్వో విశ్వేశ్వర నాయుడు లతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, టీటీడీ అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11వ తేదీన సీతారాముల కల్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుందని, అందుకు సంబంధించి ఇప్పటికే దాదాపు అన్ని పనులు పూర్తి చేశామని తెలిపారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రులు కోరారు. ముఖ్యంగా రాష్ట్రంలోని ప్రతి ఆలయంలో.. ఆగమ శాస్త్ర ప్రకారం, శాస్త్రోక్తంగా పూజా కైంకర్యాల నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రతి ఆలయంలో ప్రతి రోజూ దీప దీప నైవేద్యాలు నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. అందుకే.. ప్రతి ఆలయంలో దేదీప్యమానంగా పూజలు అందుతున్నాయన్నారు.

ప్రజా భద్రత కోసం సుమారు 150 కి పైగా సీసీ కెమెరాల నిఘా, డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అలాగే కడప, రాజంపేట వైపు నుంచే ఆర్టీసీ బస్సులకు పార్కింగ్, అలాగే ఇతర జిల్లాలనుంచి ఎన్ని బస్సులు వస్తున్నాయో తెలుసుకుని పక్కాగా ప్లాన్ రూపొందించుకుని పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఒకవేళ పార్కింగ్ దూరంగా ఉంటే అక్కడి నుంచి కల్యాణవేదిక వద్దకు భక్తులను తీసుకువచ్చేందుకు ఉచిత బస్సులను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. వాహనాల పార్కింగ్ వద్ద టోయింగ్ వాహనాలను సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు.

మంత్రి సవిత మాట్లాడుతూ ముఖ్యంగా కల్యాణోత్సవానికి పెద్ద




సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఆ మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా యంత్రాంగం, టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించామన్నారు. రాములవారి కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు కల్యాణ వేదిక ముందు గ్యాలరీలను క్రమబద్ధంగా ఏర్పాటు చేశామని తెలిపారు. ఎక్కడా కూడా జనం తొక్కిసలాట జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రసాదం కౌంటర్ల వద్ద ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతిఒక్కరికీ మంచినీరు, అన్న ప్రసాదం కొరత లేకుండా అందేలా చర్యలు చేపట్టామన్నారు. కల్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా, ఒక మధుర స్మృతిగా భక్తులు గుర్తుంచుకునేలా కల్యాణ వేదిక ప్రాంగణాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక, కనీస వసతులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, మంచినీరు, భక్తులకు అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు ఏర్పాటు, కంట్రోల్ రూం ఏర్పాటు, సీసీ కెమెరాలు, విద్యుత్, అగ్నిమాపక వాహనాలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, 108 వాహనాలు, అత్యవసర మందులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తాత్కాలిక మెడికల్ క్యాంపులు, అక్కడక్కడ హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు మొదలైన అన్ని అంశాలను ఎలాంటి కొరత లేకుండా.. అన్ని ఏర్పాట్లు సంసిద్ధం చేశామన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా విద్యుదీకరణ, తోరణాలు, పుష్పాలంకరణ, స్వాగత ఆర్చిలు, ఎల్ఇడి బోర్డులు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.

ఎస్పీ అశోక్ కుమార్, టీటీడీ విజిలెన్స్ ఎస్పీ హర్షవర్ధన్ రాజులు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద గట్టి భద్రతా చర్యలు చేపడతామన్నారు. గతంలో నిర్వహించిన శ్రీ కోదండరామస్వామి కల్యాణోత్సవాల అనుభవాలను గుర్తుంచుకొని.. ఎక్కడా, ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా.. ఈ ఏడాది కూడా కల్యాణోత్సవాన్ని విజయవంతం చేసేందుకు టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారులు సంపూర్ణ సహకారాలు అందించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా.. ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామన్నారు. అన్ని పార్కింగ్ ప్రదేశాల వద్ద ప్రత్యేక పోలీసు భద్రతా సిబ్బందిని నియమిస్తున్నామన్నారు. వాహనల ద్వారా వచ్చే భక్తులకు, బస్సుల ద్వారా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు చేపట్టామన్నారు.

టీటీడీ జెఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ.. టీటీడీలోని అన్ని విభాగాలు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమిష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అధికారులను కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద శ్రీవారి సేవకులను నియమిస్తామన్నారు. ఎక్కడా, ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా ఈ ఏడాది కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను విజయవంతం



చేసేందుకు టీటీడీ తరపున సంపూర్ణ సహకారాలు అందిస్తామన్నారు.

**ఆలయ దర్శనం, కళ్యాణ వేదిక పరిశీలన**

అంతకు ముందు రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర రవాణా శాఖామంత్రులు, జిల్లా కలెక్టర్, ఎస్పీలు.. ఒంటిమిట్ట కోదండరామస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి.. ప్రత్యేక పూజలు నిర్వహించి.. తీర్థప్రసాదాలు అందజేశారు.

అనంతరం దేవస్థానం సమీపంలోని శ్రీకోదండరామ స్వామి కల్యాణ వేదికను వారు పరిశీలించారు. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా అపరిశీలించి కల్యాణ వేదిక, గ్యాలరీలు, రోడ్లు, బారికేడ్లు, పార్కింగ్, విద్యుత్, ఇతర క్లినింగ్ వంటి పనులపై అధికారులకు దిశానిర్దేశం చేసి సలహాలు, సూచనలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కడప, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చిన్నయ్య, టీటీడీ డిప్యూటీ ఈవో నటేష్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, డీపీఓ రాజ్యలక్ష్మి, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ రమణయ్య, డిటిసి, ఆర్టీసీ అధికారులు, టిటిడి, ఐ,పీఆర్ పిఆర్వోలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 08, ఏప్రిల్ 2025 ||

# జగన్ హెలికాప్టర్ దిగకుండా ఆపే దమ్ము మాకుంది

- జగన్ తోపుదుర్తి మాటలు విని వస్తున్నాడు
- అప్పుడు పరిటాలను మీరు పులివెందులలో అడ్డుకున్నారు
- మూడు వాహనాల్లోనే అనుమతించారు
- శివమెత్తిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



**రాప్తాడు:** "మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి మాటలు విని జగన్ వస్తున్నాడు. ఆయన హెలికాప్టర్ దిగకుండా ఆపే దమ్ము, శక్తి మాకుంది. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవను, తోపుదుర్తి సోదరులు రాజకీయం చేస్తున్నార"ని టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పరిటాల సునీత మండి పడ్డారు. చనిపోయిన లింగమయ్య కుటుంబానికి సాయం చేసేందుకు తాను ముందుంటానని చెప్పారు.

ఒక చావును రాజకీయం చేయడానికి జగన్ ఇప్పుడు రాప్తాడుకు వస్తున్నాడని దుయ్యబట్టారు. బీసీలపై జగన్ కు అంత ప్రేమ ఉంటే.. రాప్తాడు ఇంఛార్జ్‌గా బీసీకి అవకాశం ఇవ్వాలని సవాల్ విసిరారు. జగన్ పర్యటన సందర్భంగా టీడీపీ నేతలు, కార్యకర్తలు సహనం కోల్పోవద్దని సునీత కోరారు.వైసీపీ కార్యకర్త లింగమయ్య మరణంపై బాధ పడిన తొలి వ్యక్తి తానేనని.. లింగమయ్యను హత్య చేసిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేయాలని అన్నారు. తోపుదుర్తి బ్రదర్స్ చెప్పిన మాటలు విని రాప్తాడు నియోజకవర్గంలో రాజకీయాలు చేయవద్దని జగన్‌కు సునీత సూచించారు. గతంలో పరిటాల రవి పులివెందులకు వెళ్లినప్పుడు.. మీరు అడ్డుకున్నారని, వాహనాలను ఆపేసి కేవలం మూడు వాహనాలకు మాత్రమే అనుమతిని ఇచ్చారని గుర్తు చేశారు. వైసీపీ అధినేత జగన్ రాప్తాడు నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో దానిపై పరిటాల సునీత వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# సెక్రటేరియట్‌లో షాడో సీఎం.. కమాండ్ కంట్రోల్‌లో డమ్మీ సీఎం

- రేవంత్ తోక కత్తిరించిన రాహుల్ గాంధీ
- సర్కారుపై పెత్తనం మీనాక్షి నటరాజన్ చేతికి
- ఇప్పటి వరకు రేవంత్ చేతుల మీదుగా ఢిల్లీకి డబ్బు మూటలు
- ఇక నుంచి డబ్బుల కలెక్షన్ బాధ్యత మీనాక్షి నటరాజన్‌కే
- ఏఐసీసీ పెద్దల దృష్టిలో సీఎం రేవంత్ బీజేపీ కోవర్ట్
- బీజేపీతో రేవంత్‌ది ఫెవికల్ బంధం
- మోడీ, అమిత్ షాతో మ్యాచ్ ఫిక్సింగ్
- రేవంత్ నల్లమల పులి కాదు, నల్లమల నక్క
- మోడీతో రేవంత్ డీల్, తెలంగాణ యూనివర్సిటీ భూముల సేల్
- రేవంత్‌కు రక్షణ కవచంగా కిషన్ రెడ్డి, బండి సంజయ్, అరవింద్ త్రయం
- బీఆర్ఎస్‌ను ఓడించి పొరబాటు చేసామన్నది ప్రజాభిప్రాయం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ధ్వజం
- బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

**నిజామాబాద్:** సర్కార్ పెత్తనం చెలాయిస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సెక్రటేరియట్‌లో షాడో సీఎంగా సమీక్షలు చేస్తుంటే డమ్మీ సీఎంగా మారిన రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్ లో గోళ్ళు గిల్లుకుంటున్నారని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

నిజామాబాద్ లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ ల సమక్షంలో వారు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. జీవన్ రెడ్డి, బిగాల గణేష్ లు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజ్యాంగేతర శక్తుల ప్రమేయం పెరిగిందన్నారు.

ఏఐసీసీ పెద్దల దృష్టిలో సీఎం రేవంత్ బీజేపీ కోవర్ట్ అని, రాహుల్ గాంధీ నమ్మడం లేదని, అందుకే రేవంత్ తోక కత్తిరించి పక్కనబెట్టారని ఆయన అన్నారు. రేవంత్ ను అదుపుచేయడానికి రాహుల్ దూతగా వచ్చిన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఏ హోదాలో సచివాలయంలోకి అడుగుపెట్టారని జీవన్ రెడ్డి నిలదీశారు.

గాంధీ భవన్‌లో సమీక్షలు పెట్టాల్సిన మీనాక్షి నటరాజన్ సచివాలయంలో, సచివాలయంలో సమీక్షలు పెట్టాల్సిన సీఎం రేవంత్ రెడ్డి. కమాండ్ కంట్రోల్‌లో సమీక్షలు చేస్తుండడం వింతగా ఉందన్నారు.

ఇప్పటివరకు రేవంత్ చేతుల మీదుగా ఢిల్లీకి డబ్బు మూటలు అందాయని, హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీలలో జరిగిన ఎన్నికల కోసం కాంగ్రెస్‌కు సీఎం రేవంత్ రెడ్డి డబ్బులు సమకూర్చారన్నారు.

ఇక నుంచి డబ్బుల కలెక్షన్ బాధ్యత మీనాక్షి నటరాజన్ కే రాహుల్ గాంధీ అప్పగించారని, త్వరలో జరగనున్న బీహార్ ఎన్నికల కోసం డబ్బు పోగేయడానికి మీనాక్షి నటరాజన్ నేరుగా రంగంలోకి దిగి సచివాలయంలోనే సమీక్షలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. "బీజేపీతో రేవంత్ ది ఫెవికల్ బంధం. మోడీ, అమిత్ షా తో ఆయన మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారు. రేవంత్ రెడ్డి వచ్చినాక హైదరాబాద్ లో కూల్చివేతలు, పేల్చివేతలు తప్ప ఎలాంటి అభివృద్ధి లేదు. హైదరాబాద్ లో విశ్వ విద్యా లయాలకు చెందిన భూములు అమ్ముకునే పనిలో సీఎం బిజీగా ఉన్నారు. రేవంత్ రెడ్డి కూలగొట్టుడు తప్ప కట్టుడు తెలియని హైదరాబాద్ తుగ్లక్. రేవంత్ నల్లమల పులి కాదు, నల్లమల నక్క. అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు.

తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ఢిల్లీ పెద్దలకు తాకట్టు పెట్టిన రాష్ట్ర కాంగ్రెస్ నేతలు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. సీఎం పోస్ట్ కాపాడు కునేందుకే బడే బాయ్ తో చోటే బాయ్ దోస్తీ కట్టారని, మోడీతో రేవంత్ డీల్ చేసుకొని తెలంగాణ యూనివర్సిటీల




భూములను సేల్ కు పెట్టారని జీవన్ రెడ్డి ఆరోపించారు.

కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ అరవింద్ త్రయం రేవంత్ కు రక్షణ కవచంగా నిలుస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

"తెలంగాణకాంగ్రెస్‌కు ఓటేసినందుకు జనం బాధ పడుతున్నరు.

ఇంటి పార్టీ బీఆర్ఎస్ ను ఓడించి తప్పు చేసామన్న అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది. ప్రతీ పల్లె మళ్లీ కారు రావాలి, సార్ కావాలి, కేసీఆర్ సర్కారు రావాలని కోరుకుంటున్నది. ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ లోకి వరదల వలస కొనసాగుతోంది.

రేవంత్ రెడ్డి అంటేనే అబద్దాల దంపు, అవినీతి కంపు.

కాంగ్రెస్ పాలనంటేనే ఆగమాగం. ఎన్నికల హామీలలో దాదాపు అన్నిటికి ఎగనామం పెట్టారు. అరకొర పథకాలు సగం సగం అమలవుతున్నాయి

రైతు రుణమాఫీ, రైతు భరోసా సగంసగం అమలు చేసి మహాలక్ష్మి పథకానికి, కళ్యాణ లక్ష్మీ, తులం బంగారానికి ఎగనామం పెట్టారు

మహిళల ఉచిత ప్రయాణ బస్ మధ్యలోనే మిస్ అవుతోంది.

### సంక్షేమ పథకాలు కిల్ ..సంక్షోభం ఫుల్.

ఇందిరమ్మ రాజ్యమంటేనే హామీల అమలుకు సమాధి. అవినీతి, అక్రమాల కు పునాది" అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలోతన పాలనకు రెఫరెండం నాకు ఓటు వేయండి అని అడిగిన రేవంత్ రెడ్డిని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడగొట్టారన్నారు.

గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బడే భాయ్ కోసం చోటే భాయ్ తోఫా ఇచ్చాడ న్నారు. అమ్ముడు పోవడం రేవంత్ రెడ్డికి అలవాట న్నారు. కేసీఆర్ అంటే ఒక నమ్మకం, మోడీ, రేవంత్ రెడ్డి అంటే అమ్మకం. బడే బాయ్, చోటే బాయ్ అమ్మకాలలో పోటీ పడుతున్నారు.

బడేబాయ్ మోడీ పోర్టులు, ఎయిర్ పోర్టులు అమ్ముతుండు. ఇక్కడ చోటే బాయ్ రేవంత్ రెడ్డి యూనివర్సిటీల భూములు అమ్ముతుండు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్ముకోనిస్తే రేవంత్ కు పట్టపగ్గాలుండవు

అన్ని యూని వర్సిటీల భూముల అమ్మకాలు అయ్యాక రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కళాశాలల భూములు అమ్మాలని కుట్ర చేస్తుండు.

నాకు తెలిసిన సమాచారం ప్రకారం ఇప్పటికే నిజామాబాద్, ఆర్మూర్ తదితర ప్రాంతాల్లో గల కాలేజీల పరిధిలో ఎన్ని భూములు న్నాయన్న అంశంపై కూడా అధ్యయనం చేయించినట్టు తెలిసింది. అన్ని వర్గాల ప్రజలను ముంచినట్టే విద్యార్థుల నోటిలో కూడా మట్టి కొట్టడానికి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తుండు.

సెంట్రల్ యూనివర్సిటీ భూములను ఎవరైనా కొంటె బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తిరిగి స్వాధీనం చేసుకుంటామని కేటీఆర్ చేసిన ప్రకటన కాంగ్రెస్ నాయకులకు వణుకు పుట్టిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి లోకం రేవంత్ రెడ్డి భూముల అమ్మకాలపై తిరగబడాలి' అని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.




# ఆక్వారంగాన్ని ఆదుకుంటాం

- ఆక్వా రంగంలో రైతులు, సీడ్, ఫీడ్ వ్యాపారులు, ఎక్స్పోర్టర్స్ ఈ నాలుగు రంగాలు అతి కీలకం
- అమెరికా విధించిన సుంకాల వడ్డింపు నుంచి బయటపడాలంటే దేశీయ వినియోగం పెరగాలి
- ఆక్వా రైతులను ఆదుకోవడానికి జోన్ లతో సంబంధం లేకుండ విద్యుత్ యూనిట్ రూ. 1.50పైసలకే రాయితీపై అందిస్తాం
- ఆక్వారంగం కుదేలవ్వకుండ తిరిగి నిలబడే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడి చర్యలు తీసుకుంటాము
- అక్వారంగపై ఆధారపడ్డ ఏ ఒక్కరూ ఆధైర్యపడవద్దు.. ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది
- నేషనల్ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ వలే నేషనల్ ప్రాన్స్ కో ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తాము
- ప్రతి జిల్లాలో ఆక్వా రైతు సదస్సులు నిర్వహించి వారికి భరోసా కల్పిస్తాం
- వ్యవసాయ, సహకారం, మార్కెటింగ్, పశుసంరక్షణ, ఫిషరీస్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు

**విజయవాడ:** ఆక్వా రంగంలో రైతులు, సీడ్, ఫీడ్ వ్యాపారులు, ఎక్స్ పోర్టర్స్ ఈ నాలుగు రంగాలు అతి కీలకమని ఈ సంక్షోభ సమయంలో నాలుగు విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, ఆక్వారంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ, సహకారం, మార్కెటింగ్, పశుసంరక్షణ, డెయిరీ డెవలప్ మెంట్ మరియు ఫిషరీస్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.

అమెరికా దిగుమతి సుంకాలను పెంచిన నేపథ్యంలో రైతులు, ఆక్వారంగ నిపుణులు, వ్యాపారవేత్తలు, మత్స్యశాఖ ఉన్నతాధికారులతో విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్ లో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, డిప్యూటి స్పీకర్ రఘురామ కృష్ణంరాజుపాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. కేవలం విదేశీ ఎగుమతులపైనే ఆధారపడకుండా, స్వదేశీ వినియోగం పెంచేలా పౌల్ట్రీలో నెక్ తరహాలో ఆక్వా రంగంలోనూ రొయ్యి ఉత్పత్తుదారులతో ఓ కమిటీ వేసేందుకు ఆలోచన చేస్తున్నామని తెలిపారు. అమెరికా సుంకాల కారణంగా తీవ్ర భయాందోళనలు చెందుతున్న ఆక్వా రైతులు- ఎగుమతి



దారులు ప్రస్తుత పరిణామాలకు ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఇతర మార్గాల ద్వారా ఆక్వారంగం కోలుకునే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.అమెరికా అధినేత ట్రంప్ సుంకాలపై నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై పరిస్థితులను నిశితంగా సమీక్షిస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడంతోపాటు, ఎక్కువ మంది ఆధార పడిన ఈ రంగానికి అండగా నిలుస్తామన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయంలో మత్స్య రంగం కీలకభూమిక పోషిస్తోందని... మన దేశం నుంచి అమెరికా వెళ్లే సముద్ర ఆహార ఎగుమతులపై 26 శాతం దిగుమతి సుంకం అమెరికా ప్రభుత్వం విధించడం కలవరపాటుకు గురిచేస్తోందని మంత్రి అన్నారు.

ఆక్వా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచేందుకు వీలుగా ఇప్పటికే విద్యుత్తు సబ్సిడీ ప్రకటించిందని, ఆక్వా రైతులకు యూనిట్ రూ. 1.50 పైసలకే అందించనున్నట్లు తెలిపారు. ఆక్వా రైతులు ప్రభుత్వం ద్వారా ఎలాంటి ప్రయోజనం పొందాలన్నా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనే నిబంధన విధించిందని తెలిపారు. జోన్ నాన్ జోన్ అనే తేడా లేకుండా రిజిస్ట్రేషన్ లు చేయనున్నట్లు వివరించారు. దాణా ధర తగ్గింపు విషయంలోనూ తయారీదారులతో చర్చిస్తున్నామన్నారు.అమెరికా విధించిన సుంకాల ఉపద్రవాన్ని అవకాశంగా మలచుకుని ఎవరికీ ఎలాంటి నష్టం లేకుండా పరస్పర సహకారంతో ముందుకు వెళ్తామని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆరోగ్యానికి రొయ్యల వల్ల కలిగే మేలు గురించి విస్తృతంగా ప్రచారం చేయడంతోపాటు ప్రతి ఒక్కరూ రొయ్యల వినియోగం పెంచేలా చేస్తే ఎగుమతులపై ఆధారపడాల్సిన అవసరం రాదన్నారు. రొయ్యలు తీసుకోవడం వల్ల గుడ్ కొలస్ట్రాల్ శరీరంలో చేరుతుందని, తద్వారా ఆరోగ్యానికి మేలు జరుగుతుందన్నారు.

ఆర్మీ మెనులో సైతం రొయ్యిని చేర్చే విషయమై కేంద్ర మంత్రిని కలిసి చర్చిస్తామన్నారు. రొయ్యి సాగుదారులు తీవ్ర మనోవేదనతో ఉన్నారని, వైరస్ వంటి ఇబ్బందులు మరింత పెరగకుండా రొయ్యలు కొనుగోలు జరిగేలా చూస్తామన్నారు. రాష్ట్రంలోని ఎగుమతిదారులు- ఇతర రాష్ట్రాల అసోయేషన్ ప్రతినిధులతో కలిసి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నామని తెలిపారు.

మత్స్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ మాట్లాడుతూ, క్రైసిస్‌ను ఆపర్చునిటీగా మార్చుకున్నప్పుడే జీవితంలో ఉన్నతంగా రాణించగలమని, అలాగే అమెరికా విధించిన సుంకాల విధింపు అనే క్రైసిస్ ను తట్టుకుని నిలబడటానికి దేశీయ వినియోగం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికా విధించిన సుంకం ఒక్క ఆక్వా రంగంపైనే కాదని, అన్ని ఎగుమతులకు వర్తిస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే గద్దే రామ్మోహన్ రావు మాట్లాడుతూ, రొయ్యల్లో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుందని, ప్రోటీన్ ఫుడ్ ఆరోగ్యానికి మంచి చేస్తుందని, ఈ విషయంపై వినియోగదారుల్లో అవగాహన కల్పిస్తే రొయ్య దేశీయ వినియోగం పెరుగుతందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆక్వా రంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువ అని ఈ రంగాన్ని ఆదుకుంటామన్నారు. ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ.. ప్రాసెసింగ్, ఎక్స్ ఫోర్ట్ వ్యాపారులు, హెచరీస్, ఫీడ్ వ్యాపారులు ఫండ్ ఏర్పాటు చేసుకుని ఎన్ఈసీసీ వలే ఎన్ పి సీ సీ ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్ బాగుందన్నారు. రొయ్యలు తినటం వలన కలిగే లాభాలు నిపుణులు, వైద్యుల అభిప్రాయాలను సోషల్ మీడియాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అమెరికా తీరుతో ఆక్వారంగం కుదేలయ్యిందని, రైతులు, వ్యాపారులు ఈ నాలుగు రోజుల్లోనే వందల కోట్లు నష్టపోయారని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ ఉపద్రవం నుంచి బయటపడే మార్గాలను ప్రభుత్వం కల్పించాలని పలువురు రైతులు కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ ఛైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి, జీఎఫ్ఎస్టీ డైరక్టర్ సి. కుటుంబరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామారాజు, మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్ నాయక్, ఆక్వా ఎగుమతిదారులు, ఉత్పత్తిదారులు, రైతులు తదితులు పాల్గొన్నారు.

# ఇలాగేనా.. పురస్కారాలు?

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,

నమస్కారములతో,

ఆర్యా..!

మళ్ళీ తెలుగునేలపై ఉగాది పురస్కారాలు/ కళా రత్న అవార్డులను పునరుద్ధరించినందుకు కృత జ్ఞతలు.. అలాగే ఈ ఏడాది నాకు ఉగాది పురస్కా రం ప్రకటించిన రాష్ట్రప్రభుత్వానికి కృతజ్ఞతాంజలి.

ఈ ఏడాది ఉగాది పురస్కారాలు/ కళారత్న అవార్డు ల ప్రదానానికి సంబంధించి కొన్ని ముఖ్యమైన విష యాలను మీ దృష్టికి తెస్తున్నాను.

ఈ ఏడాది ఉగాది పురస్కారాలు ప్రహసనంగా తయారయ్యాయి.. చివరి నిముషం వరకు అసలేం. జరుగుతోందో కూడా తెలీని గందరగోళం పరిస్థితి నెలకొంది. అసలు ఎంతమందిని పురస్కారా లకు/ కళారత్న అవార్డులకు ఎంపికచేశారో కూడా చెప్పకుం డా, అధికారికంగా వెల్లడించకుండా సస్పెన్స్ థ్రిల్లర్‌ను తలదన్నేలా గోప్యత పాటించారు. వివిధ రంగాల



కు చెందిన సుమారు 100మందికి ఉగాది పురస్కా రాలకు, 73మంది కళారత్న అవార్డులకు ఎంపికైన ట్టు అనధికారికంగా ప్రచారంజరిగింది. 29 వతేదీ రాత్రికి వందమంది కాస్తా. 116 అయ్యారు. 73 మంది కాస్తా 86 అయ్యారు.29 రాత్రివరకు కూడా నాకు తెలిసి అధికారిక ప్రకటన ఏదీ వెలువడలేదు..తెల్లారే సరికి ఈ సంఖ్యలు కూడా మారవొచ్చు.

పత్రికల్లో, మీడియాలోకూడా కనిపించలేదు.సోషల్ మీడియాలో మాత్రం ఈ అంకెలు షికారు..చేస్తున్నాయి..ఇక తుదిజాబితా 29 తేదీ రాత్రి వెలువడలేదు.(తెల్లారే 8 గం.లకు విజయవాడలో ఫంక్షన్)

నా వరకు నాకు.. 29.3.2025(తెల్లారి 8.00 గంటల కు ఫంక్షన్)మధ్యాహ్నం 3.00 గంటలకు ఫోన్లో పుర స్కారం..వచ్చిందన్న విషయం చెప్పారు. అప్పుడు నేను హైదరాబాదు నివాసంలో వున్నాను. వరుసగా ఉగాది..రంజాన్, శ్రీరామనవమి సెలవులు రావడం తో రైళ్ళు, బస్సుల్లో టికెట్లు దొరకలేదు.. ఫలితంగా నేను పురస్కారం అందుకోవడానికి విజయవాడకు రాలేకపోయాను.

మామూలుగైతే కనీసం నాలుగైదు రోజులముందే ఎంపికైన పురస్కార గ్రహీతలకు అధికారిక సమా చారం అందజేయాలి. రెండు రోజుల ముందు ఆహ్వాన పత్రం, కార్యక్రమ వివరాలు, వసతి, సభాస్థలి వివరాలు స్పష్టంగా తెలియజేయాలి.. అయితే..ఈ ఉగాది పురస్కారాల కార్యక్రమంలో ఇవేమీ జరగకపోగా పురస్కార గ్రహీతల ఎంపిక నుంచి,జాబితాప్రకటన వరకు నిండా ఆలస్యం.. దాపరికమే చోటుచేసుకుంది.. ఫలితంగా నాలా దూరప్రాంతాల్లో వున్నవారు ఈ కార్యక్రమానికి.. హాజరుకాలేని పరిస్థితి యేర్పడింది. ఇతరులకు కూడా తీవ్ర అసౌకర్యం కలిగింది.

దీనికి కారణం ఏమంటే డిపార్ట్ మెంట్ వారు,నిర్వాహవర్గం యేం ఏం చెబుతారు.. ఏమిటీ ఆలస్యం? ఎందుకీ నిర్లక్ష్యం. ఏమిటీ దాపరికం.దాగుడుమూతలాట. ప్రభుత్వ కార్యక్రమాల్లో పారదర్శకత అవసరం కాదా?

పురస్కారాలకు ఎంపికైన వారికి కనీసం నాలుగైదు రోజుల ముందుగా తెలియజేయాలి. అలాగే ఆహ్వానం, కార్యక్రమ వివరాలు, సభాప్రాంగణం పాస్ అందజేయాలి.. ఈసారి ఇలాంటివేం లేకపోగా. పురస్కారాలు వచ్చిన వారికి సమాచారం చివరి క్షణంలో ఫోన్ ద్వారా తెలియజేయడంతో పురస్కా రం అందుకోటానికి రాలేకపోయిన వారున్నారు. ఇది సంబంధిత శాఖ, అధికారుల నిర్వహణ అలక్ష్యమా? సమన్వయ లోపమా? ఏదేమైనా సాఫీగా జరగాల్సిన కార్యక్రమం గందరగోళంగా తయారైంది. ఇటువంటి సంద ర్భాలు, సంఘటనలు ప్రభుత్వ ప్రతిష్టను, సామర్థ్యాన్ని తక్కువచేస్తాయి.. పనిచేసే ప్రభుత్వం లో ఇలా జరగడం నిజంగా దురదృష్టం.

ఈ పురస్కారాల ఎంపికకు నియమ నిబంధనలు కానీ, మార్గదర్శక సూత్రాలుకానీ ఏవీ వున్నట్టు లేదు. దీనివల్ల ఎంపికలో అవకతవకలుచోటుచేసుకున్నా యి.ఎవరిష్టం వచ్చినట్టు, వాళ్ళు తమ అభ్యర్థుల్ని ఎంపికచేసుకున్నారు. కూడికలు, తీసివేతలతో ఈ తతంగం చివరి నిముషం వరకు కొనసాగింది.. ప్రభు త్వ పరంగా ఇచ్చే పురస్కారాలు/ అవార్డులు కాబట్టి

పారదర్శకంగా వుండాలి. కానీ ఎంపిక కమిటీ ఈ.. విషయాన్ని పూర్తిగా విస్మరించి చివరిదాకా దాపరికం తోనే వ్యవహరించడం శోచనీయం..

### కుల ప్రస్తావనలెందుకు?

నాలుగు రోజులముందు కల్చరల్ డిపార్ట్మెంట్ నుంచి అని చెప్పిఒకాయన (9505919343) " మీ కులం.. ఏమిటి? అని అడిగాడు.. ఏడ్వాలో,నవ్వాలో అర్థం కాలేదు.. అదేంటయ్యా నాపేరు చూశాక కూడా ఈ ప్రశ్న? నేను ముస్లిం అన్నాను.ముస్లింలలో ఇంకేమై నానా? అంటూ సాగదీశాడు..అంటే? అన్నాను.. మరేం లేదు. దూదేకుల పింజారీ.వుంటాయి కదండీ అన్నాడు.తెల్లబోయాను. ఇంతకూ నీకు కులమెందు కు అనే సరికి ఫోన్ పెట్టేశాడు. పురస్కారాలు ప్రతిభకా? లేక కులానికా? అర్థం కాలేదు.కళకు కులం లేదు..మరి వీళ్ళు మాత్రం కులాల ప్రాతిపదికనే ఎంపిక చేసిన్నట్టుంది..ఇది నిర్ద్వంద్వంగా ఖండించాల్సినవిషయం..

### దరఖాస్తు ఎందుకు?

అవార్డులు పురస్కారాల కోసం దరఖాస్తు చేసుకోవా లన్న నిబంధన మంచిది కాదు.. అవార్డులు అడుక్కో కూడదు.. వ్యక్తుల ప్రతిభా పాటవాలను బట్టి ప్రభుత్వమే గుర్తించి ఇవ్వాలి. అప్పుడే వాటికి మర్యాద, విలువ అలాకాకుండా ఓ అవార్డు ఇవ్వండి, కనీసం మ ఓ పురస్కారమైనా పడేయండి అన్నట్లు అప్లికేష న్ పెట్టుకోవడం కవులు, రచయితలు, కళాకారులను అగౌరవపరచడమేనని నా అభిప్రాయం..

### ఏమిటీ సిఫార్సులు..

అనధికారిక సమాచారం ప్రకారం కళారత్న, ఉగాది పురస్కా రాలకు ఈ ఏడాది 6000కుపైగా దరఖాస్తు లు వచ్చాయట. చిత్రమేమంటే వీటికి 5000 కు పైగా సిఫార్సులు, ప్రజా ప్రతినిధుల రికమండేషన్ లెటర్లు, రాష్ట్ర మంత్రులు, కేంద్రమంత్రుల సిఫార్సు ఉత్తరాలు, చివరకు మన రాష్ట్రానికి చెందినవారే కాకుండా,... ఇతర రాష్ట్రాలకు చెందిన కేంద్ర మంత్రుల సిఫార్సు లు కూడా రావడం చోద్యంగా వుంది.. వీటితో పాటు కులాలవారీగా ఎంపిక.. ఇక ఆశ్రిత పక్షపాతం,అస్మ దీయుల ఆశ్రయం, కులం, సిఫార్సుల బలం.కూటమి పార్టీల కోటా..వెరసి అభ్యర్థుల ఎంపికపారదర్శకంగా జరిగిందని ఎలా అనగలం?

ఇక కళారత్న అవార్డుల్లో మతగ్రంథాలు రాసినవారి కి, సాహిత్యంతో ఏమాత్రం సంబంధం లేని సృజన కారులు కానివారికి, సాహిత్యం కేటగిరిలో కళారత్న ఇవ్వడంతీవ్ర అభ్యంతరకరం. ఎంతగట్టి సిఫార్సులు, పైరవీలున్నా ఇలా సంబంధంలేని వ్యక్తులకు అవార్డులు ఇవ్వడం తగనిపని.. అవాంఛితం.. వందమంది అనర్హు లకు అవార్డులు ఇవ్వండి. కానీ దానివల్ల అర్హతగలిగిన ఒక్కరికి అన్యాయం జరిగినా రాజ్యానికి మంచిది కాదు.ఇప్పుడు జరిగింది అదే!

అన్నట్టు..

ఒకసారి ఉగాది పురస్కారం కళారత్న తీసుకున్న వారు అప్లై చేయడానికి అర్హత లేదన్నారు..గతంలో ప్రకటన ఇచ్చారు..ఈ ఏడాది సారి డబుల్ ధమాకా ఎందుకో ఆర్ మల్లిఖార్జున రావు గారే చెప్పాలి.

ఏతావాతా చెప్పేదేమంటే

1. వచ్చే ఏడాది నుంచైనాఉగాది పురస్కారాలు/ కళారత్న అవార్డుల ఎంపిక,నిర్వహణను స్ట్రీమ్ లైన్ చేయండి.. రాజకీయాలతో సంబంధం లేని ఆయా రంగాల్లోసుప్రసిద్ధులైనవారితో ఓ ఉన్నత స్థాయి కమిటీవేసి, ప్రభుత్వమే నేరుగా..పురస్కార కర్తల్ని ఎంపిక చేస్తే బాగుంటుంది.మర్యాద,విలువ ఉంటుంది.పైరవీలకు ఆస్కారం తగ్గుతుంది తుంది.
2. ఉగాది పండగకు ఓ వారంముందే పురస్కారాలకు ఎంపికైన వారికి సమాచారం రాతపూర్వకంగా అందజేయాలి. నాలుగు రోజులు ముందే ఆహ్వానపత్రం, కార్యక్రమ వివరాలు పంపాలి.
3. పురస్కార గ్రహీతల ఎంపికకు గైడ్ లైన్స్, తయారు చేసి ప్రకటించాలి.
4. అర్హతగలవారికి, ప్రతిభావంతులకే అవార్డులు అందేలా చూడాలి.
5. పైరవీలు, సిఫార్సు లు అనర్హతగా భావించాలి.
6. పురస్కార గ్రహీతలను ప్రత్యేక అతిథులుగా భావించి మర్యాదగా వ్యవహరించాలి.

పనిచేసే ప్రభుత్వమని చెప్పుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి తగుచర్య నిమిత్తం రాసిన ఈ బహిరంగలేఖను గమనించగలరని మనవి.

**- ఎ. రజాహుస్సేన్**

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
08
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 08, ఏప్రిల్ 2025 ||

## విద్యార్థులపై వెంటనే కేసులు ఉపసంహరించండి

- పోలీసు అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశం.



హైదరాబాద్: సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో Hcu టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి చర్చల తదుపరి డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. కేసుల ఉపసంహరణ క్రమంలో ఎటువంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయవలసిందిగా న్యాయ శాఖ అధికారులను ఆదేశించారు.

# అడవితల్లి బాటకు బాబు అండ

- అడిగిన వెంటనే ముఖ్యమంత్రి రూ. 49 కోట్లు ఇవ్వడం చాలా సంతోషం
- వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఏజెన్సీ అభివృద్ధి కోసం రూ. 92 కోట్లు ఖర్చు చేసింది
- కూటమి ప్రభుత్వం ఏడాదిలోపే రూ. 1,005 కోట్లు మంజూరు
- అడవితల్లి రుణం తీర్చుకోవడానికి ఏం చేయాలన్న ఆలోచనతోనే "అడవితల్లి బాట" కార్యక్రమం
- గిరిజన ప్రాంతాల యువత గంజాయి సాగు వీడి పర్యాటకం వైపు దృష్టి పెట్టండి
- అరకు నియోజకవర్గం డుంబ్రీగూడలో "అడవితల్లి బాట" మొదటి దశ కార్యక్రమం ప్రారంభించి, ప్రసంగించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

డుంబ్రీగూడ: 'అడవినే నమ్ముకున్న గిరిపుత్రుల గురించి మనసుతో ఆలోచిస్తాం. వారి అభివృద్ధి, అభ్యున్నతి కోసం నిత్యం తపిస్తాం. మాకు ఓట్లు, సీట్లు ముఖ్యం కాదు. గిరి పుత్రుల సంపూర్ణ అభివృద్ధి, జీవనశైలి పెంపుదల ముఖ్యం' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో గిరిజనుల అభివృద్ధికి రూ. 92 కోట్లు ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే రూ.1005 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

కేవలం మాటలు చెప్పి శంకుస్థాపన ఫలకాలు వేసి వెళ్లిపోవడం కాదని, వారం రోజుల్లోనే పనులు మొదలయ్యేలా, సకాలంలో పనులు పూర్తయ్యేలా చూసే బాధ్యతను తీసుకుంటామని పునరుద్ఘాటించారు. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన గ్రామాల అనుసంధాన రోడ్లను నిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో చేపట్టిన "అడవితల్లి బాట" కార్యక్రమాన్ని సోమవారం అరకు నియోజకవర్గం, డుంబ్రీగూడలో పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. రూ. 1,005 కోట్లతో గిరిజన గ్రామాలను కలుపుతూ నిర్మించబోతున్న 558 రోడ్లకు సంబంధించి మొదటి దశలో పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించారు. అడవితల్లి బాట కార్యక్రమం గిరిజన గ్రామాల రూపురేఖలు మార్చే వరకు నిరంతరం కొనసాగనుంది.

ఈ కార్యక్రమానికి శంకుస్థాపన అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "నేను మాటమీద నిలబడే మనిషిని. గిరిజనులు అంటే ఓట్లు.. సీట్లు అని ఎప్పుడూ చూడను. అడవి అంటే నాకు ప్రాణం. పచ్చని చెట్లను చూస్తే మనసు పులకిస్తుంది. అడవిని నమ్ముకుని బతికే గిరిబిడ్డల బతుకులను చూస్తే ఆవేదన కలుగుతుంది. 2018 పోరాట యాత్ర సమయంలో అరకులో వారం రోజుల పాటు పర్యటించాను. ఆ సమయంలో అడవి బిడ్డల కోసం ఏదైనా చేయాలని బలంగా సంకల్పించాను.

వీరి వెతలు తీర్చేందుకు అధికారం ఉంటే బాగుంటుందని, గిరిపుత్రుల కోసం అధికారం ఇవ్వమని దేవుళ్లను కోరాను. అనుకున్నట్లే ప్రజలు బలమైన నమ్మకంతో 164 సీట్లు కూటమికి కట్టబెట్టి అధికారంలో నిలబెట్టారు. మీరు పెట్టిన ఈ పెద్ద బాధ్యతను అంతే శ్రద్ధతో నిర్వర్తించాలని అనుక్షణం భావిస్తాను. మూడు నెలల క్రితం ఏజెన్సీ ప్రాంతంలో పర్యటించినప్పుడు రోడ్ల నిర్మాణం విషయంలో అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికతో వస్తానని మాటిచ్చాను. ఇప్పుడు అదే ప్రణాళికతో రూ. 1000 కోట్లకు పైబడి నిధులు తీసుకువచ్చి డోలీ మోతల రహిత ఏజెన్సీ సాకారానికి మీ ముందుకు వచ్చాను.

గత ప్రభుత్వం నిధులను అడ్డగోలుగా వాడేసింది

గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సరైన రోడ్లు ఉండాలి. గిరిజన గ్రామాలు మారుమూల ప్రాంతాల్లో తక్కువ మంది జనాభాతో ఉంటాయి. వాటిని అనుసంధించాలనే గొప్ప సంకల్పంతో గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జన్ మన్ కార్యక్రమం తీసుకువచ్చింది. 500 జనాభా లోపు ఉన్న గ్రామాలకు కూడా అనుసంధాన రహదారులు వేయాలన్న గొప్ప సంకల్పానికి ప్రధాన మంత్రి జన్ మన్ కార్యక్రమం ఉపయోగపడుతుంది.



ప్రభుత్వంలో నిధులు లేని సమయంలో కూడా గత ప్రభుత్వం ఉన్న నిధులను అడ్డగోలుగా వాడేశారు. లెక్కా పత్రం లేకుండా నిధులను పక్కదోవ పట్టించారు.

### అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దగ్గరకు వెళ్లి నేను అడిగిన పని పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో గిరిజనుల గ్రామాల అభివృద్ధికి రోడ్లు వేయాలని కోరాను. అడిగిన వెంటనే ముఖ్యమంత్రి రూ. 49 కోట్లు ఇవ్వడం చాలా సంతోషం కలిగించింది. అడవితల్లిబాటకు ముఖ్యమంత్రి చంద్రబాబు బలం ఇచ్చారు.

నేను ఓట్ల కోసమో.. రాజకీయం చేయడం కోసమో ఇక్కడికి రాలేదు. ఓట్ల కోసం రాజకీయం కోసం అయితే స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ పేర్లు చెప్పేవాడిని కాదు. పార్టీలు, ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి. పార్టీల మధ్య వైరుధ్య భావాలు ఉండడం సహజం. అలా సిద్ధాంత బేధాలు ఉన్నంత మాత్రాన శత్రువులు అయిపోరు. ప్రజల అభివృద్ధి కోసం కూర్చుని మాట్లాడుకుంటే చాలా పనులు అవుతాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రాష్ట్రంలోని 13,326 పంచాయతీలకు జాతీయ పండుగల నిర్వహణకు సంబంధించిన నిధులను పెంచాం.

గత ప్రభుత్వంలో ఎన్నికయిన గ్రామాల సర్పంచులు అని చూడకుండా ఆ నిధులను మంచి కోసం వారికి అందించాం. ఇది మా చిత్తశుద్ధికి నిదర్శనం. అరకు వస్తున్న సమయంలో చుట్టూ కొండలు, లోయలు, టేకు మొక్కలు, జీడి తోటలు,రిసార్టులు, గిరిజన గృహాలు, పచ్చదనం చిగురిస్తున్న అందాలు కనిపించాయి. అడివితల్లికి ఏదో చేయాలన్న ఆలోచన నుంచి పుట్టిన కార్యక్రమమే అడవితల్లి బాట కార్యక్రమం. అరకు ప్రాంతం ఒక అద్భుతం. టూరిజం పూర్తి స్థాయిలో ఇక్కడ అభివృద్ధి చెందాలి. దేశం మొత్తం అరకు వైపు చూసేలా ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలి.

కూటమి ప్రభుత్వం అడవితల్లిబాటలో చేపట్టిన పనులు వారంలో ప్రారంభం అవుతాయి. అతి త్వరలో పూర్తవుతాయి. మారుమూల గిరిజన గ్రామాలను సైతం అనుసంధానం చేసేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుంది. రాష్ట్రంలో 2,605 గిరిజన ఆవాసాలు ఉంటే వాటిలో 1,177 ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటీ లేదు. ప్రస్తుతం



అడవితల్లిబాట కార్యక్రమంలో 1,069 ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటీ చేస్తున్నాం. మిగిలిన గ్రామాలకు కూడా సమీపకాలంలో పూర్తి చేస్తాం.

మాకు తన మన బేధం లేదు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా నిధులను ఖర్చు చేయడంలో బాధ్యతగా ఉంటాం. ఎక్కడ నిధులు ఖర్చు చేయాలి. ఎక్కడ లేదు అన్నది పూర్తిగా పరిశీలన చేశాకే ఖర్చు చేస్తాం. మీరు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయం. ఓట్లు వేసిన వారు తరతమ బేధం కూటమి ప్రభుత్వానికి లేదు. మీరు మా వాళ్లు. మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం. పెదపాడు గ్రామానికి వెళ్లిన తర్వాత అక్కడ ప్రజలు కొన్ని సమస్యలు నా దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే వాటికి పరిష్కారంగా 12 పనులను మంజూరు చేశాం. అరకు ప్రాంతంలో యువత గంజాయి సాగు వైపు మళ్లవద్దు.

గంజాయి తీసుకోవడానికి అలవాటు పడవద్దు. గంజాయ సమస్యను కూటమి ప్రభుత్వం సామాజిక, ఆర్థిక సమస్యగా భావిస్తోంది. కక్ష సాధింపులు ఏ మాత్రం లేకుండా గంజాయి నిర్మూలనకు నడుం బిగించాం. గంజాయి సాగువల్ల నేరాల్లో ఇరుక్కుంటే, దాన్ని వాడడం వల్ల ఆరోగ్యం నష్టపోతారు. స్థానికంగా ఉన్న యువత పర్యాటకం వైపు దృష్టి సారించండి. దీనిలో అపార అవకాశాలు ఉన్నాయి. చాపరాయి దగ్గర బ్రిడ్జి కావాలని కోరారు. పర్యావరణ అనుకూల బ్రిడ్జిని ఇక్కడ నిర్మించాలి. దానికి ఒక చక్కటి పరిష్కారం వెతుకుదాం.



నాకు సమయం ఇవ్వండి.

కూటమి ప్రభుత్వం వచ్చాక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతల కష్టం తప్పుతోంది. అనంతగిరి మండలం, పొలంగూడ గిరిజన గ్రామంలో బీటీ రోడ్డు వేయడంతో ఆ గిరిజన గ్రామంలో అంబులెన్స్ కూత మొదటి సారి వినిపించింది. ఈ అభివృద్ధి కార్యక్రమాల వల్ల మా కూటమి ప్రభుత్వానికి డబ్బులు వస్తాయనో ఓట్లు వస్తాయనో కాదు. మీ కష్టం కూటమి ప్రభుత్వ కష్టంగా భావిస్తోంది. కూటమి ప్రభుత్వం మీకు అండగా నిలబడుతుంది. ప్రజలతో మమేకమై తిరిగితే గిరిజనుల బాధలు, వేదనలు తెలుస్తాయి. నేను కూడా మా నాయకులకు అదే చెబుతాను.

### కాఫీ తోటలు పెరగడం వల్ల ఉపాధి మెండుగా లభిస్తుంది

అరకు కాఫీ దేశానికి ప్రసిద్ధి. ప్రస్తుతం అరకులో కాఫీ తోటలు 2.25 లక్షల ఎకరాల్లో ఉన్నాయి. మరో లక్ష ఎకరాల్లో కాఫీ తోటలు పెంచేందుకు, ఎత్తయిన ప్రాంతాల్లో ఉద్యానవనాలు పెంచేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి సాయం చేయాలని కలెక్టర్ కోరారు. దీనిపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి వెంటనే పనులను చేసేందుకు అనుమతులు ఇచ్చేలా ప్రయత్నిస్తాం. ఏ మాత్రం అవకాశం ఉన్నా అరకు ప్రాంతంలో కాఫీ తోటల పెంపుదలకు ప్రోత్సాహం ఇస్తాం. కాఫీ ఉత్పత్తుల సాగు పెరిగితే స్థానిక యువతకు ఉపాధి మెండుగా లభిస్తుంది. దీనివల్ల అరకు ప్రాంతంలో ప్రజల జీవన శైలి మెరుగవుతుంది. కలెక్టర్ గారు ఇచ్చిన సూచనపై దృష్టి సారిస్తాం.

### మూఢ నమ్మకాలు వద్దు.. అడవులను కాపాడండి

ఇంకా ఏజెన్సీ ప్రాంతాల్లో చేతబడి, చిల్లంగి వంటి మూఢ నమ్మకాలు అధికంగా ఉన్నట్టు పోలీసుల చెబుతున్నారు. మూఢ నమ్మకాలతో ఇటీవల 9 మందిని హత్య చేసినట్టు పోలీసు రికార్డులు చెబుతున్నాయి. ఈ కాలంలోనూ మూఢ నమ్మకాలు నమ్మడం సహేతుకం కాదు. మన మనసులో మంచి ఉంటే సాధించాలన్న బలమైన సంకల్పం ఉంటే మనల్ని ఎవరూ అడ్డుకోలేరు.

నన్ను అసెంబ్లీలోకి అడుగు పెట్టనివ్వం అన్న వాళ్లే ఇప్పుడు అసెంబ్లీలో అడుగుపెట్టలేకపోతున్నారు. మనసులో మంచి ఉంటే ఎదుటి వాళ్లు చెడు చేసినా మన సంకల్ప బలం మనల్ని కాపాడుతుంది. మనసుకు మెదడుకు మించిన శక్తి మరోకటి లేదు. ఒక మంచిని బలంగా కోరుకుంటే ఖచ్చితంగా అవుతుంది. మూఢ నమ్మకాల వైపు మళ్లవద్దు. పోలీసులు దీనిపై చైతన్యం నింపేలా వికాస్ అనే కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం.

చట్టాలను చేతులోకి తీసుకోవద్దు. అడవులపై కూడా నిర్లక్ష్యం వీడండి. సిగిరెట్లు తాగి నిర్లక్ష్యంగా పడవేయడం. అడవుల్లో చిన్న చిన్న మంటలు పెట్టడం వంటిపనులు చేయొద్దు. దీని వల్ల పెను నష్టం జరుగుతుంది. అమెరికాలోని లాస్ ఏంజల్స్ కార్చిచ్చు ఎంతటి విపత్తుని మిగిల్చిందో చూశాం అడవుల్లో కార్చిచ్చుల వల్ల మూగ జీవాలు యాతన అనుభవిస్తాయి.

### బంగారు భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం అవసరం

ప్రజల మనసులు గెలుచుకోవాలంటే వారికి వారి అవసరాలు, సౌకర్యాలు, వసతులు తీర్చే ప్రభుత్వం కావాలి. అలాంటి ప్రయత్నమే కూటమి ప్రభుత్వం చేస్తుంది. వచ్చే ఎన్నికల నాటికి మన్యం ప్రాంతంలో కూటమి ప్రభుత్వ పతాకాలు రెపరెపలాడాలి. మేము ఓట్ల కోసం ఏ పని చేయడం లేదు. కానీ మేము చేసిన అభివృద్ధి, గిరిజనుల కోసం పడే తపనే మమ్మల్ని ఏజెన్సీ ప్రాంతంలో నిలబెడుతుంది. రాష్ట్రంలో 15 సంవత్సరాల పాటు కూటమి ప్రభుత్వం ఉండాలి. అప్పుడే విభజన గాయల నుంచి, గత ప్రభుత్వం ఏర్పరిచిన దెబ్బల నుంచి బయటపడగలం. దీనికి ప్రజల ఆశీస్సులు కావాలి.

చిన్నాభిన్నం అయిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు చక్కదిద్దుతున్నారు. నేను ఎల్లపుడూ మీ మధ్యనే ఉంటూ మీ కష్టాలు వింటూ మీతోనే నడుస్తాను. రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం ఖచ్చితంగా అవసరం" అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఇంఛార్జ్ మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి , శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ , ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు , సుందరపు విజయ్ కుమార్ , పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్ , కమిషనర్ కృష్ణ తేజ , జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ , ఎస్పీ అమిత్ బర్దార్ , ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ దొన్ను దొర పాల్గొన్నారు.

### అడవితల్లి బాట మొదటి దశ కార్యక్రమం వివరాలు

- ప్రధాన మంత్రి జన్ మన్ పథకం
  (206 రహదారులు, 612.72 కిలోమీటర్ల మేర రోడ్లు, 239 అనుసంధాన గ్రామాలు, రూ. 555.61 కోట్ల నిధులు)
- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (343 రోడ్లు, 367 అనుసంధాన గ్రామాలు, 471.63 కిలోమీటర్ల రోడ్లు, రూ. 399.66 కోట్ల నిధులు)
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ నిధులు
  (9 రోడ్లు, 19 అనుసంధాన పంచాయతీలు, 48.85 కిలోమీటర్ల మేర రోడ్లు, రూ. 49.73 కోట్ల నిధులు)

# సోలార్ పవర్, రీజినల్ రింగ్ రోడ్, మూసి పునర్జీవం, విద్య మా ప్రాధాన్యం

- సింగపూర్ ప్రతినిధి బృందంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- తెలంగాణతో ఆర్థిక సంబంధాల బలోపేతంపై ఆసక్తి: కాన్సుల్ జనరల్ ఎడ్గర్ పాంగ్

హైదరాబాద్: గ్రీన్ పవర్ , రీజనల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవం, విద్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య రంగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సింగపూర్ కాన్సుల్ జనరల్ ప్రతినిధి బృందంతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సింగపూర్ కాన్సల్ జనరల్ ఎడ్గర్ పాంగ్ మాట్లాడుతూ తెలంగాణతో ఆర్థిక సంబంధాలు బలోపేతం చేసుకునేందుకు సింగపూర్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని, డిప్యూటీ సీఎం సహకారం, సందేశం కావాలంటూ పాంగ్ కోరారు.

గ్రీన్ ఎనర్జీ, రీజినల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవనం, విద్య తమ ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలని ఈ రంగాల్లో సింగపూర్ సంస్థలతో కలిసి పని చేసే అంశంపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. కొత్త గ్రీన్ పవర్ పాలసీలో భాగంగా సోలార్, హైడ్రో, పంపుడ్ స్టోరేజీ విభాగాలపై దృష్టి పెట్టినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్టు సింగపూర్ ప్రతినిధి బృందానికి వివరించారు. మొదటి దశలో 6,00 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు విడుదల చేశామని, ప్రతి పాఠశాలను 25 ఎకరాల విస్తీర్ణంలో



నిర్మిస్తున్నాము ఇది రాష్ట్ర ప్రభుత్వ డ్రీమ్ ప్రాజెక్టు అని వివరించారు.

తెలంగాణ రాష్ట్రం ఒక నగర రాజ్యం, అత్యధికంగా పట్టణాలు ఉన్నాయని పట్టణ అభివృద్ధి పైన రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టినట్టు తెలిపారు. సమావేశంలో సింగపూర్ పొలిటికల్ కాన్సుల్ వైష్ణవి వాసుదేవన్, సింగపూర్ హై కమిషన్ ప్రథమ ఆర్థిక సెక్రటరీ, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐను వాడలేదు

- 20 వేలు ఇస్తు రీల్స్ చేయిస్తున్నారు.
- మన్నే క్రిశాంక్ బీఆర్ఎస్ నేత
- బీఆర్ఎస్ నేత మన్నే క్రిశాంక్‌కు గచ్చిబౌలి పోలీసుల నోటీసులు
- హెచ్‌సియు అంశంలో సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు సర్క్యులేట్ చేశారని నోటీసులు

హైదరాబాద్: కాంగ్రెస్ డ్యామేజ్ కంట్రోల్ చేయడం ప్రారంభించింది. ఏఐను ఎక్కడ వాడలేదు. ఇటీవల హెచ్‌సియు లో విడుదల చేసిన ఫోటోలు విడియోలు అన్ని వాస్తవమే. మేము లీగల్‌గా ఎదుర్కొంటాం. జింకలు ఎందుకు రోడ్డు మీదకు వచ్చాయి. ఇళ్లలోకి కూడా వెళ్ళాయి అవన్నీ వీడియోలు ఉన్నాయి. అక్కడ జింకలు లేవు. అక్కడ నక్కలు ఉన్నాయని అన్నారు. ఆంక్షలు పెట్టారు,ఇక్కడ ఎవరు రావొద్దు అని ప్రకటన



చేశారు. ఏఐతో వీడియోలు సృష్టించారు అని అబద్ధాలు చెప్తుంది. ఏఐ గురించి మాట్లాడే అర్హత ఉందా కాంగ్రెస్ కు? జాతీయ స్థాయిలో ఆ వీడియోలు జింకలు, నెమళ్లున్నాయని తేలింది. 4 కేసులు నాపై పెట్టింది ప్రభుత్వం. జింకలు చనిపోవడానికి కారణం ఎవరు, ఆ చెట్లను నరకడానికి కారణం ఎవరు? వీటికి కారణం అయిన ఎవరిపైనా కేసులు పెట్టాలి. అందరూ వీడియోలు పెడుతున్నారు. 20 వేలు ఇస్తు రీల్స్ చేయిస్తున్నారు.

## జూన్ 10వ తేదీకి హంద్రీనీవా కాలువ

# వెడల్పు పనులు పూర్తి చేయడమే లక్ష్యం

- చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు పనులకు 3,800 కోట్ల రూపాయల కేటాయింపులు
- ఒక పోలవరం మినహా తెలంగాణ, దక్షిణాది భారతదేశంలో ఏ ఒక్క సింగల్ ప్రాజెక్టుకు ఇంత పెద్ద ఎత్తున కేటాయింపులు జరగలేదు
- ముఖ్యమంత్రి ఇచ్చిన గడువులోపు పనులు పూర్తి చేయాలంటే ఇది ఒక ఇంజనీరింగ్ ఛాలెంజ్
- రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్
- ఉరవకొండ వద్ద నుంచి రాగులపాడు వరకు హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు పనులను పరిశీలించిన రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

అనంతపురం: హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూన్ 10వ తేదీకి డెడ్ లైన్ విధించారని, అప్పటిలోపు హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేయడమే తమ లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు.

సోమవారం ఉరవకొండ - అనంతపురం మెయిన్ రోడ్డులో ఉరవకొండ పట్టణం వద్దనున్న హంద్రీనీవా కాలువ నుండి రాగులపాడు రోడ్డు వరకు 35వ ప్యాకేజీ కింద హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు పనులను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివ పయ్యావుల కేశవ్ పరిశీలించారు. ఉరవ కొండ వద్ద నుంచి రాగులపాడు వరకు హంద్రీనీవా ప్రధాన కాలువపై అధికారులతో కలిసి మంత్రి పర్యటించి పనులను సమగ్రంగా పరిశీలన చేశారు.

ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని పెంచాలనే ఉద్దేశంతో 2014-19 మధ్యలో అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హంద్రీనీవా కాలువ వెడల్పు పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ఆరోజున శరవేగంగా 40 శాతం పనులను పూర్తిచేస్తే ఆ తర్వాత అధికారంలోకి వచ్చినటువంటి ప్రభుత్వం కనీసం ఒక గంప మన్ను కూడా కాలువ మీద తీసేయలేదన్నారు.

తాము మళ్లీ తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి అనంతపురం జిల్లాపై ఉన్న ప్రత్యేక ప్రేమ, అభిమానంతో బడ్జెట్ కేటాయింపులపై చర్చ జరుగుతున్నప్పుడు చరిత్రలో ఎన్నడూ లేనటువంటి నిర్ణయాన్ని తీసుకోవడానికి సీఎం మాకు ప్రోత్సాహం ఇచ్చారన్నారు. ఒక ప్రాజెక్టు మీద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా దాదాపు 3,800 కోట్ల రూపాయల కేటాయింపులు ఎప్పుడూ జరపలేదన్నారు. ఒక పోలవరం మినహా రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున కేటాయింపులు ఒక బడ్జెట్లో జరిపినటువంటిది ఎక్కడా కూడా లేదన్నారు.

తెలంగాణ, దక్షిణాది భారతదేశంలో ఏ ఒక్క సింగల్ ప్రాజెక్టుకు ఇంత పెద్ద ఎత్తున కేటాయింపులు జరగలేదన్నారు. కేవలం కేటాయింపులు జరిపి ప్రచారం చేసుకునే ఆలోచన తమకు లేదని, పనులను కూడా వెంటనే ప్రారంభించామన్నారు. ఈ ఏడాది మార్చి 15 - 20వతేదీ మధ్య బడ్జెట్ అప్రూవల్ పూర్తి చేసుకుంటే, అప్పటికే సన్నద్ధత పనులు పూర్తి చేసుకుని 20 రోజుల్లోనే పనులు కూడా ప్రారంభమయ్యాయన్నారు. పెద్ద ఎత్తున పనులు ప్రారంభమయ్యాయని, అనంతపురం జిల్లాలో 82 కిలోమీటర్ల మేర ఉన్నహంద్రీనీవా కాలువలో 12 కిలోమీటర్ల కాలువ వెడల్పు పనులు ఇప్పటికే పూర్తిస్థాయిలో చేసేయడం జరిగిందన్నారు.

10 నుంచి 15 శాతం పని ఇప్పటికే పూర్తయిందన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జూన్ 10వ తేదీకి డెడ్ లైన్ విధించారన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ సిఈ, ఎస్ఈ, కాంట్రాక్టర్లు అందరూ కూడా ఇదే లక్ష్యంతో పని చేస్తున్నారన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన గడువులోపు పనులు పూర్తి చేయాలంటే ఇది ఒక ఇంజనీరింగ్ ఛాలెంజ్ అన్నారు. 20 ఏళ్లుపాటు కాలువలో ఎంత మట్టి ఎత్తివేశామో.. దాంట్లో 60 - 70 శాతం మట్టిని ఇప్పుడు తీయాల్సి వస్తుందన్నారు.

ఉరవకొండ నియోజకవర్గం నుంచి పలుమార్లు గెలిపించిన ప్రజలకు ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. జిల్లా ప్రజల రుణం తీర్చుకునేందుకు పెద్ద ఎత్తున కేటాయింపులు జరపడం, దానికి ముఖ్యమంత్రి పూర్తి స్థాయిలో సహకారం అందించి పనులు కూడా పూర్తి చేయాలని ప్రోత్సహించడం, జిల్లా తరపున రాష్ట్ర ముఖ్యమంత్రికి



ధన్యవాదాలు తెలిపారు. ఇది చరిత్రలో ఎన్నడూ జరిగినటువంటి విషయమని, ఇంత పెద్ద ఎత్తున పనులు జరుగుతుంటే ప్రతిపక్షం నాయకులు ఎక్కడా కాలువ మీద రాలేదని, నిర్మాణాత్మకమైన సలహాలు ఇవ్వలేదన్నారు.

కాలువ వెడల్పుతో పాటు భగవంతుడు సహకరిస్తే ఇంకా వెడల్పు చేయవచ్చుని, 3,800 క్యూసెక్కుల నీరు కాలువలో ఎలా తీసుకెళ్లాలో మొదటి దశలో తాము లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గత ముఖ్యమంత్రి గతంలో ఉరవకొండకి వచ్చి జలదీక్ష చేసి మూడు నెలల్లో హంద్రీ పనులు ప్రారంభిస్తాం అన్నారని, ప్రభుత్వం వచ్చాక ఐదేళ్లు మర్చిపోయారన్నారు.భైరవాణి తిప్ప ప్రాజెక్ట్, అప్పర్ పేరూరు ప్రాజెక్ట్, లాంటి వాటికి నీరు రావాలని, వేడల్పు చేసు కుంటూ వెళ్తేనే నీరు వస్తాయన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 08, ఏప్రిల్ 2025 ||

## ఒక్క అమరావతి రాజధానికే రూ.62వేల కోట్ల అప్పులా..?

- ఏపీ అప్పులపాల్జేసిన చంద్రబాబు
- అప్పులపై చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేయాలి.
- వక్ఫ్ బిల్లుపై వైసీసీ సరే...టీడీపీ వైఖరేంటి?
- పురంధేశ్వరి, పవన్ వ్యాఖ్యలు అర్థరహితం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**విజయవాడ:** అమరావతి రాజధాని 'స్వయం సమృద్ధి రాజధాని, దానంతట అదే అభివృద్ధి చెందుతుందని అబద్దాలు ప్రచారం చేసి..ఇప్పుడు రూ.62వేల కోట్లు అప్పులు తెస్తున్నారంటే..దీనిపై ఖచ్చితంగా చర్చించాలని, ఈ అప్పులపై సీఎం చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేయాలని, అఖిలపక్షంతో సమావేశం ఏర్పాటు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు.

నాడు చంద్రబాబు అధికారంలో లేనప్పుడేమో..రాష్ట్రాన్ని వైఎస్ జగన్ అప్పులపాల్జేశారని, రాష్ట్రం శ్రీలంకలా తయారవుతుందని ప్రచారం చేశారని రామకృష్ణ గుర్తుచేశారు. ఇప్పుడు చంద్రబాబు అధికారంలోకి వచ్చిన..పది నెలల్లో మీరు చేస్తున్నదేమిటి?, అసలు మీ ట్రాక్ రికార్డు ఏమిటని ప్రశ్నించారు. ఏప్రిల్ 1వ తేదీన ఆర్థిక సంవత్సరం ప్రారంభం కాగా, 3వ తేదీన కల్లా రూ.5,760 కోట్లు అప్పులు తెచ్చారన్నారు.

గత ఆర్థిక సంవత్సరమంతా రూ.90 వేల కోట్ల వరకు అప్పులు చేశారని, బడ్జెట్టు సైతం అప్పులమయమేనని వివరించారు. ఏపీఐఐసీ, మార్క్‌ఫెడ్, ఆంధ్రప్రదేశ్ మినరల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్, సివిల్ సప్లయీస్ కార్పొరేషన్, మార్క్‌ఫెడ్, ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్..అన్ని కార్పొరేషన్ల పేరుతో బడ్జెటేతర అప్పులు తెచ్చి..మొత్తం రాష్ట్రాన్ని అప్పులపాల్జేస్తున్నారని మండిపడ్డారు. నాడు వైఎస్ జగన్ ప్రభుత్వం కంటే..చంద్రబాబు వేగంగా అప్పులు చేస్తున్నారని తూర్పారబట్టారు.

అప్పులు చేయడమే సింగిల్ అజెండాగా పెట్టుకున్నారని, ప్రజలపై భారం మోపుతున్నారన్నారు. అమరావతి రాజధాని పేరుతో ఇప్పటివరకు హడ్కో 11వేల కోట్లు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు, ప్రపంచ బ్యాంకు నుంచి రూ.15వేల కోట్లు, తాజాగా జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ సంస్థతో రూ.5వేల కోట్లు అప్పులు...ఇలా మొత్తంగా రూ.31వేల కోట్లు తెస్తున్నారన్నారు. ఇవి చాలవనే రీతిలో ఇటీవల సీఎం చంద్రబాబు నివాసంలో జరిగిన ఏపీ సీఆర్డీఏ సమావేశంలో..మొత్తం రూ.62 వేల కోట్లకుగాను రాజధాని పనులకు టెండర్లు పిలిచినందును మరో రూ.31వేల కోట్ల అప్పులు తేవాలని నిర్ణయించడాన్ని రామకృష్ణ తప్పుపట్టారు.

ఒక్క అమరావతి రాజధాని కోసమే రూ.62వేలకోట్ల అప్పులు తెస్తున్నారని, ఇలా అప్పులు తేవడం ప్రపంచంలో ఎక్కడ్కెనా జరిగిందేమో.. నాకైతే తెలియదని, దీన్ని ప్రజలు ఎలా అర్థం చేసుకోవాలని రామకృష్ణ ధ్వజమెత్తారు. నాడు అమరావతి రాజధానికి గ్రాంట్ ఇస్తామనే రీతిలో కేంద్ర ప్రభుత్వం చెప్పిందనీ, పురంధేశ్వరీ మాట్లాడారని గుర్తుచేశారు.

విజయవాడ దాసరిభవన్‌లో ఆదివారం రామకృష్ణ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర వేసినప్పటికీ.. పట్టు విడవకుండా, ఈ బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు సుప్రీం కోర్టుకు వెళ్లేందుకు నిర్ణయంచాయని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 26 ప్రకారం ఏ మత సంస్థల్కెనా సరే..తమ వ్యవహారాలను వారే స్వయంగా వ్యవహరించుకునేలా స్వేచ్ఛ కల్పించగా.. దానికి విరుద్ధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం..పెత్తనం చేయడానికి, అన్యమతస్తులను అందులో భాగస్వామ్యం చేయడానికి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. అది..అంతటితోనే ఆగబోదనీ, ఖచ్చితంగా క్రైస్తవ ఆలయాలపైన, ఆస్తులపైన, మత వ్యవహారాలపైన దాడులు చేస్తారని, ఇదే ధోరణితో ముందుకు పోతారని, దేవాలయ భూములపైనా ఇదే కార్యక్రమాలు చేపడతారని ఆ రోజే కమ్యూనిస్టు పార్టీలు, కాంగ్రెస్ చెప్పాయని గుర్తుచేశారు.

### మైనార్టీల మనోభావాలు దెబ్బతీసేలా పురంధేశ్వరి వ్యాఖ్యలు

వక్ఫ్ అమెండ్‌మెంట్ బిల్లును..ఎవరూ చేయలేకపోయారని, అది ఎన్డీఏ ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ మాత్రమే చేయగలిగారని,




వాటితోపాటు త్రిబుల్ తలాక్, ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య రామాలయమంటూ బీజేపీ అధ్యక్షురాలు పురంధీశ్వరి చేసిన వ్యాఖ్యలు..మైనార్టీ మతస్తుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని రామకృష్ణ తూర్పారబట్టారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లల్లో దేశానికి గానీ, కనీసం ఒక్క హిందువులకుగానీ మేలు చేసిన అంశమేమిటో చెప్పాలంటూ ఆమెను సూటిగా రామకృష్ణ ప్రశ్నించారు.

2014 ఎన్నికల్లో ప్రస్తావించిన అంశాల్లో ఒక్కట్కెనా చేశారా?, రైతుల సంక్షేమం కోసం ఏం చేశారని నిలదీశారు. ఈ మోదీ పరిపాలనలో లక్షా 474మంది రైతులు, కూలీలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, దానిపై మీ దగ్గర జవాబేదీనీ ప్రశ్నించారు. పెరిగిన ధరలు తగ్గించలేకపోయారని, ఏడాదికి 2కోట్ల ఉద్యోగాల హామీ అటకెక్కిందని, విదేశాల్లో ఉండే బ్లాక్‌మనీని వెనక్కి రప్పిస్తామని చెప్పి..తుదకు వారితో లాలూచీ పడుతున్నారని మండిపడ్డారు. వక్ఫ్ బిల్లుకు వైసీపీ ఎంపీలు లోక్‌సభలో వ్యతిరేకంగాను, రాజ్యసభలో అనుకూలంగాను చేశారంటూ పురంధేశ్వరి వ్యంగ్యంగా మాట్లాడటాన్ని తప్పుపట్టారు.

బీజేపీ నేతలు.. వైసీపీ ఎంపీలతో మాట్లాడటంతోనే ఈ రకంగా వైసీపీతో లోపాయికారిక ఒప్పందాలు పెట్టుకుని..మళ్లీ దీనిపై పురంధేశ్వరి మీడియా ముఖంగా వ్యాఖ్యానించడం అర్థరహితమని ఖండిరచారు. పురంధేశ్వరి బీజేపీ స్టాండ్ చెప్పగా..అసలు టీడీపీ స్టాండ్ ఏమిటనేదీ అర్థం కావడంలేదన్నారు. వైసీపీ లోక్‌సభలో వ్యతిరేకంగాను, రాజ్యసభలో అనుకూలంగాను ఓటేసిందని, దీంతో ముస్లింలకు ద్రోహం చేసిందంటూ టీడీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారన్నారు.

కనీసం లోక్‌సభలోన్కెనా వైసీపీ వ్యతిరేకించగా... టీడీపీ లోక్‌సభలోను, రాజ్యసభలోను వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా ఓటేశారని, అది ముస్లింలకు ద్రోహం చేసినట్లు కాదా? అనేదీ వారు గుర్తెరగాలన్నారు. పవన్ కల్యాణ్..పేద ముస్లింల అభివృద్ధి కోసమే ఈ బిల్లు తెచ్చినట్లు వ్యాఖ్యానించారని, పవన్‌కు స్క్రిప్ట రాసిన వారు..ఈ విషయాన్ని కనిపెట్టాడని, ఆయన్ని అభినందించాలంటూ ఎద్దేవా చేశారు.

## దేశం మా వైపే చూస్తోంది

- అభివృద్ధికి చిరునామా తెలంగాణ
- మంత్రి పొన్నం ప్రభాకర్
- సామాజిక న్యాయం, సాధికారతపై కేంద్ర సామాజిక న్యాయ మంత్రి డా.వీరేంద్ర కుమార్ అధ్యక్షతన డెహ్రాడూన్‌లో రెండు రోజుల చింతన్ శివిర్ కార్యక్రమం
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్,సీతక్క



**డెహ్రాడూన్:** తెలంగాణలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో సామాజిక రుగ్మతలను తొలగించడానికి దేశానికి దిక్సూచిగా కుల గణన చేశామని తెలిపారు. దీనిని బీసీ కమిషన్ ఆధ్వర్యంలో ప్లానింగ్ డిపార్ట్మెంట్ లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులతో పారదర్శకంగా చేసిందని వెల్లడించారు.

కుల గణన సర్వేలో తెలంగాణ లో బీసీలు 56 శాతం ఉన్నారని వారికి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్నామని తెలిపారు. బీసీలకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి శాసన సభ, శాసన మండలిలో బిల్లు చట్టం చేసుకొని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందని తెలంగాణ సామాజికంగా సమానత్వం సాధించాలంటే కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు పెంపుకు మద్దతు తెలపాలని కోరారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్,యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ,యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ లను ప్రభుత్వం స్థాపించిందని విద్యకు ప్రజా పాలన ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సంవత్సర కాలంలో 69 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు.

నిరుద్యోగ యువతకు బీసీ ,ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి తెలంగాణ ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్నీ ప్రారంభించిందని తెలిపారు.. మొదటి ఏడాది 6 వేల కోట్లతో 4 లక్షల మందికి ఆర్థిక వృద్ధి సాధించడానికి 50 వేల నుండి 4 లక్షల వరకు ఆర్థిక సహాయం చేసి వారికి జీవనోపాధి కల్పిస్తుందని తెలిపారు.

తెలంగాణ లో వివిధ కార్పొరేషన్‌ల ద్వారా చాలా అద్భుతమైన పథకాలు కొనసాగుతున్నాయని పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం చేయడానికి కళ్యాణ లక్ష్మి,విదేశాల్లో చదువుకునే విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్షిప్ , గీతా కార్మికుల రక్షణకు సేఫ్టీ కిట్స్ , బీసీ స్టడీ సర్కిల్ ల ద్వారా నిరుద్యోగ విద్యార్థులకు గ్రూప్స్, బ్యాంక్, డీఎస్సీ శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం మహిళలకు రైతులకు పెద్ద పీఠ వేస్తుందన్నారు. మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా ఆర్టీసీ ప్రయాణం అందిస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళలకు ఎన్నో పథకాలు ప్రారంభించిందన్నారు. రైతులకు 2 లక్షల వరకు రైతు రుణమాఫీ ,సన్న వడ్ల కు 500 బోనస్ , పంట నష్టపరిహారం , రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,,సన్న బియ్యం పంపిణీ,మహా లక్ష్మి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్ తదితర సంక్షేమ పథకాలు అందించడంతో పాటు పెట్టుబడులకు రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధిపై వివిధ రాష్ట్రాల మంత్రులు అభినందించారు.

### తిరునాళ్లు ప్రజలు ఆనందంగా జరుపుకునే వాతావరణం

## మన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం



- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ.

**దర్శి,మహానాడు:** దర్శి మండలం, రాజంపల్లి గ్రామంలో సోమవారం రాత్రి ప్రసన్నాంజనేయ స్వామి తిరుణాల మహోత్సవంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి - డాక్టర్ కడియాల లలిత్సాగర్ దంపతులు పాల్గొని రాజంపల్లి గ్రామ టిడిపి నాయకులు మరియు కుంచేపల్లి గ్రామ టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభ లపై ప్రశాంగించారు.

ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ... ప్రజలు మన కూటమి ప్రభుత్వ పది నెలల పాలనలో ఆనందంగా స్వేచ్ఛగా జీవిస్తున్నారన్నారు, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు. ఎలాంటి కక్షలు కార్పన్యాలు లేకుండా గ్రామాలలో మంచి వాతావరణం నెలకొందన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో విధులు వినాశకర చర్యలు వర్గ వైశాల్యాలు కులమతాల విద్వేషాలతో రాష్ట్రం రగిలిపోయిందన్నారు. అందుకు భిన్నంగా మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు గారి సారధ్యంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుంది. అదే స్ఫూర్తితో దర్శి ప్రాంతంలో అభివృద్ధి వైపు మన నడక ప్రారంభమైంది ఐదేళ్ల నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టులను ముందుకు తీసుకు వెళుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తూ పల్లెల్లో ప్రగతి కోసం నిరంతరం కృషి జరుగుతుందని అన్నారు. దర్శి నియోజకవర్గం అంటే ఆషామశి నియోజకవర్గం కాదు... అన్ని తెలుసుకొని, అన్నిటికి సిద్ధపడి... రాబోయే 25 సంవత్సరాలు దర్శి నియోజకవర్గ ప్రజలతో ప్రయాణం కొనసాగించాలని నిర్ణఇంచుకొనే రావటం జరిగినది... కావున మీ అందరి సహకారంతో దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి వివరించారు.

ఈ కార్యక్రమంలో కుంచేపల్లి గ్రామ టిడిపి నాయకులు, రాజంపల్లి గ్రామ టిడిపి నాయకులు వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ ఫణిదపు వెంకట్రామయ్య, దామ క్రిష్ణా, దారం సుబ్బారావు, తదితరులు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అడవి తల్లి బాటతో గిరిజన గ్రామాలకు మహర్ధశ

- పెదపాడు గ్రామంలో గిరిజనాభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- రూ. 2.12 కోట్ల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన
- పెదపాడులో గిరిజనులతో ముఖాముఖి
- ఆరు నెలల్లో 12 అభివృద్ది కార్యక్రమాల పూర్తికి హామీ

**డుంబ్రిగూడ:** గిరిజన గ్రామాల అభివృద్ధికి లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడవి తల్లి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా, డుంబ్రిగూడ మండల పరిధిలోని పెదపాడు గ్రామంలో తారు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధాన మంత్రి జన్ మన్ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పీవీటీజీ గ్రామాల్లో అభివృద్ధికి బాటలు వేస్తూ ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసింది.

అడవితల్లి బాట కార్యక్రమం ద్వారా గిరిజన గ్రామాల్లో రహదారులు,




డ్రెయిన్లతో పాటు పాఠశాలలు, తాగునీటి సౌకర్యం, ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంతో గిరిజన గ్రామాలకు మహర్ధశ పట్టనుంది. అడవితల్లి బాట కార్యక్రమంలో భాగంగా చాపరాయి నుంచి పెదపాడు వరకు 2.2 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డును రూ. 2.12 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు.

### 12 సమస్యలు.. ఆరు నెలల గడువు

అడవితల్లి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అనంతరం పెదపాడు గ్రామస్తులతో పవన్ కళ్యాణ్ ముఖాముఖి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన పాంగి మాధురి (మ్యాగీ) అనే మహిళ సౌకర్యాలు లేక తాము పడుతున్న ఇబ్బందులు గ్రామస్తుల తరఫున పవన్ కళ్యాణ్ కి తెలియజేస్తూ అర్జీ సమర్పించారు. గ్రామానికి ప్రధాన సమస్య అయిన రహదారి నిర్మాణంతోపాటు చాపరాయి గడ్డ వద్ద బ్రిడ్జి నిర్మించాలని కోరారు.

వర్షాకాలంలో గడ్డ పొంగితే రెండు, మూడు వారాలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయని వాపోయారు. వాటితోపాటు తాగు నీరు, పాఠశాల భవనం నిర్మాణం, గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం, డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్, రచ్చబండ నిర్మాణంతో పాటు లైబ్రరీ, విలేజ్ హెల్త్ క్లినిక్, సెల్ టవర్ నిర్మించాలంటూ వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. పెదపాడు గ్రామస్తులు కోరిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తులు కోరిన 12 అభివృద్ధి కార్యక్రమాలను ఆరు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజనుల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్టు స్పష్టం చేశారు. ఓట్లు వేసినా వేయకపోయినా గిరిజనులకు అండగా నిలబడడం మన బాధ్యత అని అడగగానే నిధులు విడుదల చేశారు.

పోరాట యాత్ర సమయంలో కురిడి గ్రామానికి కాలినడకన వెళ్లడం వల్ల గిరిజనులు పడుతున్న కష్టం తెలిసిందని.. అప్పుడే గిరిజన గ్రామాల అభివృద్ధికి నా వంతు కృషి చేయాలని నిర్ణయించుకున్నట్టు చెప్పారు.

### మా దేవుడు.. మా గ్రామానికి వచ్చాడు..

అడవితల్లి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు పెదపాడుకు వచ్చిన ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ కి స్థానిక గిరిజనులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. గ్రామ శివారుకి ఎదురువచ్చిన గిరిజన మహిళలు మా కష్టాలు తీర్చే మా దేవుడు.. మా గ్రామానికి వచ్చాడు అంటూ గిరిజన తెగకు చెందిన కోది భాషలో పాటలు పాడుతూ.. హారతులతో స్వాగతం పలికారు. ప్రకృతి ఒడి నుంచి సేకరించిన పూలతో దండలు చేసి ఆయనకు వేశారు. గ్రామ శివారు



నుంచి పెదపాడు మహిళలు సంప్రదాయ థింసా నృత్యంతో గ్రామంలోకి ఆహ్వానించారు. పవన్ కళ్యాణ్ వారితో పాటు కాలనడకన పెదపాడుకు చేరుకున్నారు. అనంతరం శాస్త్రోక్తంగా అడవితల్లి బాట కార్యక్రమంలో భాగంగా రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

### గిరిజన ఉత్పత్తుల పరిశీలన

గ్రామపర్యటనలో భాగంగా గిరిపుత్రులు తమ ప్రాంతంలో సేంద్రీయ పద్ధతిలో పండించే గిరిజన ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. చింతపండు, పనస, అడ్డకాయ పిక్కలు, శనగకాయలు, చేమగడ్డలు, జీడి పిక్కలతో పాటు చిరు, కాఫీ గింజలను పరిశీలించారు.

### గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార కిట్ల పంపిణీ

పెదపాడు గ్రామ పర్యటనలో భాగంగా అద్దె ఇంట్లో నిర్వహిస్తున్న మినీ అంగన్వాడీ కేంద్రాన్ని పవన్ కళ్యాణ్ సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో చదువుకుంటున్న చిన్నారులతో ముచ్చటించి వారికి పుస్తకాలు, స్వీట్లు పంచారు. మినీ అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణులు, బాలింతలకు గుడ్లు, పాలు, రాగిపిండి, వేరుశనగ చిక్కీ, బాలామృతం, ఎండు ఖర్జూరంతో కూడిన పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులతో కలిసి మొక్కలు నాటారు.

### కురుడి గ్రామస్తుల కృతజ్ఞతలు

ప్రజా పోరాటయాత్ర సమయంలో తమ గ్రామానికి వచ్చి సమస్యలు




తెలుసుకోవడంతో పాటు అధికారంలోకి వచ్చిన వెంటనే గుర్తు పెట్టుకుని మరీ సమస్యలు పరిష్కారానికి కృషి చేసిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని కురిడి గ్రామస్తులు కలిసి.. ధన్యవాదాలు తెలియజేశారు. పోరాట యాత్రలో పవన్ కళ్యాణ్ దృష్టికి సమస్యలు తీసుకువచ్చిన గిరిజన మహిళ రాములమ్మను చూడగానే గుర్తుపట్టి ఆప్యాయంగా పలుకరించి హత్తుకున్నారు. ఇన్నేళ్లు గడచినా తమను గుర్తు పెట్టుకుని ఆప్యాయంగా పలుకరించడంతో కురిడీ గ్రామస్తులు భావోద్వేగానికి గురయ్యారు.

పోరాట యాత్ర సమయంలో మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ తీసుకుంటున్న చిట్టిబాబు అనే యువకుడు పవన్ కళ్యాణ్ గారిని కలవగా తన వంతు ప్రోత్సాహం అందించారు. సోమవారం పెదపాడు గ్రామంలో చిట్టిబాబు పవన్ కళ్యాణ్ ని కలిసి ఇటీవల థాయ్ ల్యాండ్ వేదికగా జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో తానుసాధించిన విజయాలను ఆయనకు వివరించారు.

### చాపరాయి గెడ్డలో నడుస్తూ.. సమస్యలు వింటూ..

పెదపాడు నుంచి తిరుగు ప్రయాణంలో పోతంగి గ్రామ పంచాయతీ పరిధిలోని 8 గ్రామాల ప్రజలు పవన్ కళ్యాణ్ ని కలిసి సమస్యలపై అర్జీ ఇచ్చారు. చంపపట్టి గెడ్డ మీద ఉన్న బ్రిడ్జి హుదూద్ తుపాన్ సమయంలో ధ్వంసం అయ్యిందని, ఇప్పటి వరకు పునర్నిర్మాణం చేపట్టలేదని



చెప్పారు. గెడ్డ పొంగినప్పుడు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతునాయని, గర్భిణులు, అనారోగ్య పీడితులను అత్యవసరంగా ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులతో పాటు చాపరాయిలో నడుస్తూ ఆయా గ్రామాల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బ్రిడ్జి నిర్మాణం ప్రక్రియ తక్షణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.



### అడ్డాకుల టోపీ ధరించి.. కోది భాషలో ప్రసంగించి...

గిరిజన గ్రామాలను అభివృద్ధి బాట పట్టించేందుకు అల్లూరి సీతా రామరాజు జిల్లా పర్యటకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆద్యంతం అడవి బిడ్డలతో మమేకం అయ్యారు. గిరిజన సంప్రదాయ కోదీ భాషలో పెదపాడు గ్రామస్తులు స్వాగత సత్కారాలు చేయగా, పవన్ కళ్యాణ్ కూడా కోదీ భాష తెలుసుకుని అదే భాషలో ప్రసంగించి అందర్నీ ఆశ్చర్యపరిచారు. కోదీ భాషలోనే పెదపాడు, కురిడీ గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు.

కోదీ భాషలోనే వారు తన ఎదుట ఉంచిన 12 సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు మండుటెండలో తనకు స్వాగతం పలికేందుకు వచ్చి.. తనతోపాటు నడిచిన అలసిన గిరిజన మహిళలకు వాహన శ్రేణి నుంచి తాగునీటి సీసాలు తెప్పించి స్వయంగా అందజేశారు. పెదపాడుకు చెందిన గిరిజనుడు అడ్డాకులతో స్వయంగా కుట్టిన టోపీని పవన్ కళ్యాణ్ కి అలంకరించారు.

ఈ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధన తీరుని పరిశీలించారు. త్వరలో నూతన పాఠశాల నిర్మిస్తానని హామీ ఇచ్చి వారికి తమాషా పిట్టకథల పుస్తకాలు, స్వీట్లు పంచారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ శ్రీ కృష్ణ తేజ, అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దార్, అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ బాలా నాయక్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ దొన్ను దొర, జనసేన నాయకులు వంపూరు గంగులయ్య, చెట్టి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 08, ఏప్రిల్ 2025

# వెంకన్న.. వ్యాపార వస్తువా?

మొదటి పేజీ తరువాయి..

టీటీడీ ఆలయం నిర్మించాలన్న కోరిక పుట్టింది. ఆ భూముల మధ్యలో టీటీడీ ఆలయం ఉంటే.. తమ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలవుతుందన్నది సదరు కంపెనీ అసలు వ్యాపార వ్యూహం. దానితో వైఎస్ ద్వారా ప్రతిపాదనలు పంపటం, దానిని ఆయన టీటీడీ పాలవర్గానికి పంపించడం చకచకా జరిగిపోయింది.

సీఎం నుంచి టీటీడీకే ప్రతిపాదన వచ్చింది కాబట్టి, ఇక పాలకవర్గం ఆమోదమే తరువాయని, భక్తకోటితో పాటు డీఎల్ఎఫ్ కంపెనీ కూడా ఆశించింది. స్వయంగా సోనియమ్మ ముద్దుల అల్లుడు రాబర్ట్ వధేరా, సీఎం వైఎస్ చెప్పిన తర్వాత.. ఇక కానిది ఏముందన్నది వారి ధీమాకు అసలు కారణం. అయితే బోర్డులో కథ అడ్డం తిరిగింది.

ముంబయి శివారు ప్రాంతంలో డీఎల్ ఎఫ్ కంపెనీకి చెందిన రియల్ ఎస్టేట్ వెంచర్ల మధ్యలో.. టీటీడీ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం ససేమిరా కుదరదని, బోర్డులో సభ్యుడయిన డాక్టర్ ఓ.వి.రమణ మొండికేశారు. అసలు మహారాష్ట్ర ప్రభుత్వమే షిప్పింగ్ యార్డుకు చెందిన 5 ఎకరాల భూమి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నప్పుడు, ప్రైవేటు వ్యక్తుల భూముల్లో గుడి నిర్మించడం ఎందుకని అడ్డం తిరిగారు.

టీటీడీ అక్కడ గుడి నిర్మిస్తే డీఎల్ఎఫ్ కంపెనీ భూముల రేట్లు పెరిగేందుకు ఉపయోగపడుతుందని, ఇది దేవుడిని మార్కెట్ చేసుకునేందుకు, బోర్డు అంగీకరించడమే అవుతుందని రమణ వాదించారు. దానిని మిగిలిన సభ్యులు కూడా బలపరచడంతో.. డీఎల్ఎఫ్ వెంచర్ల మధ్యలో టీటీడీ ఆలయం నిర్మించాలన్న ప్రతిపాదనకు, పురిట్లోనే ఫుల్‌స్టాప్ పడింది. అప్పట్లో దానిని అడ్డుకున్న డాక్టర్ ఓవి రమణ.. మాజీ ప్రధాని దేవెగౌడ సారథ్యంలోని జనతాదళ్‌కు జాతీయ కోశాధికారిగా ఉన్నారు.


సీన్‌కట్ చేస్తే.. చెన్నై శివారు ప్రాంతాల్లోని జీ స్క్వేర్ రియల్ ఎస్టేట్ కంపెనీ ఉంది. ఆ కంపెనీకి తమ భూముల్లో టీటీడీ ఆలయం నిర్మించుకోవాలన్న చిన్న ముచ్చట వేసింది. కోరిక నెరవేర్చుకునేందుకు ఆగమేఘాలపై రంగంలోకి దిగిన సదరు కంపెనీ పెద్దలు.. ఏపీలోని అధికారులను కలసి, తమ మనసులో మాట బయటపెట్టారు. అక్కడ టీటీడీ దేవాలయం నిర్మిస్తే బాగుంటుందని, అందుకయ్యే ఖర్చులన్నీ తామే భరిస్తామని.. ఆలయ నిర్మాణం తర్వాత దాని నిర్వహణ భాధ్యతను టీటీడీకే అప్పగిస్తామని ప్రతిపాదించారు.

ఆ ప్రతిపాదనకు మహాముచ్చట పడ్డ అధికారులు, తమదైన శైలిలో పావులు కదిపారు. ఫలానా కంపెనీ ఆసామీ తమ భూముల్లో, సొంత ఖర్చుతో ఆలయం నిర్మిస్తామంటున్నారని, దానిని ఆమోదించడం వల్ల ప్రభుత్వానికి నయాపైసా ఖర్చు ఉండకపోగా, టీటీడీకి పెద్ద ఆస్తి-ఆదాయం జమిలిగా కలసి వస్తాయని.. ముఖ్యమంత్రికి 'ఆర్థిక-కమ్ ఆధ్మాత్మిక' కోణంలో వివరించారట.

దానితో ప్రభుత్వంపై ఆర్థిక భారం లేకపోగా, పక్క రాష్ట్రంలో టీటీడీ ఆలయం నిర్మించినట్టు ఉంటుందన్న ఆలోచనతో, సీఎం దానిని అంగీకరించారట. అయితే ఆలయం గురించి ఇన్ని స్కెచ్‌లు వేసి చూపిన అధికారులు, సదరు కంపెనీ వ్యాపారంతోపాటు.. టీటీడీ ఆలయం నిర్మించడం వల్ల దానికి కలిగే మేళ్లను గురించి మాత్రం ప్రస్తావించలేదట.

సహజంగా అధికారులు సీఎంల వద్దకు ఏమైనా ప్రతిపాదన పెడితే, ముందుగా.. దానివల్ల ప్రభుత్వానికి ఆర్థిక భారం ఉండదన్న లౌక్యనీతిని ప్రదర్శిస్తారు. పైగా దాని వల్ల ప్రభుత్వానికి, ముఖ్యంగా ఆ ముఖ్యమంత్రులకు వచ్చే మంచి పేరును ముందుపెడుతుంటారు. దానితో ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉండదన్న కోణంలో మాత్రమే ముఖ్యమంత్రులు, అధికారుల ప్రతిపాదనలను అంగీకరిస్తుంటారు. చెన్నై శివార్లలో జీ స్క్వేర్ నిర్మించతలపెట్టిన, టీటీడీ ఆలయ కథ కూడా ఇదేనన్నది సచివాలయ వర్గాల సమాచారం.

నిజానికి తమిళనాడు రాష్ట్రం చెన్నై రాజధాని నగర శివార్లలో ఈ కంపెనీ భారీ వెంచర్లు, హౌసింగ్ ప్రాజెక్టులు నిర్మిస్తోంది. దక్షిణ భారత దేశంలోనే ప్రసిద్ధి చెందిన ఈ కంపెనీ చెన్నై, కోయంబత్తూర్, ట్రి చీ, హెూసూర్, మైసూర్, బళ్లారిలో హౌసింగ్ వెంచర్లను విజయవంతంగా నిర్మించింది. దీనికి తెలంగాణ లోని హైదరాబాద్, కర్నాటకలో కూడా మంచి మార్కెట్ ఉంది. బిఎన్‌రెడ్డి నగర్, షాద్‌నగర్ వైపు వెంచర్లు వేసింది. 60 ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల్లో 4500 మంది కస్టమర్లను కలిగి ఉన్న ఈ సంస్థకు స్టార్ క్రికెటర్ ధోనీ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారంటే, జీ స్క్వేర్ కంపెనీ రియల్ ఎస్టేట్ రంగంలో ఎంత లబ్ధప్రతిష్ఠురాలన్నది అర్థమవుతూనే ఉంది. ఇప్పటిదాకా ఈ సంస్థపై ఎలాంటి ఆరోపణలు లేవు. ఇంత పెద్ద కంపెనీ చెన్నై పోరూర్ చిరునామాతో.. తమ భూముల్లో వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించుకోవాలన్న కోరిక పుట్టింది. అందులో తప్పులేదు. వందల ఎకరాల భూమి ఉన్నందున, అక్కడ తమకు నచ్చిన దేవుడి ఆలయం నిరభ్యంతరంగా నిర్మించుకోవచ్చు. పైగా దానికి ఎవరి అనుమతులు, లైసెన్సులూ అవసరం లేదు. దేశంలో ఆ లెక్కన వందల సంఖ్యలో ప్రైవేటు వ్యక్తులు షిర్డిసాయిబాబా ఆలయాలతోపాటు, ఇతర దేవుళ్ల ఆలయాలూ నిర్మించారు.



తెలంగాణలోని ముచ్చింతల్‌లో కూడా మహా సిమెంట్ యజమాని, మైహెూం కంపెనీ అధిపతి రామేశ్వర్‌రావు కూడా ముచ్చింతల్‌లోని తమ భూముల్లో, సమతామూర్తి రామానుజ విగ్రహం నిర్మించి ఆలయం నిర్మించారు. దానికి దేశంలోని ప్రముఖులను పిలిచారు. రాష్ట్రపతి రామనాథ్ కోవిందు, హెూంమంత్రి అమిత్‌షా సహా రాష్ట్ర, జాతీయ స్థాయి వీవీఐపీలంతా హాజరయ్యారు. సహజంగానే దానితో దాని పరిసర ప్రాంతాల్లోని భూముల రేట్లకు రెక్కలొచ్చాయి.

ఇప్పుడు చెన్నై శివార్లలో జీ స్క్వేర్ రియల్టర్స్ కూడా.. ఇదే కోణంలో అక్కడ టీటీడీ ఆలయం నిర్మింపచేసుకునేందుకు ప్రయత్నిస్తోందన్న వ్యాఖ్యలు భక్తుల్లో వినిపిస్తున్నాయి. నిజంగా ఈ కంపెనీకి వెంకన్న స్వామిపై అంత భక్తి ప్రపత్తులుంటే.. తానే వేరే ప్రాంతంలో ఓ పది ఎకరాలు కొనుగోలు చేసి, దానిని టీటీడీకి విరాళంగా ఇచ్చి తమ ఖర్చులతో ఆలయం నిర్మించాలని కోరవచ్చు కదా? అందుకు భిన్నంగా తమ రియల్ ఎస్టేట్ వెంచర్‌లోనే ఆలయ నిర్మాణం చేయాలని ఎందుకు కోరినట్లు?


దాని వల్ల ఆ వెంచర్‌లోని భూముల ధరలకు డిమాండ్ వచ్చి, కంపెనీకి లాభాలపంట పండిస్తుంది కదా? అంటే స్వామిని అడ్డం పెట్టుకుని రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తారా? వెంకన్న ఏమైన్నా వ్యాపార వస్తువా? ఆయనేమైనా రియల్ ఎస్టేట్ కంపెనీ మార్కెటింగ్ మేనేజరా?అని విరుచుకుపడుతున్నారు. అన్నట్లు.. ఈ కంపెనీ రెండేళ్ల క్రితం తిరుమలపై గెస్ట్‌హౌస్ నిర్మాణం కోసం, ఒక భూమిని 20 కోట్లతో ఆక్షన్‌లో తీసుకుందట.

ఒకవేళ ఇలాంటి ప్రతిపాదనలు టీటీడీ ఆమోదిస్తే.. భవిష్యత్తులో వివిధ రాష్ట్రాల్లోని అన్ని రియల్ ఎస్టేట్ కంపెనీలు, తమ వెంచర్లలో టీటీడీ ఆలయాలు నిర్మించాలని, అందుకు అయ్యే ఖర్చును కూడా తామే భరిస్తామని ప్రతిపాదించే ప్రమాదం లేకపోలేదని భక్తులు హెచ్చరిస్తున్నారు. ఆ రకంగా వెంకన్న స్వామిని వ్యాపార వస్తువుగా మార్చడం ద్వారా, ఆధ్యాత్మిక వ్యాపారం చేసినవారవుతారని వ్యాఖ్యానిస్తున్నారు. కాగా ఈ ప్రతిపాదనను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వ్యతిరేకిస్తున్నారని, దేవుడి ని వ్యాపార వస్తువుగా మార్చేందుకు చైర్మన్ అంగీకరించడం లేదన్న చర్చ టీటీడీ వర్గాల్లో జరుగుతోంది.

నిజానికి ఒక ప్రాంతంలో టీటీడీ ఆలయం నిర్మించాలంటే దానికి అనేక నిబంధనలు ఉంటాయి. ఆలయ నిర్మాణానికి ఆ భూమి అనుకూలంగా ఉందా? లేదా? మట్టి ఎలాంటిది? లూజ్ సాయిల్ ఉంటే అది ఆలయ నిర్మాణానికి పనికిరాదు. ఆగమాలకు అనుకూలంగా ఉందా? పరిసర ప్రాంతాల స్థితిగతులేమిటి అన్న అంశాలను పరిశీలించిన తర్వాతనే ఆలయ నిర్మాణాన్ని ప్రారంభిస్తారని టీటీడీకి చెందిన ఓ అధికారి వెల్లడించారు. ఆ ప్రకారంగా, చెన్నైలో జీ స్క్వేర్ కంపెనీ ప్రతిపాదించిన భూమి స్వరూపం ఏమిటో పరిశీలించాల్సి ఉంటుందంటున్నారు.

## చెన్నైలో సొంత స్థలాలుండగా మళ్లీ ప్రైవేట్‌కి ఎందుకు?

కాగా చెన్నై నగర నడిబొడ్డున ఉన్న టీ న గర్‌లో టీటీడీకి ఇప్పటికే 2 ఎకరాల స్థలంలో గోపురం లేని ఆలయం ఉంది. పైన గెస్ట్‌హౌసులున్నాయి. ప్రతి శనివారం భక్తులు అక్కడ భారీ సంఖ్యలో వస్తారు. అది కాకుండా దివంగత మాజీ సీఎం జయలలిత, టీటీడీకి ఇచ్చిన ఆరు ఎకరాల స్థలం ఖాళీగానే ఉంది. అక్కడ భక్తుల విరాళాలతో ఆలయం నిర్మించుకునే వెసులుబాటును టీటీడీ ఎందుకు ఉపయోగించుకోవడం లేదన్నది భక్తుల ప్రశ్న.



# తక్కువ సమయంలోనే తారా స్థాయికి...
# వృద్ధి రేటులో దేశంలో 2వ స్థానం

## జగన్ హయాంలో రాష్ట్రం గుల్ల


2019-20లో వృద్ధి రేటు 3.70%

2020-21లో వృద్ధి రేటు 1.52%

2021-22లో వృద్ధి రేటు 7.14%

2022-23లో వృద్ధి రేటు 6.51%

2023-24లో వృద్ధి రేటు 6.19%




## చంద్రబాబు గారి హయాంలో (2024-25) 8.21%

(సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ నివేదిక)

# AP achieves second-highest growth rate in India

BSN MALLESWARA RAO
@ Vijayawada

ACCORDING to the data released by the Union Ministry of Statistics and Programme Implementation (MoSPI), Andhra Pradesh achieved the second-highest economic growth rate in India for 2024-25, with a growth rate of 8.21%. Tamil Nadu tops the list with a 9.69% growth rate.

At constant prices based on the year 2011-12, Andhra Pradesh registered a Gross State Domestic Product (GSDP) of ₹8,65,013 crore, up from ₹7,99,400 crore in 2023-24. The State's economic growth rate was 6.19% in 2023-24.

Assam ranked third with a 7.94% growth rate, followed by Rajasthan 7.82%, Haryana 7.55%, and Chhattisgarh 7.51%. Telangana registered a 6.69% growth rate, with a GSDP of ₹8,16,835 crore.

Notably, 15 States and UTs' growth rate for the year 2024-25 has not been revealed yet by MoSPI, including prominent States like Bihar, Gujarat, Kerala, Uttar Pradesh and Delhi.

Andhra Pradesh's growth can be attributed to its strong agriculture, manufacturing and services sectors, with significant investments in IT, electronics, automobiles and renewable energy. The State is also a top performer in implementing the Business Reforms Action Plan (BRAP). P4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 08, ఏప్రిల్ 2025 ||





## మెడికల్ యాక్షన్ మిస్టరీగా

# 'వచ్చిన వాడు గౌతమ్'



డిఫరెంట్ సబ్జెక్ట్స్ తో ప్రేక్షకులని అలరిస్తున్న యంగ్ ట్యాలెంటెడ్ హీరో అశ్విన్ బాబు నుండి వస్తున్న మరో ఎక్సయిటింగ్ మూవీ 'వచ్చినవాడు గౌతమ్'. మెడికల్ యాక్షన్ మిస్టరీ గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మామిడాల ఎం.ఆర్. కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణశ్రీ ఎంటర్‌టైన్మెంట్స్ ప్రొడక్షన్ నెంబర్ 3 గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని నిర్మాత టి. గణపతి రెడ్డి లావిష్ గా నిర్మిస్తున్నారు.

గోల్డ్ లైన్ క్రియేషన్స్, ప్రవల్లిక యోగి కో - ప్రొడ్యూసర్. బ్లెడ్ అండ్ స్టెత్ తో ఉన్న అశ్విన్ బాబు లుక్ సినిమాపై క్యురియాసిటీని పెంచింది.

ఈ చిత్రంలో సాయి రోణక్ కేమియో పాత్ర లో కనిపించనున్నారు. ఈ చిత్రంలో అశ్విన్ బాబు తో పాటు, రియా సుమన్, అయేషా ఖాన్, మురళీ శర్మ, సచిన్, ఖేడేకర్, అభినయ, అజయ్, విటి.వి. గణేష్, యెష్నా చౌదరి, సుదర్శన్, శకలక శంకర్, రాఘవ, అమర దీప్, అభిత్ భూషణ్, నాగి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. గౌర హరి మ్యూజిక్ అందిస్తుండగా, ఎం. ఎన్ బాల్ రెడ్డి డీవోపీ, %వీ =% వర్మా ఎడిటర్. సురేష్ భీమగని ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు. ఈ చిత్రం 90% షూటింగ్ పూర్తి చేసుకుంది. బేలన్స్ షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్, పూర్తి చేసుకుని, త్వరలో మేకర్స్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేస్తారు.

## 'గుడ్ బ్యాడ్ అగ్లీ' పవర్ ఫుల్ హై-ఆక్టేన్ యాక్షన్ ట్రైలర్

ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ కోలీవుడ్ ఐకాన్ అజిత్ కుమార్ హీరో గా నిర్మించిన మల్టీ లాంగ్వేజ్ ప్రాజెక్ట్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధంగా ఉంది. టి-సిరీస్ గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ హై-ప్రొఫైల్ మూవీ ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ తో సంచలనం సృష్టించింది. తాజాగా మేకర్స్ తెలుగు ట్రైలర్ ని రిలీజ్ చేశారు. హీరో అజిత్‌ను డిఫరెంట్ అవతార్స్‌లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో ప్రజెంట్ చేసి ట్రైలర్ అదిరిపోయింది. తన కొడుకును కాపాడుకోవడానికి తన వైలెంట్ పాస్ట్‌కి తిరిగి వచ్చే పాత్రలో అజిత్ క్యారెక్టరైజేషన్ చాలా క్యురియాసిటీని పెంచింది. భయాన్నే భయపెడతాడనే డైలాగ్ హీరో క్యారెక్టర్ ఎంత పవర్ ఫుల్ గా వుండబోతోంది సూచిస్తోంది. డైరెక్టర్ అధిక్ రవిచంద్రన్, అజిత్ స్వాగ్ ని మెస్మరైజింగ్‌గా ప్రజెంట్ చేశారు. ట్రైలర్ అద్భుతమైన విజువల్స్, పవర్ ఫుల్ డైలాగ్స్, యాక్షన్ అజిత్ అభిమానులను కట్టిపడేశాయి. ట్రైలర్ లో త్రిష కృష్ణన్, అర్జున్ దాస్, ప్రభు, ప్రసన్న, సునీల్ కీలక పాత్రల్లో కనిపించారు. అభినందన్ రామానుజం సినిమాటోగ్రఫీ అద్భుతంగా ఉంది, జి.వి. ప్రకాష్ కుమార్ నేపథ్య సంగీతం ఎక్స్‌ట్రార్డినరీ గా వుంది. మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ప్రొడక్షన్ వాల్యూస్ చాలా గ్రాండియర్ గా వున్నాయి.

## 'గోదారి గట్టుపైన' సుమంత్ ప్రభాస్



మేమ్ ఫేమస్ తో స్ట్రాంగ్ డెబ్యు చేసిన న్యూ ఏజ్ యాక్టర్ సుమంత్ ప్రభాస్, ఒక ఎక్సయిటింగ్ న్యూ ప్రాజెక్ట్ తో రాబోతున్నారు. ఈ చిత్రం రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ కు ఫస్ట్ వెంచర్. ఎమ్.ఆర్. ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైనా సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నిధి ప్రదీప్ కథానాయికగా అరంగేట్రం చేస్తుండగా, జగపతి బాబు ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. నిర్మాతలు ఈ సినిమా టైటిల్ 'గోదారి గట్టుపైన'ను రివీల్ చేశారు, ఇది సంక్రాంతికి వస్తున్నాం లోని హిట్ పాట ద్వారా ఇప్పటికే ప్రజాదరణ పొందిన టైటిల్. టైటిల్ లోగో విజువల్ ఎట్రాక్టివ్ గా వుంది, పోస్టర్ ప్రశాంతమైన గోదావరి ప్రాంతాన్ని అందంగా ప్రజెంట్ చేసింది. టైటిల్, పోస్టర్ రెండింటి డిజైన్ ప్లజెంట్ గా వుంది. "ఒక చల్లని సాయంత్రం వేళ ప్రశాంతమైన గోదావరి నది ఒడ్డున మీ స్నేహితులతో కూర్చుని సమయం గడపడం ఎంత ప్రశాంతంగా ఉంటుందో? మా సినిమా కూడా అంతే ప్రశాంతంగా ఉంటుంది. రిలాక్స్‌గా, అందమైన భావోద్వేగాలతో నిండి ఉంటుంది. గోదావరి జిల్లాల వేల్పూరు, రేలంగి, భీమవరం నేపథ్యంలో సెట్ చేయబడిన స్వచ్ఛమైన చిత్రానికి గోదారి గట్టుపైన అని పేరు పెట్టారు. పశ్చిమ గోదావరి ప్రాంతంలోని సుందరమైన ప్రకృతి దృశ్యాలు సినిమా విజువల్ గ్రాండియర్ లో పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి" అని చిత్ర దర్శకుడు చెప్పారు.

## 'పెద్ది' గ్రౌండ్ బ్రేకింగ్ ఫస్ట్ షాట్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ పెద్ది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా టైటిల్, రెండు అద్భుతమైన ఫస్ట్-లుక్ పోస్టర్ల తో హ్యూజ్ బజ్ సృష్టించాయి. ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పవర్ ఫుల్ కొలాబరేషన్, అద్భుతమైన టీంతో 'పెద్ది' భారతీయ సినిమాలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది. శ్రీరామ నవమి శుభ సందర్భంగా నిర్మాతలు ఫస్ట్ షాట్‌ను రిలీజ్ చేశారు. సినిమా విడుదల తేదీని కూడా అనౌన్స్ చేశారు. పెద్ది కోసం భారీ సంఖ్యలో జనం నినాదాలు చేయడంతో ఫస్ట్ షాట్ ఎక్సయిటింగ్ గా ప్రారంభమవుతుంది. రామ్ చరణ్ పెద్ది పాత్రలో సిగార్ తాగుతూ భుజంపై బ్యాట్ తో క్రికెట్ మైదానంలోకి పవర్ ఫుల్ గా అడుగుపెడతారు. అతని ఎంట్రీ ఐకానిక్ గా వుంది. "ఒకటే పని సేసే నాకి... ఒకేనాక బతికే నాకి... ఇంత పెద్ద బతుకెందుకు... ఏదైనా ఈ నేల మీద ఉన్నప్పుడే సేసేయాల... పుడ్తామా యేటి మళ్ళీ... సెప్మి..."అంటూ పెద్ది చెప్పిన డైలాగ్ అదిరిపోయింది. పరిగెత్తుకుంటూ, విశాలమైన వరి పొలాల గుండా దూకడం, చివరకు క్రికెట్ మైదానంలోకి అడుగు పెట్టడం, క్రీజు నుండి బయటకు అడుగుపెట్టి, బ్యాట్ హ్యాండిల్‌ను నేలకు కొట్టి, బంతిని మైదానం దాటించడం.. గూస్‌బంప్స్ తెప్పించింది. మొదటి షాట్ అడ్రినలిన్-చార్జ్ మూమెంట్ అందిస్తుంది.

పొడవాటి జుట్టు, రగ్గడ్ గడ్డం, నోస్ రింగ్‌తో కూడిన రామ్ చరణ్ ఇంటెన్స్ న్యూ లుక్ క్యారెక్టర్ రా నెస్ ని తెలియేస్తోంది. అతని డైలాగ్ డెలివరీ, డిక్షన్, కమాండింగ్ బాడీ లాంగ్వేజ్ అద్భుతంగా వున్నాయి.



## రోమ్ కామ్ ఎంటర్‌టైనర్‌గా

# వర్జిన్ బాయ్స్

ఈ సమ్మర్ లో ప్రేక్షకులను నవ్వుల వర్షంతో ముంచెత్తేందుకు సిద్ధమైన రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'వర్జిన్ బాయ్స్' సినిమా రిలీజ్‌కు సిద్ధమైంది. గీతానంద్-మిత్రా శర్మ హీరో హీరోయిన్లుగా రాజ్ గురు ఫిలిమ్స్ పతాకంపై రాజా దరపునేని నిర్మాతగా, దయానంద్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం యువతను ఆకర్షించే కథాంశంతో హాట్ టాపిక్‌గా మారింది. స్మరణ్ సాయి, మార్తాండ్ కె వెంకటేష్, వెంకట ప్రసాద్ లాంటి టెక్నీషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. సినిమా పోస్టర్ చూస్తుంటేనే దాని ఫన్ ఎలిమెంట్ ఏంటో అర్థమవుతుంది. ఓ అందమైన అమ్మాయి ముఖం, అందులో ఆమె పెదాలపై ముగ్గురు యువకులు విభిన్న శైలిలో కనిపించడం ఆకర్షణీయంగా ఉంది. పోస్టర్ చూస్తుంటే చాలా క్రేజీ వైబ్స్ వస్తున్నాయి. ఈ పోస్టర్ లో అమ్మాయి పెదాలపై ఒకరు కలర్‌ఫుల్ షార్ట్స్‌లో, మరొకరు స్కేట్‌బోర్డ్‌తో, మరోకరు మ్యాగజైన్‌తో నవ్వుతూ కనిపించడం ఈ సినిమా యొక్క హాస్య రాగాన్ని సూచిస్తోంది. 'బ్రో.. ఆర్ యు వర్జిన్?' అనే ట్యాగ్‌లైన్‌తో ఈ సినిమా యువతలో ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఈ సినిమా రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైన్ మెంట్‌గా రూపొందుతోందని తెలుస్తోంది. ఈ చిత్రం భారీ ఎత్తున ప్రమోషన్‌లు చేస్తోంది. ఈ సమ్మర్‌లో విడుదల కానున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధిస్తుందని అంచనా వేస్తున్నారు. యువకుల మధ్య నడిచే రొమాన్స్, కామెడీ, ఎమోషన్స్‌తో కూడిన ఈ సినిమా థియేటర్లలో మరింత ఉత్సాహాన్ని రేకెత్తించే అవకాశం ఉంది.మొత్తానికి పోస్టర్ అంచనాలను పెంచేసింది. పోస్టర్ చూస్తుంటే ఈ సినిమా భారీ హిట్ కానుందని తెలుస్తుంది. త్వరలో రిలీజ్ డేట్ పై క్లారిటీ రానుంది.



## ఉత్కంఠను కలిగించే మర్డర్ మిస్టరీ 'తత్వం'

తత్వం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసిన ప్రముఖ దర్శకుడు మారుతి, కల్ట్ ప్రొడ్యూసర్ ఎస్‌కేఎన్. సినిమా చూస్తున్నంత సేపు వాళ్లని ఎంగేజ్ చేయగలిగితే ఆ సినిమా చిన్నదైనా పెద్ద విజయాన్ని అందిస్తారు ప్రేక్షకులు. ముఖ్యంగా మర్డర్ మిస్టరీ జానర్ సినిమాల్లో ఉండే ఉత్కంఠ, స్క్రీన్‌ప్లే ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటుంది. ఇప్పుడు ఇదే కోవలో ఓ వైవిధ్యమైన కథాంశంతో ప్రేక్షకులకు థ్రిల్ కలిగించే అంశాలతో రాబోతున్న చిత్రం 'తత్వం'. దినేష్ తేజ్, దష్విక.కె హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి అర్జున్ కోల దర్శకుడు. త్రయతి ఇషాని క్రియేషన్స్, ఎస్.కె.ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో వంశీ సీమకుర్తి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు మారుతి, నిర్మాత ఎస్‌కేఎన్ తమ సోషల్ మీడియా ద్వారా విడుదల చేసి చిత్రబృందానికి ఆల్ ద బెస్ట్ చెప్పారు. దర్శకుడు మాట్లాడుతూ " మా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసిన మారుతి, ఎస్‌కేఎన్‌లకు మా ధన్యవాదాలు. పెళ్లి చూపుల కోసమని ఓ గ్రామానికి వెళ్లిన హీరో, ఆ ఊరిలో జరిగిన హత్యల కేసులో ఎలా ఇరుక్కున్నాడు? ఆ కేసుల నుంచి ఎలా బయటపడ్డాడు? ఈ పరిణామాల మధ్యలో అతను తెలుసుకున్న తత్వం ఏమిటి? అనేది ఈ చిత్ర కథ. ప్రతి సన్నివేశం ఎంతో ఉత్కంఠభరితంగా, ఆసక్తిగా ఉంటుంది' అన్నారు. నిర్మాత మాట్లాడుతూ " ఈతరం ప్రేక్షకులకు కావాలసిన అంశాలతో పాటు సినిమా చూసేటప్పుడు ఉండే ఉత్కంఠ ఈ చిత్రంలో ఉంటుంది. ముఖ్యంగా ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే హైలైట్‌గా ఉంటుంది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144